ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

3-8-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 184, పేజీలు : 12 వెల : 6.50


**మహిళా సాధికరతతోనే ప్రపంచ ఆర్థిక సమృద్ధి: మోడీ** 9లో

**మణిపూర్‌లో 3 నెలల్లో 30 మంది అదృశ్యం**

## ఎమ్మెల్యేల ఆస్తులు
# 55వేల కోట్లు పైనే..

**అందరూ బిలియనీర్లే..**

**మొత్తం బిజెపి ఎమ్మెల్యేల ఆస్తులు - 16,234 కోట్లు**

**కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 15,798 కోట్లు**

**వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు 3,379 కోట్లు**

**బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు 1,443 కోట్లు**

**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** దేశంలోని సంపన్నులైన ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు సుమారు 4వేల మందికిపైగా ఉన్నసంగతితెలిసిందే. ఇపుడు వీరందరి వద్ద ఉన్న ఆస్తుల విలువ అక్షరాలా 55 వేల కోట్ల రూపాయలని తేలింది. ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక ఎడిఆర్ నేషనల్ ఎలక్షన్‌వాచ్, ఎన్ఇడబ్ల్యు సంస్థలు సంయుక్తంగా అధ్యయనంచేసిన నివేదికను తాజాగా విడుదలచేసారు. ఈ ఎమ్మెల్యేల్లో ఒక్క కర్ణాటక ఎమ్మెల్యేల ఆస్తుల విలువలే దేశంలోని మూడు రాష్ట్రాల వార్షిక బడ్జెట్ మొత్తంకలిపినా కూడా ఎక్కువగానే ఉన్నాయి. ఇక బిజెపి కాంగ్రెస్ పార్టీలకు చెందిన ఎమ్మెల్యేల ఆస్తుల మొత్తం విలువలు 32 వేలకోట్లకుపైగానే ఉనర్నాయి.

దేశంలో సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఎన్నికల సంఘానికి అందించిన అఫిడవిట్‌లలో పొందుపరిచిన సమాచారం ఆధారంగానే ఈ నివేదికలనుక్రోడీకరించారు. మొత్తం 28రాష్ట్రాలు, అసెంబ్లీలు ఉన్న రెండు కేంద్ర పాలితప్రాంతాల్లోని ఎమ్మెల్యేల సమాచారంతో ఈ నివేదిక విడుదలయింది. ≫2

## గర్భిణులు బాలింతలకు
# పౌష్టికాహారం



వైఎస్సార్ సంపూర్ణ పోషణ, సంపూర్ణ పోషణ్ ప్లస్ టెక్‌హోమ్ రేషన్ కిట్లుపంపిణీ చేస్తున్న సిఎం జగన్

**చిన్నారులకు అత్యంత నాణ్యమైన చదువు**

**ఆంగ్ల పరిజ్ఞానం, సామాజిక విజ్ఞానం బోధన**

**వైఎస్సార్ సంపూర్ణ పోషణ, పోషణ్ ప్లస్ కిట్ల పంపిణీని ప్రారంభించిన సిఎం జగన్**

**విజయవాడ ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** చిన్నారులకు భవిష్యత్తు దిక్సూచులుగా అంగన్‌వాడీలను రూపొందించినట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఈ పౌండేషన్ స్కూళ్లలో పిల్లలకు అత్యంత నాణ్యమైన విద్య. శక్తివంతమైన పౌష్టికాహారం అందిస్తామన్నారు. ఆరోగ్యవంతమైన భవిష్యత్తు తరాల కోసం సంపూర్ణ పోషణ, సంపూర్ణ పోషణ్ ప్లస్ కార్యక్రమాలను మరింత బలోపేతం చేసామన్నారు. చిన్న వయస్సులోనే పిల్లలు అత్యున్నత, నాణ్యమైన విద్యాఅవగాహనకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈక్రమంలోనే రాష్ట్రంలోని అంగన్‌వాడీలను ఫౌండేషన్ స్కూళ్లగా రూపొందించామన్నారు. ఈ పూర్వ ప్రాథమిక విద్యాలయాలో విద్యార్థులను అతి చిన్న వయస్సునుంచే ప్రపంచాన్ని అర్థం చేసుకునే సామాజిక విజ్ఞానం, ఆంగ్ల పరిజ్ఞానం అందిస్తామన్నారు.

ఈ క్రమంలో 10వేలకుపైగా అంగన్‌వాడీల్లో మౌలిక సదుపాయాలు, విద్యాంశాలను అందుబాటులోకి తీసుకుని రావడంతో పాటుగా శాశ్వత భవనాలుండే విధంగా చర్యలు చేపట్టామన్నారు. సుమారు 45వేల అంగన్‌వాడీ కేంద్రాలను ప్రాధాన్యతాక్రమంలో అన్ని పనులను ముందుకుకెళ్లాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు. పౌండేషన్ స్కూళ్ళలో చిన్నారులకు బోధనపై దృష్టిపెట్టాలన్నారు. రాష్ట్రంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్తి స్థాయి సిబ్బంది కావాలన్నారు. ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు పోస్టులను భర్తీ చేయాలన్నారు. మహిళాభివృద్ధి, శిశుసంక్షేమంపై సిఎం జగన్ తన మజిలీ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్షను నిర్వహించారు. అంతకు ముందు గర్భిణీలు, బాలింతలకు ఇచ్చే వైఎస్సార్ సంపూర్ణ పోషణ, వైఎస్సార్ సంపూర్ణ పోషణ్ ప్లస్‌హోమ్ రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన గర్భిణీలు, బాలింతలకు టేక్‌హోమ్ కిట్‌లను సిఎం అందించారు. వారితో చిన్నారులతో ముచ్చటించారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ కిట్ క్రింద నెలకు 2కిలోల మల్టీగ్రెయిన్ ఆటా, అరకిలో వేరుశెనగచిక్కీ, అరకిలో రాగిపిండి, అరకిలోబెల్లం, అరకిలో ఎండు ఖర్జూరం పంపిణీ చేయనున్నారు. ఒక్కో ≫2



# ఈ సభకు.. నే రాను!

**ఇంత గందరగోళమా! సభ జరగనివ్వరా?**

**ఎంపిల ప్రవర్తనలో మార్పు వచ్చేదాకా లోక్‌సభలో అడుగుపెట్టబోనంటూ ఆవేదన వ్యక్తం చేసిన స్పీకర్ ఓం బిర్లా**

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** మణిపూర్ అంశంతో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముందుకు సాగడం లేదు. ఈ తరుణంలో బుధవారం కూడా ఆందోళనలు కొనసాగాయి. అయితే ఈ వ్యవహారాన్ని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తీవ్రంగా పరిగణించారు. ఎంపీల ప్రవర్తనలో మార్పు వచ్చేంత వరకు తాను సభలో అడుగుపెట్టబోనంటూ ప్రకటించారు ఆయన. ఓ వైపు అధికార పక్షం, మరోవైపు విపక్ష సభ్యులపైనా ≫2

# టోల్‌ప్లాజాల వద్ద ఇక ఆగక్కర్లేదు 9లో

**కేంద్ర రహదారుల శాఖ సహాయ మంత్రి వికె సింగ్**

## కిడ్నీ మార్పిడి కేసులో
# వీడిన మిస్టరీ

**నలుగురు నిందితుల అరెస్ట్, తప్పుడు పత్రాలతో అర్జీ పెట్టుకున్నట్లు వెల్లడి**



మీడియాతో మాట్లాడుతున్న ఎసిపి హనుమంతరావు

**విజయవాడ క్రైం,ఆగస్టు 2,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విజయవాడ కిడ్నీ మార్పిడి కేసులో భవానీపురం పోలీసులు భవానీపురం, హెచ్‌బి కాలనీకి చెందిన కాటి కార్తీక్, కాటి నాగమణి, తమ్మిశెట్టి వెంకయ్య, బాలభాస్కర్‌నగర్ ప్రాంతానికి చెందిన వనమాల కనకలక్ష్మి అలియాస్ బంగారిలను అరెస్ట్ చేశారు. ఈ కేసు గురించి మధ్యాహ్నం 2 గంటలకు భవానీపురం పోలీస్ స్టేషన్‌లో పశ్చిమ ఎసిపి డాక్టర్ కె.హనుమంతరావు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 27న భవానీపురం తహసీల్దార్ భవానీపురం పోలీసులకు ఒక ఫిర్యాదు చేశాడని తెలిపారు. అందులో ఒక మహిళ తన బంధువుకు కిడ్నీ సమస్య ఉందని తన కిడ్నీని అతనికి దానమివ్వడానికి నిర్ణయించుకున్నానని, దీని నిమిత్తం ఫ్యామిలీ స్ట్రక్చర్ వాస్తవిక, రెసిడెన్స్ సర్టిఫికెట్ కోసం అర్జీ పెట్టుకున్నామని, సదరు అర్జీని విచారించగా సదరు మహిళ డబ్బు కోసం తప్పుడు పత్రాలతో అర్జీ పెట్టుకున్నట్లు విచారణలో తేలిందని, దీనిపై తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారని తెలిపారు. దానిపై భవానీపురం పోలీసులు కేసు నమోదు చేశారని పేర్కొన్నారు. అంతేకాక సదరు తహసీల్దారుపై వ్యక్తులు కిడ్నీ డొనేట్ చేయడానికి ఫ్యామిలీ స్ట్రక్చర్, వాస్తవిక, రెసిడెన్స్ సర్టిఫికెట్ కోసం అర్జీ పెట్టుకుందని మరొక ఫిర్యాదును దాఖలు చేయగా దానిపై కూడ భవానీపురం పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ విషయంపై సిపి క్రాంతి రాణా టాటా తీవ్రంగా స్పందించి, ఆయన ఇచ్చిన ఆదేశాల మేరకు డిసిపి విశాల్ గున్ని పర్యవేక్షణలో పశ్చిమ ఎసిపి హనుమంతరావు, భవానీపురం సిఐ అబ్దుల్ సలాం వారి సిబ్బందితో కలిసి పలు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి అనుమానితులపై నిఘాను ఏర్పాటు చేసామని వెల్లడించారు.

బుధవారం భవానీపురం షాదీఖానావద్ద పై నిందితులు నలుగురిని అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కేసు వివరాలను వెల్లడించారు. కాటి కార్తిక్ తాపి పనిచేస్తుంటాడు. కరోనా అనంతరం తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురుద్దేశ్యంతో తనకు తెలిసిన వారి ద్వారా కిడ్నీ మార్పిడిలో మధ్యవర్తిగా వ్యవహరించే బాబూరావు అను వ్యక్తి పరిచయం కాగా, బాబూరావు వద్ద కొన్ని రోజులు రోజు వారి జీతం క్రింద పనిచేస్తూ బాబూరావు చెప్పిన వ్యక్తులను ఆస్పత్రికి తీసుకెళ్లడం, పరీక్షలు చేయించడం, తీసుకురావడం వంటి పనులను చేసేవాడు. ఈ క్రమంలో ప్రముఖ ఆస్పత్రిలో పనిచేసే ఒక వ్యక్తి ద్వారా దీపక్‌రెడ్డి(కిడ్నీ రిసీవర్)ని పరిచయం చేసుకుని కిడ్నీ ఇచ్చినందుకు గాను రూ.29 లక్షలు ఇచ్చే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారు. కార్తీక్ తనకు తెలిసిన మహిళ ద్వారా వేరొక మహిళ కిడ్నీ, ఇవ్వడానికి సుముఖం తెలిపిందని ఆమెను తనిఖీ ≫2

# కమిషన్లకోసమే వారందరు

**పెండింగ్ పనులను పరిశీలించిన చంద్రబాబు**

**వచ్చే ఎన్నికల్లో టిడిపి జెండా ఎగురవేస్తాం**



బుధవారం జమ్మలమడుగు పట్టణం రోడ్డుషోలో పాల్గొన్న చంద్రబాబు

**జమ్మలమడుగు, ఆగస్టు 2, ప్రభాతవార్త:** . బుధవారం పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల పరిశీలన కార్యక్రమంలో భాగంగా మాజీ సిఎం చంద్రబాబునాయుడు జమ్మలమడుగు, పులివెందుల నియోజకవర్గాల్లో రోడ్డుషో క్యాక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మలమడుగు పట్టణంలో రోడ్డుషో కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యే కేవలం కమీషన్లు తినేందుకే పని చేస్తున్నారని తోపుడు బండి వ్యాపారం చేసుకునే వారి దగ్గర నుంచి చికెన్ సెంటర్ నడుపుకునే వారి వరకు ఒక్కొక్కరి వద్ద కమీషన్ల కోసమే పని చేస్తున్నారన్నారు. వారి ఆస్తులు పెంచుకునేందుకే వారి పనితీరు ఉందన్నారు. భూపేష్‌రెడ్డి అలా కాదని జమ్మలమడుగు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. కావునా జమ్మలమడుగు నియోజకవర్గాన్ని అభివృద్ధి పరిచే భూపేష్‌రెడ్డిని రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం తథ్యమని టిడిపి తల్లులు, ఆడపడుచులు మహిళలకు టిడిపి మేనిఫెస్టో ఎంతో ఉపయోగపడుతుందని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెండుగా కల్పిస్తామన్నారు. ప్రతి కుటుంబానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తామని తెలిపారు. తల్లికి వందనం పథకంతో ప్రతితల్లి ఖాతాలో రూ.15వేలు వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. టిడిపి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు.

**వైఎస్సార్సీ నాయకుల రాకతో కాసేపు ఉత్కంఠ**

చంద్రబాబు నాయుడు పర్యటించనున్న నేపథ్యంలో పులివెందుల పూలంగళ్ల వద్ద వైఎస్సార్సీకి చెందిన కొంతమంది వైఎస్సార్సీ జెండాలు పట్టుకొని కేకలు వేయడంతో టిడిపి వర్గీయులుమధ్య ఘర్షణవాతావరణం ఏర్పడింది. చంద్రబాబు పులివెందుల పర్యటన సందర్భంగా టిడిపి శ్రేణులు పులివెందుల పూలంగళ్ల వద్ద భారీగా చేరుకున్నారు. అయితే వైఎస్సార్సీ శ్రేణులు రెండు వాహనాల్లో వైఎస్సార్సీ జెండా చేతబట్టి జై జగన్ అంటూ నినాదాలు చేస్తూ ఇక్కడికి రావడంతో, దీంతో కోపోద్రిక్తులైన టిడిపి శ్రేణులు వారిని వెంబడించారు. దీంతో కొద్దిసేపు పట్టణంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది క్రింద పడిన వైఎస్సార్సీ జెండాను టిడిపి కార్యకర్తలు కాల్చాలని చూస్తున్న తరుణంలో అక్కడే ఉన్న ఒక వైఎస్సార్సీ కార్యకర్త జెండాపై నీళ్లు చల్లారు. అక్కడే ఉన్న పోలీసులు వారిని చెదరగొట్టి వైఎస్సార్సీ కార్యకర్తను అక్కడి నుంచి పంపించి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.

## జనసేన తెనాలి అభ్యర్థిగా నాదెండ్ల

**ఖరారు చేసిన పవన్ కల్యాణ్**

**విజయవాడ,ఆగస్టు 2,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ దూకుడు పెంచారు. తనకు అత్యంత సన్నిహితుడు, పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జ్ నాదెండ్ల మనోహర్‌ను తెనాలి జనసేన అభ్యర్థిగా ప్రకటించారు. ఈ స్థానం నుంచే 2019 ఎన్నికల్లో జనసేన అభ్యర్థిగా నాదెండ్ల మనోహర్ పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆయనకు ఆ ఎన్నికల్లో 25వేల వరకు ఓట్లు లభించాయి. ఎన్నికల అనంతర పరిణామాల్లో ఐఎఎస్ అధికారి తోట చంద్రశేఖర్, ఐపిఎస్ అధికారి వివి (జెడీ) లక్ష్మీనారాయణ పవన్‌ను వదిలి వెళ్లినా, వైకా ంగ్రెస్‌ను నుంచి భారీ ఆఫర్ లభించిన నాదెండ్ల పవన్‌ను అంటి పెట్టుకుని ఉన్నారు. ఆయన పవన్ కీలక రాజకీయ మార్గనిర్దేశకుడు. ఆయన గత నాలుగేళ్లుగా తెనాలి నుంచే పోటీచేసి గెలుస్తాననిస్పష్టం చేసారు.

ఈ క్రమంలో తమ పార్టీ తొలి అభ్య ≫2

## అమాయకులకు
# 'షేర్' టోకరా

**హైదరాబాద్‌లో పట్టుబడిన ఎపి నేరగాళ్ల ముఠా**

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** షేర్ మార్కెట్ వ్యాపారం పేరిట అమాయకులను నిండా ముంచిన ఓ ముఠా బాగోతాన్ని నగర సైబర్ క్రైం పోలీసులు రట్టు చే శారు. ఈ సందర్భంగా ఎపిలోని పీలేరుకు చెందిన ఐదుగురు నేరగాళ్లను అరెస్టు చేసి వారి వద్దనుంచి 31 లాప్‌టాప్‌లు, ఆరు సెల్‌ఫోన్లను జప్తుచేశారు. దీనికి సంబంధించిన వివరాలను సైబర్ క్రైం డిసిపి స్నేహా మెహ్రా బుధవారం మీడియాకు వెల్లడించారు. పీలేరుకు చెందిన తిప్పనగిరి సాయిచరణ్ కుమార్ రెడ్డి ఎనిమిది నెలల క్రి తం ఇంటిగేయర్ కన్సల్టన్సీ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట ఓ గోల్‌మాల్ కంపెనీని ఏర్పాటు చేశాడు. షేర్ మార్కెట్‌లో వ్యాపారం చేసేవారికి సలహాలు ఇచ్చేందు కోసం దీనిని ఏర్పాటు చేశాడు. ఈ కంపెనీకి సెబి నుంచి లైసెన్స్ తీసుకోవాల్సి వుండగా అలాంటిది ఏమీ చేయలేదు. దీంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా ఎలాంటి అను మతి పొందలేదు.

ఇదే సమయంలో పీలేరులో తన కంపెనీని ప్రారంభించి 38 మంది టెలికాలర్స్‌ను ఉద్యోగులుగా చేర్చుకున్నాడు. దీంతో పాటు తన కంపెనీలో సహాయంగా వుండేందుకు తానుండే ప్రాంతానికే చెందిన కొత్తల మహేష్‌ను మేనేజర్‌గానూ, రెడ్డివారి హరి బాబు యాదవ్, కొర్రు అజిత్‌లను ఫ్లోర్ మేనేజర్లుగానూ మాదిగ దివాకర్‌ను టీం లీడర్‌గానూ నియమించుకున్నాడు. దీని తరువాత సాయిచరణ్ కుమార్ రెడ్డి తన కార్యాలయంలో పనిచేసే టెలికాలర్స్ సహాయంతో దేశవ్యాప్తంగా ఆయా ప్రాంతాలకు చెందిన షేర్ మార్కెట్ ≫2



## రైతు బజారులో టమాటా రూ.50కే

**విజయవాడలో టమాటాల కోసం బారులు తీరుతున్న జనం**

**విజయవాడ,ఆగస్టు 2,ప్రభాతవార్తప్రతినిధి:** టమాటాధరలు ఆకాశంవైపు దూసుకుని పోతుంటే వినియోగదారులు అల్లాడుతున్నారు. మార్కెట్లో రూ.120 నుంచి రూ.160 టమాటా ధర ఉంటే, కార్పోరేట్ మాల్స్‌లో రూ.200లు అమ్ముతున్నారు. ఈ క్రమంలో మార్కెటింగ్ శాఖ ద్వారా ప్రభుత్వం రూ.50కే విక్రయిస్తుంది. రైతు బజారుల్లో రాయితీపై ఇచ్చే ఈ టమాటాల కోసం వినియోగదారులు తెగ ఎగబడుతున్నారు. విజయవాడలో ఉదయం ఏడు గంటల నుండే జనం రైతు బజా రుల వద్ద టమాటాల కోసం బారులు కట్టి ఉంటున్నారు. మాములు మార్కెట్లో టమాటా ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో రైతుబజారుల్లో టమాటాలు రూ.50కే ఇవ్వడంతో క్యూలుకట్టి కొనుగోలు చేస్తున్నారు.

## అన్ని విద్యాసంస్థల్లో
# సనాతన ధర్మప్రచారం

**6న అన్నవరం దేవస్థానం నుంచి ప్రారంభం: మంత్రి సత్యనారాయణ**



**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో అన్ని విద్యాసంస్థల్లో సనాతన ధర్మ ప్రచారం చేస్తామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి (దేవాదాయశాఖ) కొట్టు సత్యనారాయణ తెలిపారు ఉపముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడుతూ పాఠశాలల నుంచి కళాశాలల వరకు ఈ ప్రచారాన్ని నిర్వహిస్తున్నామన్నారు. దీనివల్ల విద్యార్థుల్లో రుజువర్తనం, మౌలిక, నైతిక విలువలను పెంపొందిస్తామన్నారు. ఈ నెల 6వ తేది నుంచి అన్నవరం దేవస్థానం నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు.

నెలరోజుల పాటు చుట్టుపక్కల ఉన్న దేవాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో ఆధ్యాత్మిక, తాత్విక, ధర్మ ప్రవచనాలతో పాటు చట్టుపక్కల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. స్థానిక కళాకారులను ఇందులో భాగస్వాములను చేసి, వారి ప్రతిభకు గుర్తింపుగా పారితోషకం అందిస్తామన్నారు. సనాతన ధర్మప్రాశస్త్యాన్ని నేటి తరానికి తెలియజేయాలనే లక్ష్యంతో ధర్మప్రచార పరిషత్‌ను త్వరలో ఏర్పాటుచేయనున్నట్లు ప్రకటించారు. తిరుపతి హథీరాంజీ మఠానికి గతంలో మహాతుగా ఉన్న అర్జున్‌దాస్ పలు అక్రమాలకు పాల్ప డినట్లు త్రిసభ్య కమిటీ ధ్రువీకరించిందన్నారు. అతనిపై తదుపరి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ధార్మిక పరిషత్ నిర్ణయించింద న్నారు. శ్రీవాణి ట్రస్టు నిధులతో చేపట్టిన 1917 దేవాలయాల నిర్మాణాలు నవంబరు నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నామన్నారు.

రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులను కలుషితం చేయడానికి చంద్రబాబు, ఆయన దత్త పుత్రుడు ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రతి చిన్న విషయాన్ని రాద్ధాంత చేయాలని ప్రయత్నిస్తున్నారన్నారు. రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాల అమలును అడ్డుకోవాలని నానా తిప్పలు పడుతున్నారన్నారు.



బుధవారం గురుగ్రామ్‌లో ఆందోళనకారుల ఆగ్రహానికి ధ్వంసమైన దుకాణాలు

# 55వేల కోట్లు పైనే..

≫ మొత్తం 84 రాజకీయ పార్టీలకు చెందిన 4033 మంది అభ్యర్థుల్లో సిట్టింగ్‌లుగా ఉన్న 4001 మంది అఫిడవిట్లను పరిశీలిస్తే ఆశ్చర్య కరమైన ఆస్తులవివరాలు వెల్లడి అయ్యాయి. వీరి మొత్తం ఆస్తుల విలువ 54,545 వేలకోట్లుగా ఎమ్మెల్యేల సగటు ఆస్తివిలువలు 13.63 కోట్లుగా ఉంది. మొత్తం ఎమ్మెల్యేల ఆస్తుల్లో సగానికిపైగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, విపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీల ఎమ్మెల్యేలవేనని తేల్చింది. ఈ రెండుపార్టీలకు చెందిన ఎమ్మెల్యేలకు మొత్తం 32,032 కోట్ల ఆస్తులున్నాయి. మొత్తం ఎమ్మెల్యేల ఆస్తుల్లో 58.73 శాతం బిజెపి,కాంగ్రెస్ పార్టీలవేకాగా బిజెపి కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఆస్తుల విలువ సిక్కింలో బడ్జెట్ 11,807 కోట్లు, మిజోరామ్‌బడ్జెట్ 14,210 కోట్లు బడ్జెట్లు కంటే ఎక్కువ ఉన్నట్లు తేలింది. ఇక మొత్తం ఆస్తుల విలువను చూస్తే నాగాలాండ్, మిజోరామ్, సిక్కిం రాష్ట్రాల్లోని తాజా బడ్జెట్‌కంటే ఎక్కువ ఉంది. ఈ మూడు రాష్ట్రాల వార్షిక బడ్జెట్ మొత్తం కలిపినా 49,103 కోట్లుమాత్రమేనని ఎడిఆర్ స్పష్టం చేసింది. దేశంలో అత్యధిక ఆస్తులున్న ఎమ్మెల్యే రాష్ట్రంగా కాంగ్రెస్‌పాలిత కర్ణాటక ఎక్కువగా ఉంది.మొత్తం 14,359 కోట్లుగా ఎమ్మెల్యేల ఆస్తులున్నాయి. ఇక త్రిపురలో అతితక్కువ ఆస్తులు ఉన్న ఎమ్మెల్యేల రాష్ట్రంగా నిలిచింది. ఇక్కడ మొత్తం 90 కోట్లుమాత్రమే ఉన్నట్లు తేల్చింది. ఇక కర్ణాటక ఎమ్మెల్యేల ఆస్తుల విలువలు మిజోరం, సిక్కిం రాష్ట్రాల బడ్జెట్‌కంటే ఎక్కువ ఉన్నట్లు ఎడిఆర్ నివేదికలోపొందుపరిచారు. ఎమ్మెల్యేల మొత్తం ఆస్తుల్లో కర్ణాటక సభ్యుల వాటాయే 26శాతంగా ఉంది. ఇక రాజస్థాన్, పంజాబ్, బీహార్, బెంగాల్, అరుణాచల్‌ప్రదేశ్, ఢిల్లీ, ఒడిశా, అస్సాం ఛత్తీస్‌గఢ్, కేరళ, హిమాచల్‌ప్రదేశ్, గోవా, ఉత్తరాఖండ్, మేఘాలయ సిక్కిం, నాగాలాండ్, జార్ఖండ్, మిజోరామ్, మణిపూర్, త్రిపుర, పుదుచ్చేరి వంటి 21 రాష్ట్రాల ఎమ్మెల్యేల మొత్తం ఆస్తులకంటే కర్ణాటక ఎమ్మెల్యేల ఆస్తులే ఎక్కువ అని తేలింది. 21 రాష్ట్రాల ఎమ్మెల్యేల ఆస్తుల విలువ 13,976 కోట్లు మాత్రమేనని నిర్ధారించింది. కర్ణాటకలో 223 మందిఎమ్మెల్యేలుంటే 14,359 కోట్ల ఆస్తులతో అగ్రస్థానంలో ఉంది. రెండోస్థానంలో 284 మంది ఎమ్మెల్యేలున్న మహారాష్ట్ర 6679 కోట్లతో ఉంది. మూడో స్థానంలో ఉన్న 175 మంది ఎమ్మెల్యేల ఆంధ్రప్రదేశ్ 4914 కోట్లతో ఉంది. ఇక చివరి మూడు స్థానాల్లో మణిపూర్, మిజోరం, త్రిపురలునిలిచాయి. 60స్థానాలున్న మణిపూర్‌లో ఎమ్మెల్యేల మొత్తం ఆస్తుల రూ.225 కోట్లు, 40 మంది స్థానాలున్న మిజోరామ్ ఎమ్మెల్యేల ఆస్తులు 190 కోట్లు, 59 స్థానాలున్న త్రిపుర ఎమ్మెల్యేల ఆస్తులు 90 కోట్లుగా ఉన్నట్లు ఎడిఆర్ వెల్లడించింది. దేశంలో ఉన్న పార్టీల వారీగాకూడా ఎమ్మెల్యే లెక్కలు కూడా ఎడిఆర్ విడుదలచేసింది. వీటిలో 1356 మంది ఉన్న బిజెపి ఎమ్మెల్యేల ఆస్తులు 16,234 కోట్లుగా ఉంది. 719 మంది ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఆస్తులు 15,798 కోట్లుగా ఉన్నాయి. ఇక146 మంది వైసిపి ఎమ్మెల్యేల ఆస్తులు 3379 కోట్లుకాగా 131 మంది ఎమ్మెల్యేలున్న డిఎంకెపార్టీ సభ్యుల ఆస్తులు 1663 కోట్లు అని తేల్చింది. 103 మంది ఉన్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేల మొత్తం ఆస్తులు 1443 కోట్లుగా ఉన్నట్లు ఎడిఆర్‌నివేదిక వెల్లడించింది.

# పౌష్టికాహారం

లబ్ధిదారులపై నెలకు రు.1,100 చొప్పున మొత్తం రు.87.12కోట్లు ఖర్చుచేయనున్నామన్నారు. 36 నుండి 72 నెలలలోపు ఉన్న చిన్నారులకు నెలలో 25రోజులపాటు వేడి అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలతోపాటు 200 మిల్లీ లీటర్ల పాలు, కోడిగుడ్డు, 50గ్రాముల బాలామృతం లడ్డు ఇస్తారు. ఒక్కొక్కరికి రు.553 చొప్పున ఖర్చు చేయనున్నారు. 6 నుండి 36 నెలలలోపు ఉన్న చిన్నారులకు టేకోహోమ్ న్యూట్రిషన్‌కిట్ క్రింద నెలకు 2.5కిలోల బాలామృతం, 30కోడిగ్రుడ్లు, 6లీటర్ల పాలు అందించనున్నారు. ఒక్కొక్కరిపై నెలకు రు.620 చొప్పున ఖర్చుచేయనున్నారు. వైయస్ఆర్ సంపూర్ణ పోషణ్ పథకం క్రింద 26.36లక్షల మంది గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల కొరకు రు.1555.56 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు సీఎం జగన్మోహనరెడ్డి పేర్కొన్నారు. టేకోహోమ్ న్యూట్రిషన్ క్రింద నెలకు 250గ్రాముల వేరుశెనగ చిక్కీ, కిలో రాగిపిండి, 250 గ్రాముల బెల్లం, 250గ్రాముల ఎండుఖర్జూరం, కిలో సజ్జపిండి అందిస్తారుఅంగన్‌వాడీల్లో కొత్తగా ఖాళీగా ఉన్న సూపర్‌వైజర్ పోస్టులను భర్తీ చేసామన్నారు.అంగన్‌వాడీల్లో పిల్లలకు ఇచ్చే ఆహారంలో నాణ్యత,పౌష్టికత విషయంలో కచ్చితంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆహారపంపిణీపై నాణ్యత,పౌష్టికతలపై కేంద్ర ప్రభుత్వ సంస్థతో థర్డ్ పార్టీ పర్యవేక్షణ తప్పని సరిగా ఉండాలన్నారు.చిన్న వయస్సులోనే పసిమొగ్గలలాంటి బాలల జీవితాన్ని చిదిమేస్తుంటే సహించేది లేదన్నారు. మహిళ సంక్షేమం కోసం అనేక పథకాలు అమలులోకి తీసుకుని వచ్చామన్నారు.గత 46నెలల తమ పరిపాలనలో మహిళా సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలని ఎంతో మంచి స్పందన లభిస్తోందన్నారు.2011 జనాభా లెక్కలు ప్రకారం మహిళల్లో 60శాతం మాత్రమే అక్షరాశ్యత ఉందన్నారు.ఇప్పటికి 40శాతం మంది మహిళలకు చదువు అందడం లేదన్నారు.ఆ ఉద్దేశంతోనే అమ్మఒడిని ప్రవేశ పెట్టామని మరో పర్యాయం స్పష్టం చేసారు.సంపూర్ణపోషణ్,ప్లస్.గోరుముద్ద పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు.వైఎస్సార్ కాలనీల్లో అక్షరాల 31లక్షల ఇళ్ళ నిర్మాణం అక్కచెల్లెమ్మలకే హక్కు కల్పిస్తూ చేస్తున్నామన్నారు.రాజకీయంగా కుడా అక్కచెల్లెమ్మలు వాళ్ళకాళ్ళ మీద నిలబడటానికి వీలుగా నామినేటేడ్ పదవుల్లో 50శాతం అవకాశం కల్పించామన్నారు.రాష్ట్రంలో గతంతో పోల్చితే మహిళలపై నేరాలు తగ్గాయన్నారు. మహిళలపై నేరాల దర్యాప్తుకు గతంలో100 రోజులు పడితే ఇప్పుడు 53రోజులు అంతకన్నా తక్కువకు తగ్గించామన్నారు.1000 వరకు నేరాలకు వారం రోజుల లోపు చార్జిషీటులు తయారు చేసినట్లు తెలిపారు.సైబరు నేరాలకు సంబంధించి కేసుల్లో, లైంగిక నేరాలకు సంబంధించి కేసుల్లోను చార్జ్ షీటు అత్యంత వేగంగా నమోదు చేసామన్నారు.ఈ రోజున అక్క చెల్లెమ్మలకు ఏ సమస్య వచ్చినా ఎటువంటి వేదింపు జరిగినా దిశ యాప్ డౌన్లోడు చేసుకుని వాళ్ళ ఫోటో దిశ యాప్ బటన్ నొక్కిన వెంటనే కేవలం 20 నిమిషాల్లో పోలీసులు వారి దగ్గరకు వచ్చి,వారికి అన్ని విధాలుగా తోడుండే వ్యవస్థను తీసుకుని రాగలిగామన్నారు.రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 7 నుంచి 12 వతరగతి వరకు చదువుతున్న చిన్నారులకు స్వేచ్ఛ కార్యక్రమంలో భాగంగా ఉచిత శానిటరీ నేప్‌కిన్స్ ఉచితంగా అందిస్తున్నామన్నారు,18 దిశ స్టేషన్లుకు సంబంధించి 18 దిశ దర్యాప్తు వాహనాలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.900ల దిశ పెట్రోలింగ్ స్కూటీలను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.సైబరు కవచ్ పేరిట కియోస్కలను ఏర్పాటు చేసామన్నారు.అక్కచెల్లెమ్మలకు మంచి చేసే అవకాశం దేవుడు ఇంకా ఇవ్వాలని కోరుకుంటున్నట్లు తెలిపారుఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుంచి పిల్లలకుతెలుగు, ఇంగ్లీషు మాధ్యమాల పట్ల అవగాహన కల్పించాలన్నారు.అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా వారికి విద్య అందాలన్నారు. వర్తమాన సమాజంలో అంగన్‌వాడీ విద్యార్థులు ప్లేస్కూళ్ళలో చదివే స్టూడెంట్స్ కన్నా మంచి అవగాహన కలిగివుండాలన్నారు.వారికి తదనుగుణంగా పాఠ్యాంశాలు అందుబాటులో ఉంచాలన్నారు.

గర్భిణీలు, బాలిం తలకు నెలలో 25రోజులపాటు వేడిపాలు,అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలు, గ్రుడ్డు అందజేస్తారు. మూడవ తరగతి నుంచే టోఫెల్ శిక్షణ ఇచ్చే కార్యక్రమం మొదలైందన్నారు.ఫ్యామిలీ డాక్టర్ కచ్చితంగా పూర్వ ప్రాథమిక పాఠశాలలను సందర్శించాలన్నారు.ఎట్టి పరిస్థితులో ఫౌండేషన్ స్కూళ్లలో చదువు విషయంలో నాణ్యతా ప్రమాణాలుండాలన్నారు.ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం, ఫోనిటిక్స్, వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలనా న్నారు.మాంటిసోరి విద్యావిధానంపైన శ్రద్ధపెట్టాల న్నారు. మాంటిసోరి విద్యావిధానంపై ఆ సంస్థ ప్రతినిధితో ఇదే సమావేశంలో సీఎం జగన్ చర్చించారు. సమావేశంలో మహిళాభివృద్ధి,శిశు సంక్షేమశాఖమంత్రి కెవి ఉషాకిరణ్, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్ రెడ్డి, మహిళాభివృద్ధి ,శిశు సంక్షేమశాఖ ముఖ్యకార ్యదర్శి జి.జయలక్ష్మి,పాఠశాల విద్యా.కమిషనర్(మౌలిక సదుపాయాలు) కాటమనేని భాస్కర్ ఏపీ స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పోరేషన్ లిమిటెడ వీసీ అండ్ ఎండీ వీరపాండియన్, ఏపీ డెయిరీ డెవలప్‌మెంట్ కోపరేటివ్ ఫెడరేషన్ ఎండీ అహమ్మద్‌బాబు,మహిళాభివృద్ధి,శిశు సంక్షేమశాఖ డైరెక్టర్ ఎం.విజయ సునీత,ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమీషనర్ జె.నివాస్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు బుధవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ దృశ్యం

# 'షేర్' టోకరా

≫ వ్యాపారం చేసే వారి సెల్ నంబర్లను వెబ్‌సైట్‌ల ద్వారా సేకరించడం ప్రారంభించాడు. వీరందరికి ఫోన్‌లు చేస్తూ మీ షేర్ మార్కెట్ వ్యాపారం బాగా సాగాలంటే మా సలహాలు తీసుకోండని నమ్మించేవాడు. ముందుగా వారి వద్ద నుంచి కొంతమేర నగదు తీసుకుని లాభాలు వచ్చినట్లు వారిని నమ్మించి వారి ఖాతాల్లో కొంత డబ్బులను వేసేవాడు. ఆ తరువాత తన ను నమ్మిన షేర్ మార్కెట్ వ్యాపారుల డి..మ్యాట్ బ్యాంకు ఖాతాల వివరాలను తీసుకుని వా టిని తనకు ఇవ్వాలని కోరేవాడు. వీటిని తానే నిర్వహిస్తామని నమ్మించేవాడు. అనంతరం తనను నమ్మిన వారి నుంచి ఫోన్ పే, గూగుల్ పే ద్వారా లక్ష రూపాయల నుంచి మూడు లక్షల రూపాయల వరకు నగదు తీసుకుని ఆ తరువా త ఫోన్‌లను స్విచాఫ్ చేసేవాడు. ఈ క్రమంలో ఇతని వద్ద ఉద్యోగులుగా పనిచేసే టెలికాలర్స్ సిం కార్డులను మార్చేసే వారు. ఇలా ఇప్పటి వరకు 140 మందికి పైగా షేర్ మార్కెట్ వ్యాపారులను నిండా ముంచి వారి వద్ద నుంచి కోటీ ఎనిమిది లక్షల రూపాయలను కాజేశారు. హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి రెండు లక్షల 60 వేల రూపాయలు ఇలా సమర్పించుకుని మోసపోయాక గత జూలై నెల 11వ తేదీన సైబర్ క్రైం పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదుపై రంగంలో దిగిన సైబర్ క్రైం పోలీసులు సాయిచరణ్ కుమార్ రెడ్డి గోల్ మాల్ బండారాన్ని రట్టు చేశారు. ఇదే క్రమంలో పీలేరులో అతని కార్యాలయంపై దాడిచేసి అతని సహచరులుగా వున్న నలుగురు ఉద్యోగులను కూడా అరెస్టు చేశారు. దీంతో పాటు ఆరు సెల్‌ఫోన్లు, 31 లాప్‌టాప్‌ల ను జప్తు చేశారు. కాగా ఈ మోసకారి ముఠా తమ లావాదేవీల కోసం తాముందే ప్రాంతంలోనే ఐదు బ్యాంకు ఖాతాలను నిర్వహించింది. ఈ ఖాతాలను పోలీసులు జప్తు చేశారు. ఈ సంస్థలో టెలికాలర్స్‌గా పనిచేసిన 38 మంది మహిళా ఉద్యోగులకు సిఆర్‌పిసి 41 కింద నోటీసులు జారీ చేసి విచారణకు రావాలని కోరారు. ఈ సంస్థ ఇప్పటి వరకు మోసాలకు పాల్పడినట్లు రికార్డులు లేవని డిసిపి స్నేహ మెహ్రా తెలిపారు. ఇప్పటి వరకు 140 మందిని మోసం చేసినట్లుగా తేలినా ఈ సంఖ్య ఇంకా ఎక్కువగానే వుండే వీలుందని ఆమె తెలిపారు.

బాధితులు ఏ ఏ ప్రాంతాలకు చెందిన వారన్నది ఇంకా తెలియరాలేదని ఆమె చెప్పారు. ఈ వివరాలు సేకరిస్తు న్నామని, దీంతో పాటు ఈ కంపెనీ అధిపతి సాయిచరణ్ కుమార్ రెడ్డి అతని అనుచరులు ఇంతకు ముందు ఏమైనా నేరాలకు పాల్పడ్డారా...? అనే విషయమై కూడా ఆరా తీస్తున్నామని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో ఎసిపి శివమారుతితో పాటు ఇన్‌స్పెక్టర్ హరిభూషణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# 16 మంది టిడిపి నేతలకు పార్టీ షోకాజు నోటీసులు

**సత్తెనపల్లి (పల్నాడుజిల్లా), ఆగస్టు 2 ప్రభాతవార్త :** పట్టణంతో పాటు నియోజకవర్గంలోని 16 మంది టిడిపి నాయకులకు పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షుడు జి.వి.ఆంజనేయులు షోకాజు నోటీసులు జారీ చేశారు. సత్తెనపల్లి టిడిపి ఇన్‌చార్జిగా రాష్ట్ర మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణను టిడిపి అధ్యక్షులు చంద్రబాబునాయుడు నియమించారు. ఈ నేపథ్యంలో షోకాజు నోటీసులు జారీ చేసిన 16 మంది పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకుండా ఉంటున్న నేపథ్యంలో నోటీసులు జారీ చేశారు. ఇకనైనా పార్టీలో చురుకైన పాత్ర పోషించి పార్టీ గెలుపుకు పాటు పడాలని నోటీసులో సూచించారు. నోటీసులు అందుకున్న వారిలో సయ్యద్ పెద్ద కరిముల్లా, గుర్రం వెంకటేశ్వర్లు, పురుషోత్తమ్ నాయక్, సయ్యద్ ఖాశిం, షేక్.పెద్ద మస్తాన్‌వలి, ఎన్.కృష్ణప్రసాద్, సునీల్, వెంకట్రావు, కొల్లు రామమల్లేశ్వరరావు తదితరులు ఉన్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:02/08/23

DAY - SINGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 155539
2nd Prize Rs.7000/- 07073
3rd Prize Rs.3500/-
23950 30623 32374 32518 33314
35355 45536 51247 62893 69327
4th Prize Rs.200/-
2380 2898 3823 4975 5345 5975 6131
7390 9521 9651
5th Prize Rs.100/-
0916 1283 1721 2314 3981 4145 5210
8160 8179 9809
6th Prize Rs.50/-
0063 1453 2263 3985 5469 7029 8623
0131 1504 2684 4026 5604 7049 8715
0269 1516 2836 4306 5628 7084 8725
0273 1552 3303 4373 5663 7143 8750
0297 1638 3396 4398 5726 7246 8980
0317 1682 3420 4417 5752 7261 8991
0596 1723 3454 4555 5821 7400 9122
0615 1771 3516 4603 5953 7544 9348
0687 1788 3555 4720 6048 7608 9454
0729 1939 3596 4778 6140 7655 9788
0835 1981 3651 4876 6376 8101
0887 1984 3661 4962 6534 8127
0941 2021 3702 5108 6739 8408
0961 2064 3776 5251 6825 8515
1163 2098 3936 5466 6995 8542

DAY - KUIL SERIES Dr No:198
1st Prize Rs.100000/- 587293
2nd Prize Rs.7000/- 88015
3rd Prize Rs.3500/-
22503 60536 62204 63320 65460
70537 73039 77377 81209 81520
4th Prize Rs.200/-
0037 1231 3402 3964 4379 4598 5592
5855 6862 8071
5th Prize Rs.100/-
0095 3799 4261 4836 5049 5244 6506
7030 7410 9199
6th Prize Rs.50/-
0090 2369 3403 4848 6618 7560 8812
0103 2456 3750 4946 6620 7577 8840
0311 2462 4122 5061 6630 7623 8878
0893 2495 4138 5076 6641 7717 8991
1235 2679 4223 5106 6703 7786 9025
1262 2751 4290 5211 6761 7824 9204
1359 2769 4366 5549 6772 7961 9371
1604 2809 4466 5697 6887 8360 9765
1606 2899 4480 5719 6932 8366 9862
1641 2910 4487 5784 7007 8407 9911
1669 2963 4527 6179 7024 8449
1692 3035 4577 6220 7335 8620
1784 3058 4658 6227 7354 8645
2155 3178 4714 6245 7464 8698
2206 3283 4721 6497 7548 8720

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:02/08/23

DAY - ROSA SERIES Dr No:198
1st Prize Rs.100000/- 539825
2nd Prize Rs.7000/- 07277
3rd Prize Rs.3500/-
17463 30891 32186 33631 34341
36432 50864 62456 77531 86720
4th Prize Rs.200/-
0410 0841 1295 1342 3829 4102 5982
7592 8394 9497
5th Prize Rs.100/-
0065 2139 4369 6327 6674 8361 8640
8822 9401 9864
6th Prize Rs.50/-
0218 2067 3451 4598 5807 7221 9136
0704 2302 3473 4812 5993 7347 9241
0801 2330 3491 4895 6010 7584 9410
0869 2352 3608 5100 6064 7638 9415
0980 2359 3625 5104 6210 7698 9556
0981 2669 3674 5175 6329 7801 9615
1130 2872 3931 5244 6339 7894 9706
1219 2976 3935 5270 6412 7959 9749
1347 3053 3944 5285 6474 8317 9952
1423 3094 4089 5428 6598 8598 9955
1494 3106 4246 5469 6679 8807
1779 3140 4288 5620 6756 8892
1859 3177 4512 5682 6783 8893
1871 3297 4526 5713 6821 8942
1900 3398 4565 5726 6856 9073

DAY - DEAR SERIES Dr No:198
1st Prize Rs.100000/- 445457
2nd Prize Rs.7000/- 80072
3rd Prize Rs.3500/-
02768 04419 06565 16063 26424
33715 45235 78301 86752 88378
4th Prize Rs.200/-
4564 6031 6049 6056 6660 6738 7717
8254 8934 9029
5th Prize Rs.100/-
1477 2932 3120 3363 3403 5902 6371
6972 8295 9883
6th Prize Rs.50/-
0302 1498 2835 4578 6016 7521 9333
0308 1712 2886 4678 6053 7527 9448
0465 1736 3116 4787 6193 7821 9504
0572 2105 3213 4806 6197 7932 9626
0717 2162 3369 4934 6241 8150 9698
0807 2216 3528 4952 6250 8458 9712
0906 2315 3633 4977 6429 8494 9731
1051 2461 3644 5107 6497 8642 9828
1072 2503 3655 5417 6502 8719 9835
1144 2525 3657 5434 6517 8953 9853
1283 2531 3703 5448 6524 8991
1302 2554 4139 5460 7167 9000
1322 2609 4216 5654 7300 9083
1331 2662 4220 5834 7485 9089
1362 2663 4395 5936 7506 9258

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:02/08/23

DAY - THANGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 831156
2nd Prize Rs.7000/- 43171
3rd Prize Rs.3500/-
02173 07621 37529 39789 44981
52043 52559 83511 87560 90803
4th Prize Rs.200/-
1026 1150 1544 1702 2496 4772 6095
7145 8365 8600
5th Prize Rs.100/-
0027 0765 2575 4288 4813 5661 6216
8064 8976 9462
6th Prize Rs.50/-
0009 0948 2815 3928 5597 7151 9283
0052 0993 2896 3961 5682 7210 9288
0214 1096 2906 4110 5705 7636 9307
0300 1130 3198 4309 5740 7970 9380
0319 1148 3220 4517 5855 8304 9534
0489 1335 3256 4552 5871 8310 9555
0494 1925 3502 4652 6285 8405 9750
0495 2210 3558 4859 6392 8458 9773
0535 2425 3638 5040 6505 8511 9811
0545 2443 3712 5055 6751 8547 9961
0613 2611 3759 5204 6826 8669
0716 2618 3835 5360 6897 8791
0866 2621 3839 5425 7006 9013
0874 2704 3869 5546 7044 9064
0915 2769 3925 5591 7084 9119

DAY - VAIRAM SERIES Dr No:57
1st Prize Rs.50000/- 795728
2nd Prize Rs.7000/- 78912
3rd Prize Rs.3500/-
01058 08473 09868 19243 30547
32809 35456 83271 83745 90979
4th Prize Rs.200/-
0666 1001 1107 1744 4029 4360 4491
5348 7136 9698
5th Prize Rs.100/-
0878 1215 2017 2535 2842 4663 5097
6679 8063 9931
6th Prize Rs.50/-
0034 1498 2830 4470 5855 7222 8861
0075 1505 2879 4593 5874 7253 9034
0241 1531 2929 4630 5956 7459 9036
0301 1553 3282 4761 5984 7480 9245
0357 1560 3430 4881 6370 7485 9387
0566 1722 3488 4893 6640 7703 9584
0591 1880 3519 4928 6834 7805 9715
0728 2131 3570 5047 6869 7825 9746
0788 2132 3644 5138 6886 7861 9790
0929 2182 3649 5160 6988 7878 9861
1152 2295 3704 5454 6993 7993
1228 2391 3794 5571 7021 8061
1237 2439 4301 5731 7070 8108
1263 2464 4310 5771 7124 8599
1307 2791 4467 5822 7151 8638

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:02/08/23

DAY - NALLANERAM SERIES Dr No:198
1st Prize Rs.50000/- 763938
2nd Prize Rs.7000/- 79295
3rd Prize Rs.3500/-
13477 18720 34008 36475 40003
48651 73231 79780 84354 92100
4th Prize Rs.200/-
0917 1069 1151 1448 3963 4887 6313
7237 8784 9666
5th Prize Rs.100/-
0239 0245 1039 1519 3494 3697 4294
4839 6399 7893
6th Prize Rs.50/-
0006 2374 3414 4904 6318 7560 8869
0111 2381 3484 5087 6561 7773 8895
0249 2519 3699 5135 6575 7793 9004
0280 2652 3750 5195 6590 8086 9102
1083 2726 3919 5408 6685 8123 9261
1263 2773 3932 5487 6699 8130 9301
1286 2806 4057 5563 6768 8166 9540
1302 2817 4098 5653 6786 8181 9758
1436 2849 4351 5774 6852 8182 9782
1485 2870 4423 5828 7118 8199 9800
1492 2957 4471 5883 7186 8590
1656 2958 4502 5952 7270 8689
2167 3068 4538 5967 7290 8743
2177 3378 4809 5969 7368 8773
2324 3413 4901 6269 7386 8814

DAY - MANI SERIES Dr No:57
1st Prize Rs.50000/- 816638
2nd Prize Rs.7000/- 13529
3rd Prize Rs.3500/-
02697 04665 14906 17270 28794
30305 31068 34153 46274 81758
4th Prize Rs.200/-
0541 1768 3294 4623 5136 5278 6469
8737 9315 9794
5th Prize Rs.100/-
1276 1544 3005 4048 4715 6910 7035
7556 7583 7803
6th Prize Rs.50/-
0002 1952 3749 5135 6216 7599 8747
0011 2019 3790 5152 6251 7638 9087
0130 2099 3843 5175 6257 7719 9116
0432 2162 3879 5180 6492 7752 9126
0486 2186 3957 5195 6522 7779 9168
0543 2202 4038 5310 6542 7953 9365
0924 2328 4079 5408 6687 8004 9550
0936 2358 4195 5428 6778 8021 9707
1009 2656 4462 5469 7072 8102 9917
1082 2869 4643 5515 7131 8131 9991
1136 2902 4719 5567 7390 8321
1611 2997 4886 5606 7394 8547
1636 3350 4935 5623 7454 8551
1878 3448 4997 5640 7544 8600
1881 3556 5112 5958 7548 8609

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:02/08/23

DAY - KUMARAN SERIES Dr No:198
1st Prize Rs.50000/- 923847
2nd Prize Rs.7000/- 33724
3rd Prize Rs.3500/-
11870 11988 17799 18465 33520
35710 50658 54772 73719 86646
4th Prize Rs.200/-
0843 1087 1933 2746 3485 4731 5088
6008 6842 8682
5th Prize Rs.100/-
0151 0178 0534 0713 3010 4299 4879
5435 7505 8860
6th Prize Rs.50/-
0025 1453 2945 4635 6097 7358 8924
0085 1642 2984 4705 6142 7405 8986
0139 1779 3040 4865 6263 7564 9037
0144 1868 3041 5067 6274 7771 9358
0162 2009 3092 5123 6384 7775 9395
0170 2309 3151 5154 6411 7886 9439
0236 2409 3183 5258 6547 8061 9571
0254 2438 3358 5359 6580 8117 9581
0313 2478 3671 5397 6780 8178 9693
0337 2577 3809 5438 6811 8254 9998
0498 2588 4118 5767 6982 8358
0669 2663 4170 5864 7085 8783
0676 2755 4558 5915 7213 8823
0717 2890 4617 5943 7214 8876
1208 2920 4621 5980 7235 8896

DAY - VISHNU SERIES Dr No:198
1st Prize Rs.50000/- 963504
2nd Prize Rs.7000/- 46916
3rd Prize Rs.3500/-
11655 22003 22600 38058 38799
39337 47874 53444 61316 96612
4th Prize Rs.200/-
0626 0922 2590 3035 4676 4952 5785
6407 6920 7747
5th Prize Rs.100/-
0728 1146 5245 5598 6244 6401 7077
7165 7577 8115
6th Prize Rs.50/-
0224 1509 3311 4756 6092 7391 9007
0281 1514 3594 4849 6190 7397 9185
0449 1635 3630 4922 6493 7707 9187
0501 1801 3639 4976 6530 7733 9276
0551 1842 3666 5135 6536 7863 9306
0572 2079 3820 5249 6541 7905 9458
0612 2522 3850 5318 6574 8094 9543
0679 2622 3968 5419 6691 8129 9630
0793 2720 4132 5456 6766 8176 9854
0952 2802 4202 5730 6786 8402 9884
1183 3058 4242 5733 6891 8518
1262 3104 4305 5875 6946 8766
1358 3155 4426 5885 6956 8836
1449 3180 4618 5999 7207 8879
1463 3260 4622 6081 7353 8948

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:02/08/23

SWARNALAXMI SERIES Dr No:198
1st Prize Rs.50000/- 241802
2nd Prize Rs.7000/- 74861
3rd Prize Rs.3500/-
17258 28433 41171 52480 52726
63820 74303 85616 96118 96719
4th Prize Rs.200/-
1580 1708 2650 4019 4178 4416 4682
6383 6503 8641
5th Prize Rs.100/-
0164 0610 3919 3978 5014 5054 8796
9075 9228 9450
6th Prize Rs.50/-
0048 1363 2309 4005 5525 6707 9067
0200 1390 2660 4068 5636 6758 9200
0268 1444 2788 4077 5655 6772 9493
0526 1465 2910 4213 5778 7075 9600
0620 1486 2955 4235 5840 7495 9624
0701 1614 3016 4289 6024 7857 9636
0755 1633 3446 4320 6077 7865 9719
0760 1640 3469 4328 6165 8054 9777
0805 1654 3508 4706 6306 8401 9868
0899 1803 3568 4799 6487 8558 9950
1000 1815 3635 4851 6622 8702
1100 1907 3748 5079 6645 8869
1130 1914 3809 5415 6669 8932
1225 1990 3813 5498 6674 8965
1324 2294 3970 5523 6682 9041

DAY - LION SERIES Dr No:57
1st Prize Rs.50000/- 527289
2nd Prize Rs.7000/- 49525
3rd Prize Rs.3500/-
16678 27738 38614 38782 49815
51540 62448 73470 84375 95641
4th Prize Rs.200/-
1047 3171 3712 5982 7317 7598 7640
7754 8946 9896
5th Prize Rs.100/-
0225 0880 1188 1192 4387 5108 5261
6007 6648 6873
6th Prize Rs.50/-
0111 1704 3073 4247 5777 7362 8702
0180 1763 3175 4280 5801 7410 8752
0309 1822 3265 4294 5854 7426 8925
0452 2020 3361 4391 5857 7564 9148
0627 2065 3492 4577 5910 7796 9320
0776 2163 3504 4990 6224 7887 9442
0982 2208 3620 5017 6281 7895 9555
1123 2414 3675 5038 6350 7918 9602
1351 2500 3676 5443 6507 7973 9638
1394 2587 3692 5481 6621 7982 9983
1400 2660 3699 5538 6841 8000
1404 2695 3765 5567 6937 8052
1429 2722 3814 5580 7123 8080
1533 2841 4056 5687 7137 8324
1657 2972 4100 5753 7234 8534

# కిడ్నీ మార్పిడి కేసులో వీడిన మిస్టరీ

≫చేయగా ఆరోగ్యం సరిగా లేదని ఆమెను వద్దని అనుకున్నారు. తర్వాత మరో మహిళకు డబ్బులు ఆశ చూపి తీసుకురాగా ఆమెకూడ అనారోగ్యంతో ఇబ్బంది పడుతోందని వైద్య పరీక్షలో తేలింది. అనంతరం గతంలో బాబూరావు ద్వారా పరిచయమైన భవానీపురం బాలబాష్కర్ నగర్ ఏరియాకు చెందిన వనమాల కలకమహాలక్ష్మి అలియాస్ బంగారిని సంప్రదించగా తాను గాడు చిన్నా అనే మహిళకు ఎక్కువ డబ్బులు వస్తాయని మాయమాటలు చెప్పి కిడ్నీ ఇవ్వడానికి ఒప్పించి కార్తీక్,కార్తీక్ భార్య అయిన నాగమణికి అప్పగించింది. ఈ విధంగా కనకమహాలక్ష్మి ఒక కిడ్నీ డొనేట్ చేయడానికి అప్పచెప్పినందుకు గాను సుమారు 80 వేల రూపాయల నుండి లక్ష వరకు తీసుకుంటుందని తెలిపారు. ఈ ముగ్గురికి పరీక్షలు చేయించినందుకు గాను దీపక్ రెడ్డి వద్ద నుండి రూ.3లక్షల50వేలను కార్తీక్ తీసుకున్నాడు. గాను చిన్నా వైద్య పరీక్షలో సరిపోవడంతో దీపక్‌రెడ్డి తనకు అన్నయ అవుతాడని తప్పుడు పత్రాలను సృష్టించి అర్జీ పెట్టుకున్నట్లు విచారణలో వెల్లడైందని పేర్కొన్నారు. అదే విధంగా సుమారు 2 నెలల క్రితం మరో మహిళ సత్యవతి(కిడ్నీ రిసీవర్)కు కిడ్నీ కావాలని బాబూరావు ద్వారా కార్తీక్‌కు పరిచయమైన రాజేశ్వరి అనే మహిళ ద్వారా తెలియగా, కార్తీక్ తన భార్య కాటి నాగమణి తన ఇంటి పక్కన నివసించే తమ్మిశెట్టి వెంకయ్యతో విషయం చెప్పి వెంకయ్య భార్యకు మాయమాటలు చెప్పి కిడ్నీ మార్పిడికి ఒప్పించి భాధితుల వద్దకు తీసుకెళ్ళి డబ్బులకు కిడ్నీ ఇచ్చే విధంగా మాట్లాడుకొనే నేపథ్యంలో డబ్బులు దగ్గర తేడా రావడంతో కార్తీక్ వదిలేశాడని తెలిపారు. కొద్ది రోజులకు తమ్మిశెట్టి వెంకయ్య సత్యవతి(కిడ్నీ రిసీవర్)కుటుంబ సభ్యులతో నేరుగా మాట్లాడుకొని తన భార్య కిడ్నీ ఇచ్చే విధంగా మాట్లాడుకున్నారని తెలిపారు. ఈ క్రమంలో మాట్లాడుకున్న తర్వాత కిడ్నీ డొనేట్ చేయడానికి ఫ్యామిలీ స్ట్రక్చర్ వాస్తవిక,రెసిడెన్స్ సర్టిఫికెట్ కోసం తప్పుడు వివరాలతో అర్జీ పెట్టారని తెలిపారు. సదరు అర్జీ విచారణలో తప్పుడు వివరాలని తెలియడంతో వీరిపై భవానీపురం తహశీల్దార్ భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసారని తెలుసుకొని వీరు ఎక్కడికైనా వెళ్ళిపోదామని నిర్ణయించుకొని భవానీపురం షాదీఖానా వద్ద నలుగురు కలుసుకున్న సమయంలో వారిని అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేశామని పేర్కొన్నారు.

# ఈ సభకు.. నే రాను!

≫ స్పీకర్ ఓం బిర్లా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సభ కార్యకలాపాలు జరగకుండా ఇరు పక్షాలు వ్యవహరిస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ఈ క్రమంలో బుధవారం సెషన్‌కు కూడా ఆయన హాజరు కాలేదు. ఎంపీలు సభ గౌరవానికి అనుగుణంగా నడుచుకున్నప్పుడే తాను తిరిగి సభలో అడుగుపెడతానంటూ ప్రటించారాయన. ఇక మణిపూర్ నినాదాల మధ్యే బుధవారం లోక్‌సభ జరగలేదు. గురువారానికి సభ వాయిదా పడింది. మణిపూర్ అంశంపై సుదీర్ఘ చర్చ జరగాలని రూల్ 267 ప్రధాని మోడీ మాట్లాడాలని విపక్ష సభ్యులు డిమాండ్ చేస్తుండగా, స్వల్ప కాలిక చర్చతో రూల్ 176 సరిపెడతామని, అదీ కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడతారంటూ కేంద్రం చెబుతోంది. మణిపూర్ అల్లర్లపైనా, హర్యానా హింసాకాండపైనా ప్రతిపక్షం పట్టుబడుతున్న సంగతి తెలిసిందే.ప్రత్యేకించి మణిపూర్ హింసాకాండపై ప్రధాని మోడీ నోరువిప్పాలని, ఆయన సభకు వచ్చి మాట్లాడాలని విపక్ష కూటమి ఇండియా డిమాండ్‌చేస్తోంది. వర్షాకాల సమావేశాలుప్రారంభం అయినప్పటినుంచి సభా సమావేశాలు సజావుగా సాగిన సందర్భాలు లేవు. దీనితో తీవ్ర అసహనం, ఉద్వేగానికి లోనయిన స్పీకర్ సభలో సామరస్య వాతావరణం ఏర్పడేంతవరకూ తాను సభకు హాజరుకానని స్పష్టంచేసారు. అందుకు తగినట్లుగానే బుధవారం లోక్‌సభ సమావేశాలకు స్పీకర్ హాజరుకాలేదు. బిగ్గరగా నినాదాలు కొనసాగాయి. దీనితో మధ్యాహ్నం రెండు గంటలవరకూ సభను వాయిదావేసారు. మళ్లీ అదేపరిస్థితి కొనసాగించడంతో చివరకు గురువారానికి వాయిదాపడింది. మణిపూర్ సంఘటనలపైనే విపక్షాలు ప్రభుత్వపరంగా సమగ్ర చర్చకు అనుమతించాలని, ప్రధానిమోడీ ప్రకటన చేయాలని పట్టుబడుతున్నాయి. బిజెపి సభ్యుడు కిరీట్‌సోలంకి మాట్లాడుతూ ప్రతిపక్ష సభ్యులు సభ హుందాతనాన్ని గౌరవాన్ని పరిరక్షించాలని పదేపదే కోరారు. అయినా కూడా నిరసనల హోరు కొనసాగడంతో సభను వాయిదావేసారు. వాస్తవానికి ఢిల్లీ ప్రభుత్వ సేవలు అధికారుల బదలీలకు సంబంధించిన సవరణ బిల్లు ఆమోదం పొందాల్సి ఉంది. సభ వాయిదాపడటంతో వోటింగ్, బిల్లుపై చర్చ జరగలేదు. అధికార, విపక్ష సభ్యుల వైఖరికి స్పీకర్ ఓంబిర్లా మనసు నొచ్చుకున్నారని తెలుస్తోంది. బిల్లుల ఆమోదంపరంగా మంగళవారం లోక్‌సభలో జరిగిన సంఘటనలపై ఆయన కలతచెందారని నాయకులు చెపుతున్నారు.

# తెనాలి అభ్యర్థిగా నాదెండ్ల

≫ర్థిగా నాదెండ్లను పవన్ ప్రకటించారు.జెఎస్పీ,టిడిపి మధ్య పొత్తు ఉన్నా లేకున్నా టిడిపి ఇక్కడ పోటీ చేయాలని భావిస్తోంది. 2019 ఎన్నికల్లో ఇక్కడ టిడిపి అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ పోటీ చేసినప్పుడు 70వేల ఓట్లు లభించాయి.నాదెండ్లను అభ్యర్థిగా ప్రకటిస్తూ ఆయన ఈ పర్యాయం అక్కడ నుంచి మంచి మేజార్టీతో గెలుస్తారని వెల్లడించడం విశేషం,పవన్ నాదెండ్లను అభ్యర్థిగా ప్రకటించడం ఒక రకంగా షాకేనని చెప్పాలి. పొత్తులో ఈ సీటు తమదనుకున్న టిడిపికి ఇది ఊహించని పరిణామేనంటున్నారు. ఇంకా టీడీపీ,జెఎస్పీల మధ్య పొత్తులు ఖరారు కాలేదు.ఒక వేళ పొత్తులు ఖారైన ప్పటికి తాము ఏ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తామో టిడిపి అక్కడ పోటీ చేయదని కార్యకర్తలతో వ్యాఖ్యానిస్తున్నట్లు చెబుతున్నారు.ఈ క్రమంలో జనసేన విజయవాడ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో విజయవాడ పశ్చిమ, సెంట్రల్, మైలవరం, నందిగామ నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉందంటున్నారు.మచిలీపట్టణ పార్లమెంటు నియోజకవర్గంలో మచిలీపట్టణం, పెడన, పెనమలూరు ,పామర్రు నియోజకవర్గాల్లో అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉందంటున్నారు.ఈ నియోజకవర్గాలపై టిడిపి ఇప్పటికే ఆశలు పెట్టుకుంది.

## వారం - వర్జ్యం

3-8-2023 గురువారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, అధిక శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి పుష్యమి
విదియ రా.07-39; ధనిష్ఠ మ.01-38
వర్జ్యం రా.08-20 ల 09-49
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** రుణాలు తీరుస్తారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**వృషభం:** కుటుంబ ఖర్చులు అధికం. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం.

**మిథునం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. రుణాలు లభిస్తాయి.

**కర్కాటకం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**సింహం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆర్థికాభివృద్ధి బాగుంటుంది.

**కన్య:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. కొత్త విషయాలు తెలుసుకుంటారు.

**తుల:** విలువైన వస్తువులు కొనుగోలు. వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం.

**వృశ్చికం:** ఆకస్మిక ధన యోగం. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**ధనుస్సు:** సామాన్యంగా ఉంటుంది. ప్రతికూలతలున్నా పనులు పూర్తి.

**మకరం:** దేశ సంచారం చేస్తారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కుంభం:** ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి. ప్రయాణ సూచనలున్నాయి.

**మీనం:** కొన్ని చోట్ల స్వల్ప ధన నష్ట సూచనలున్నాయి. సామాన్యంగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# పర్యావరణ హిత స్టీల్ ఉత్పత్తి లక్ష్యం

## తిరుపతిలో జిందాల్, కడపలో జెఎస్‌డబ్ల్యు ఉక్కుకర్మాగారాలు: స్పెషల్ సిఎస్ నీరబ్ కుమార్‌ప్రసాద్



బుధవారం తిరుపతిలో జరిగిన సభలో ప్రసంగిస్తున్న నీరబ్ కుమార్

**తిరుపతి, ఆగస్టు 2, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచవ్యాప్తంగా కాలుష్యనియంత్రణలో భాగంగా పర్యావరణ హిత స్టీల్ ఉత్పత్తి లక్ష్యం కావాలని రాష్ట్రపర్యావరణ, అటవీ, సైన్స్‌టెక్నాలజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్‌ప్రసాద్ తెలిపారు. ఆంధ్రప్రదేవ్‌రాష్ట్రంలో త్వరలో మరో రెండు ప్రధాన ఉక్కుకర్మాగారాలు తిరుపతిలో జిందాల్‌స్టీల్ (2.25 ఎంటి),కడపలో జెఎస్‌డబ్ల్యు (3ఎంటి)సామర్థ్యంతో ఏర్పాటు జరుగుతోందని చెప్పారు. పరిశ్రమల స్థాపనకు అన్ని విధాలా అనుకూలమని ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఆంధ్రప్రదేశ్ వరుసగా 2వసారి ర్యాంకింగ్‌లో కూడా అగ్రస్థానంలో ఉందని తెలిపారు. బుధవారం తిరుపతిలోని ఓ హోటల్‌లో కాన్ఫెడరేషన్ ఇండియన్ ఇండస్ట్రీ(సిఐఐ), ఆంధ్రప్రదేశ్ దేశంలోని పలు రాష్ట్రాల స్టీల్ ఉత్పత్తిదారులు, ట్రేడర్స్, సప్లయిర్స్‌తో "ఉక్కు భవిష్యత్ రూపొందించడం"అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు రాష్ట్రపర్యావరణ, అటవీ, సైన్స్ టెక్నాలజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తిరుపతిలో జిందాల్, కడపలో జెఎస్‌డబ్ల్యు ఉక్కుకర్మాగారాల ఏర్పాటు జరుగుతుండటం శుభపరిణామమన్నారు. ఉక్కు మన జీవితంలో, సమాజంలో కీలక పాత్ర పోషిస్తోందని, కాలుష్యనియంత్రణలో భాగంగా పర్యావరణ హిత స్టీల్ ఉత్పత్తి లక్ష్యం కావాలని అన్నారు. స్టీల్ అల్లాయ్ సుస్థిరత, భవిష్యత్తుపై ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. స్టీల్ ఉత్పత్తిలో ప్రపంచంలో మనదేశం రెండవ స్థానంలో ఉందని అన్నారు. ప్రపంచంలో 8శాతం కార్బన్ డై ఆక్సైడ్ ఉద్గారాలు స్టీల్ ఉత్పత్తి నుండి వస్తున్నాయనితద్వారా పర్యావరణ, వాతావరణ మార్పులకు దోహదం చేస్తున్నాయన్నారు. అలాగాకుండా కార్బన్ డై ఆక్సైడ్ ఉద్గారాలను తగ్గించే దిశలో పర్యావరణ హిత స్టీల్ ఉత్పత్తి ఉండేలా సమర్ధ, వినూత్న విధానాల్ని, సరికొత్త టెక్నాలజీని అమలు చేయడం ద్వారా ఇది సాధ్యం అన్నారు. జాతీయ ఉక్కుపాలసీ 2017 సూచించిన మేరకు స్వల్పకాలిక ప్రణాళిక ప్రకారం 2030 నాటికి ముడి ఉక్కు ఉత్పత్తి తలసరి వినియోగాన్ని మూడురెట్లు పెంచడం, ఇనుము ఉక్కురంగం ప్రత్యక్ష సిఓ2 తీవ్రత తగ్గింపు, మధ్యస్థకాలం (2030-2047),గ్రీన్ హైడ్రోజన్ ,కార్బన్ క్యాప్చర్ ,నిల్వ, వినియోగం దీర్ఘకాలిక నికర సున్నాకి పరివర్తనను సాధించడంలో సహాయపడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ విషయంలో 9.4ఎంటిఏ ఉక్కు ఉత్పత్తితో భారతదేశంలో ఉక్కు ఉత్పత్తిలో 7శాతం వాటాను కలిగి ఉందన్నారు. నెలకు 1.20లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో దాదాపు 35పరిశ్రమల ఉనికితో ఫెర్రో మిశ్రమాల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉందన్నారు.
ఐఐటి డైరెక్టర్ కెఎన్ సత్యనారాయణ మాట్లాడుతూ పరిశ్రమలకు కావలసిన వివిధ స్థాయిల్లో నైపుణ్యం వున్న ఇంజనీర్లను వివిధ యూనివర్సిటీలు తయారుచేస్తున్నాయని అన్నారు.
ఈ కార్యక్రమం ప్రారంభానికి ముందు సిఐఐ ఛైర్‌పర్సన్ ప్రియమంజరి సదస్సు ముఖ్య ఉద్దేశ్యం వివరించారు. ఈ సదస్సులో ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ, ఆచార్య డిసి కిరణ్, సిఐఐ ప్రతినిధులు మాజీ ఛైర్మన్ విజయ్‌నాయుడు గల్లా, తిరుపతి ఛైర్మన్ ప్రియమంజరి, వైస్‌ఛైర్మన్ పుస్‌పిట్‌గార్గ్, ఎలక్ట్రో స్టీల్ రాజీవ్ ప్రకాష్, టాటాస్టీల్ హరిబాబు ఉపాధ్యాయ, గాడ్రేజ్ గ్రీన్ ముతుసిజియన్, జిసి అడ్వయిజరీ ప్రియాంక, ఆర్థాస్‌స్టీల్ కృష్ణమూర్తి, డేనియల్ ఇండియా గజేంద్రసన్వార్, వీల్స్ ఇండియా భారతి, వోల్వో -గిరీష్ ,నిస్సాన్‌స్టీల్ రాఘవన్,పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు పాల్గొన్నారు.


సిఎం జగన్‌కు ఎన్‌సిసి డిప్యూటీ డైరెక్టర్ విఎం రెడ్డి జ్ఞాపికను అందిస్తున్న దృశ్యం

## సిఎం జగన్‌తో ఎన్‌సిసి డిప్యూటీ డైరెక్టర్ విఎం రెడ్డి భేటీ

**విజయవాడ, ఆగస్టు2, ప్రభాతవార్త ప్రతినిధి:** విపత్తుల నిర్వహణలో ఎన్‌సిసి క్యాడెట్‌లు అందిస్తున్న సేవలు అపూర్వమని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. సిఎం జగన్ క్యాంప్ కార్యాలయంలో ఎపి,తెలంగాణా ఎన్‌సిసి డిప్యూటీ డైరెక్టర్ విఎం రెడ్డి ఆయనను కలుసుకున్నారు. విపత్తుల నిర్వహణలో ఎన్‌సిసి క్యాడెట్‌ల పాత్ర, బాధ్యతలు, ప్రజలకు అవగాహన కల్పించడం వంటి అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. ఎపిలో ఎన్‌సిసి విస్తరణ ప్రణాళికపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. అదనంగా 60వేల మంది ఎన్‌సిసి క్యాడెట్‌లను రిక్రూట్ చేయడం ద్వారా ప్రతి జిల్లాలో ఎన్‌సిసి క్యాడెట్‌లు అందుబాటులో ఉంటారని సీఎం జగన్‌కు ఎన్‌సిసి డిప్యూటీ డైరెక్టర్ విఎం రెడ్డి వివరించారు. ఎన్‌సిసి క్యాడెట్లు చాలా క్రమశిక్షణతో అందించే సేవలు స్ఫూర్తిదాయకమని సిఎం జగన్ వ్యాఖ్యానించారు. ఎపిలో విద్యార్థులకు సమర్ధవంతమైన శిక్షణను అందించేందుకు వీలుగా ఎపిలో సెంట్రల్ ట్రైనింగ్ అకాడమీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. అందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని సిఎం జగన్ వెల్లడించారు.
ఎన్‌సిసి డిప్యూటీ డైరెక్టర్ విఎం రెడ్డి సీఎం జగన్‌కు ఎన్‌సిసి తరపున జ్ఞాపికను అందించారు.ఎన్‌సిసి అసిస్టెంట్ డైరెక్టర్ కల్నల్ సంజయ్‌గుప్తా,గ్రూప్ కమాండర్ చంద్రశేఖర్ సిఎం జగన్‌తో ఎన్‌సిసి డిప్యూటీ డైరెక్టర్ విఎం రెడ్డితో కలిసి భేటీలో పాల్గొన్నారు.



## రేపు డయల్ యువర్ ఇఒ

**తిరుమల, ఆగస్టు 2 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులు స్వామివారి దర్శనం, వసతి,లడ్డూప్రసాదాలు తదితర వాటిపై కలిగిన అనుభవాలు, మెరుగుపరచాల్సిన అంశంపై సూచనలు చేసేందుకు నిర్వహించే "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం (రేపు)శుక్రవారం 04వతేదీ ఉదయం జరగనుంది. ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు తిరుమల అన్నమయ్యభవనంలో జరగనున్న ఈ కార్యక్రమానికి భక్తులు 0877-2263261 నంబర్‌కు కాల్‌చేసి ఇఒ ధర్మారెడ్డితో మాట్లాడే అవకాశం కలుగుతుంది.

# విజయవంతంగా ముగిసిన బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ



**నెల్లూరుటౌన్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన అధికారిక రాష్ట్ర పండుగ అయిన నెల్లూరు బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ అధికారికంగా గత నెల 29వ తేదీన ప్రారంభమై బుధవారం అన్ని శాఖల అధికారుల సమిష్టికృషితో విజయవంతంగా ముగిసింది. బుధవారం రొట్టెల పండుగలో చివరి రోజు దర్గాలో భక్తులు ప్రశాంతంగా దర్గాలో దర్శనం, స్వర్ణాల చెరువులో రొట్టెల మార్పిడి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ దిశానిర్దేశంలో అలుపెరగక శ్రమించి అధికార యంత్రాంగం ప్రణాళిక మేరకు శాఖలను విడగొట్టి విధులు అప్పగించడంతో సత్ఫలితాలు వచ్చాయి. ఇందులో అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేయడంతో భక్తులందరూ అన్ని చోట్ల ఏర్పాట్ల విషయంలో సంతృప్తి వ్యక్తం చేయడంతో బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ విజయవంతం అయింది. అధికారులు చేపట్టిన రొట్టెల పండుగ ఏర్పాట్లు ఘనంగా ఉండడంతో అందరితో ప్రశంసలు అందుకున్నారు. అన్నింటా భక్తుల సంతృప్తే ఈ పండుగలో ప్రధానాంశంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పారిశుధ్య విభాగానికి అధికంగా భక్తుల నుంచి విశేషంగా ప్రశంసలు అందుకున్నారు.

## కన్న కొడుకుకు కొరివి పెట్టిన తల్లి


కొడుకు అంతిమసంస్కారం చేస్తున్న తల్లి

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** కొన్ని సంఘటనలు హృదయాన్ని ద్రవీస్తాయి.ఈ కష్టం ఎవ్వరికి వద్దు దేవా అన్పిస్తాయి. కడుపున మోసిన కన్నకొడుకుకే కొరివి పెట్టాల్సి వస్తే ఆ కన్నతల్లి గుండె ఆటకదరా శివా, ఆటకదారా కేశవా అంటూ తల్లడిల్లుతుంది.కృష్ణా జిల్లా మోపిదేవి మండలం మేరకపల్లి గ్రామంలో ఇటువంటి సంఘటననే చోటు చేసుకుంది.గ్రామానికి చెందిన పామర్తి ప్రసాద్‌కు ఇద్దరు ఆడపిల్లలు. ఇటీవల ప్రసాద్ తీవ్ర అనారోగ్యంతో మరణించారు.ఆయనకు కొడుకులు లేరు, తండ్రిలేడు. ఈ క్రమంలో కన్నతల్లి పామర్తి ఝాన్సీ కొరివి పెట్టారు. ఆమెకు బదులుగా ప్రసాద్‌కు కొరివి పెట్టడానికి బందువులు, స్నేహితులు ముందుకు వచ్చారు. ఎందుకో కోడుకు పోయిన దుఃఖాన్ని గుండెల్లోనే దాచుకుని ఝాన్సీ కుమారుడి చితికి నిప్పు పెట్టారు. హృదయాలను ద్రవీంచే ఈ ఘటన ప్రజలందరి కళ్లలో నీళ్లు నింపింది.ఆ తరువాత ఆమె కన్నీటి వెక్కి,వెక్కి ఏడుస్తూ గుండెలు బాదుకుంది.ఎవ్వరు ఆమెను ఒదార్చినా ఆమె తన తలరాతను తిట్టుకుంటూ శోకిస్తోంది. ఆమెకు దేవుడే ధైర్యాన్నివ్వాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## వాటర్ హీటరుతో విద్యుత్ షాక్: తల్లి, కూతురు మృతి

**విజయవాడ, ఆగస్టు 2, ,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణాజిల్లా బంటుమిల్లి మండల పరిధిలోని జానకీపురం బిసి కాలనీలో వాటర్ హీటరుతో విద్యుత్తు షాక్‌కుగురై తల్లి, కూతురు మృతి చెందిన సంఘటన చోటు చూసుకుంది. గ్రామానికి చెందిన వల్లభు అనూష (23), ఆమె కుమార్తె చిన్నారి వల్లభ ధన్విక(1) ఇంట్లో వాటర్ హీటరు ఆకస్మాత్తుగా పట్టుకోవడంతో విద్యుత్తు షాక్‌కు గురై అక్కడిక్కడే మృత్యువాత పడ్డారు.ఈ సంఘటన గమనించిన వారిని ఆస్పత్రికి తరలించినా ఫలితం లేకపోయింది.ఈ ఘటనతో జానకీరామపురంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వపరమైన సహకారం అందించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వాటర్ హీటర్లు వాడకం విషయంలో పూర్తి స్థాయి భద్రత చర్యలు తీసుకోవాలని ఈ ఘటన సందర్భంగా అధికారులు ప్రజలు సూచించారు. పిల్లలకు అందుబాటులో ఉండే విధంగా వీటి ఉంచకూడదని వారు సూచించారు.

# పెరుగుతున్న శివయ్య హుండీ రాబడి

## రూ.1.28 కోట్ల ఆదాయం



శ్రీకాళహస్తీశ్వరుని హుండీల లెక్కింపులను పర్యవేక్షిస్తున్న ఇఓ సాగర్‌బాబు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 2 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరుని హుండీల ద్వారా భక్తులు సమర్పిస్తున్న రాబడి పెరుగుతుంది. ఈ నేపథ్యంలో బుధవారం ఇక్కడి ఆలయంలోని హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకలను గురుదక్షిణామూర్తి ఆలయం ఎదురుగా లెక్కింపు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కె వి సాగర్‌బాబు డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య,ఎసి మల్లికార్జున్ ప్రసాద్ సారధ్యంలో లెక్కింపు నిర్వహించారు. హుండీల్లో నగదు రూ.1కోటి,28 లక్షల 91వేల 813లు వచ్చినట్లు అధికారికంగా తెలిపారు. అలాగే హుండీల్లో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్న భక్తులు సమర్పించిన వెండి నాగపడగలు రూపంలో 412 కిలోలు వచ్చింది.

**పెరుగుతున్న హుండీ రాబడి:**
గతంలో నెలకు 60లక్షల లోపు వస్తున్న ఆదాయాలు గణనీయంగా పెరగటానికి ఎన్నో కట్టుదిట్టమైన చర్యలు, కఠిన చర్యలు,దళారులపై నిఘా,కంచుగడపల వద్ద దళారుల ఆటకట్టించటంతో హుండీల ఆదాయాలు పెరిగాయని చెప్పవచ్చు.స్వామి ఆదాయాలకు గండి పడకుండా ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు.మరో వైపు ఇఓ కె వి సాగర్‌బాబు నిత్య పరిశీలనలు పోలీసు అధికారి సిఐ అంజూ యాదవ్ దళారులపై నిఘా పెట్టి అరికట్టడానికి తీసుకున్న నిర్ణయాలు హుండీల్లో ఆదాయాలు పెరిగి ఉండవచ్చునని భావిస్తున్నారు.గత కొంత కాలంగా శివయ్య రాబడికి గండిపడుతున్న అంశాలపై ఛైర్మెన్ కఠినంగా వ్యవహారిస్తున్నారు. ముఖ్యంగా ప్రత్యేక దర్శన టిక్కెట్లకు సంబంధించి కట్టడి చేసారు. ఎవరైనా సరే ప్రత్యేక దర్శన టిక్కెట్లు కొనుగోలు చేయాల్సిందే అని నిర్ధారించారు. అంతేకాక ఆయనే స్వతహాగా కంచుగడప వద్దకూర్చొని పరిశీలించటంతో భక్తులు ఆ సొమ్ములను హుండీల్లో వేస్తున్నారు. అంతేకాక పూజలు జరిపించుకున్న భక్తుల వద్ద నిర్బంధ వసూళ్లపై, ఆలయంలో హారతి తట్టలపై ఆంక్షలు విధించారు. ఇది కూడా హుండీల్లో ఆదాయాలు పెరగటానికి దోహదపడ్డాయని చెప్పవచ్చు. అయితే ఈ విధానాలు పూర్తిగా అమలు జరగకపోయిన సిబ్బందిలో విచ్చల విడి వసూళ్లకు తెరపడిందని చెప్పవచ్చు.దాంతోహుండీల ఆదాయాలు గణనీయంగా పెరిగాయి. బుధవారం హుండీల లెక్కింపుల్లో ఇంజనీరింగ్ ఇఇ నూకరత్నం, డిఇఇ శ్రీనివాసులురెడ్డివారి సిబ్బంది పాల్గొన్నారు.21రోజుల హుండీ రాబడి గణనీయంగా పెరిగింది.

# ఆడికృత్తిక మహోత్సవాలకు కుమారస్వామి కొండ ముస్తాబు

## ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు, ఛైర్మన్


కుమారస్వామి కొండ పై ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఇఓ సాగర్‌బాబు, ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 2 ప్రభాతవార్త:** నేటి నుంచి శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆడికృత్తిక మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఉత్సవాలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రతినెల ఓ ఉత్సవం నిర్వహిస్తున్నారు.ఈ నెపధ్యంలో ఈ నెల 4 నుంచి ఆడికృత్తిక మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందుకు అధికారులు ఏర్పాట్లలో తలమునకలై ఉన్నారు.ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో అంకుర్పారణతో ప్రారంభమయ్యే ఉత్సవాలు కుమారస్వామితిప్పపై భక్తుల భాగస్వామ్యంతో ఉత్సవాలు ఘనంగా నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో బుధవారం ఆలయంలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి గోడపత్రికలను ఆవిష్కరించగా ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఇఓ వికె సాగర్‌బాబు వారి సిబ్బందితో కలసి ఏర్పాట్లను పరిశీలించారు.

**సంప్రదాయాలకు ప్రతీక ఉత్సవాలు:**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఉత్సవాలు మన సంప్రదాయాలు,సంస్కృతికి నిదర్శనాలని ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. ఆయన మాట్లాడుతూ నెలనెలా ఓ ఉత్సవంతో నిత్యకల్యాణం పచ్చతోరణం అన్నట్లు పట్టణం కళకళ లాడుతుందన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గానికి ఆలయం హృదయమని దీనిపై ప్రతి ఒక్కరి కన్ను ఉంటుందన్నారు.ఇక్కడి పాలన పారదర్శకంగా సాగాలన్నారు. ఒక్క మహాశివరాత్రి పర్వదినాన ఆలయంలో దర్శనం తప్ప మిగిలిన అన్ని ఉత్సవాలు కూడా జనంతో సంబంధం ఉన్నవే అన్నారు ధర్మరాజు స్వామి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా జరిపిన అధికారులు అదే స్ఫూర్తితో రాబోవు ఆడికృత్తిక మహోత్సవాల్ని ఇంకా బాగా జరపాలని ఛైర్మెన్ అధికారులను కోరారు.

**ఉత్సవాలతో సందడి:**
'శ్రీకాళహస్తీశ్వరాలయంలో నెలనెలా ఓ ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి, జూలై నెలలో ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలు, అలాగే ఆలయంలోనూ, విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి మహోత్సవాలు నిర్వహించటం ఆనవాయితి. చెంగల్వరాయస్వామి ఉత్సవాలు ఆలయంలో నిర్వహించగా ఆడికృత్తిక నాలుగురోజులు భారీ ఎత్తున విజ్ఞాన గిరిపై ఉత్సవాలు నిర్వహించటం జరుగుతుంది. ఈ ఉత్సవాలకు వేలాది మంది భక్తులు తరలి వస్తారు. కాబట్టి ఇక్కడ వచ్చే భక్తులకు సకల సదుపాయాలు కల్పించాలని బుధవారం ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల నుంచి జనం తండోపతండాలుగా వస్తారన్నారు. పట్టణంలోనూ పరిసర గ్రామాల్లో సుమారు 15వేల మందికి పైగా తమిళ సోదరులున్నారన్నారు. గతంలో శ్రీకాళహస్తికి చెందిన భక్తులు ఆడికృత్తికకు తిరుత్తణి వెళ్లేవారు. కానీ గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడే నిర్వహిస్తున్నారని వివరించారు. ద్రౌపదీ సమేత ధర్మరాజుల ఉత్సవాలు ఎలాంటి విమర్శలు,ఆరోపణలు లేకుండా పక్కా ప్రణాళికతో నిర్వహించారు. ఇందుకు దేవస్థానం పోలీసు, మున్సిపల్ అధికారులు సిబ్బందిని అభినందించాలి.
ఈ నెల 4 నుంచి ఆలయంలోనూ, 8నుంచి విజ్ఞానగిరిపై జరిగే మహోత్సవాలను కూడా అంతే ప్రణాళికతో పోలీసుల సహకారంతో విజయవంతం చేస్తామన్నారు.తాను ధర్మకర్తల మండలి ఛైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత వచ్చిన రెండవ ఉత్సవాలు ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాల్ని ప్రజల మనోభావాలకు అనుగుణంగా నిర్వహించటంతో మంచి పేరు వచ్చిందన్నారు. అలాగే ఆడికృత్తిక మహోత్సవాల్ని కూడా గతంలో నిర్వహించని రీతిలో నిర్వహించాలని సూచించారని ఈ మేరకు అధికారులకు ఏర్పాట్ల గురించి వివరించామన్నారు.ఈ నెల 8 భరణి, 9 ఆడికృత్తిక, 10 తెప్పోత్సవం, 11 కల్యాణోత్సవం నిర్వహించబడుతుందని వివరించారు.


శివయ్యను దర్శించుకుని వస్తున్న యుఎస్ కౌన్సిల్ జనరల్ ఇన్ హైదరాబాద్ జెనీఫర్ లార్సన్


## శివయ్య సన్నిధిలో యుఎస్‌కాన్సల్ జనరల్

**శ్రీకాళహస్తి, ఆగస్టు 2 ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వరాలయానికి యుఎస్ కౌన్సిల్ జనరల్ ఇన్ హైదరాబాద్ జెనీఫర్ లార్సన్‌లు విచ్చేశారు. వీరికి ఆలయ కార్యనిర్వహణాధికారి కెవి.సాగర్‌బాబు, ఎంఎల్‌ఏ తనయ బియ్యపుపవిత్రారెడ్డి, తనయుడు బియ్యపు ఆకర్ష రెడ్డిలు దక్షిణగోపురం వద్ద ఘనస్వాగతం పలికారు. ఆలయంలో వెలసిన స్వామిఅమ్మవార్లను ప్రత్యేకంగా దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. ఆలయంలో శిల్పకళ, ఇక్కడ వెలసిన పలువురు దేవుళ్ళను దర్శనం చేసుకుని శ్రీకాళహస్తీశ్వరాలయంలో శిల్పకళ అద్భుతంగా ఉందని ప్రశంసించారు. అనంతరం వీరికి ఆలయంలోని మేధాగురుదక్షిణామూర్తి సన్నిధి వద్ద ఆలయ ఇఓ కెవి.సాగర్‌బాబు స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి స్వామిఅమ్మవార్ల చిత్రపటం అందించడంతో పాటు వేదపండితుల ఆశీర్వచనాలను అందించారు. అనంతరం పవిత్రారెడ్డి వారిని కలంకారి కండువాతో సత్కరించి స్వామిఅమ్మవార్ల కలంకారి చిత్రపటాన్ని బహూకరించారు. దర్శన ఏర్పాట్లు పర్యవేక్షించిన వారిలో ఏఈఓ సతీష్‌మాలిక్. సూపరింటెండెంట్ నాగభూషణంయాదవ్, పిఆర్‌ఓ నాగభూషణం నాయక్, ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రాజకీయాల్లోకి వచ్చిన ఓ నటుని జీవితం ఆధారంగా సినిమా

## పవన్ సినిమాలన్నీ ఇక అట్టర్ ఫ్లాప్‌లే: మంత్రి అంబటి

**విజయవాడ,ఆగస్టు2 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయాల్లోకి వచ్చి వచ్చిన ఓ నటుని జీవితం ఆధారంగా తామో సినిమా చేయాలనుకుంటున్నా మని ఎపి జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు తెలిపారు.ఈ సినిమాకు నిత్య పెళ్లి కొడుకు, బహుభార్య ప్రవీణుడు, పెళ్లిళ్ల పెటా కులు, తాళి-ఎగతాళి,మూడు ముళ్ళు- ఆరుపెళ్లిళ్లు, మ్రో (మ్యారెజెస్ రిలేషన్స్ అఫెండర్) వంటి టైటి ల్స్‌ను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఆయన తాడే పల్లి వైకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ సినిమా రంగంలో హీరోగా రాణించి, మూడు,నాలుగు పెళ్ళిళ్ళు చేసుకుని రాజకీయాల్లోకి వచ్చిన ఓవ్యక్తి కథతో తాము ఈ సినిమా చేయాలను కుంటున్నామన్నారు.పవన్ కల్యాణ్ సినిమాలు ఇక ఆడవన్నారు.ఆయన రాజకీయాల కోసం సినిమాలు తీస్తున్నందు వలనే అవి అట్టర్‌ఫ్లాప్ అవుతున్నాయన్నా,బ్రో సినిమాకు ఫ్లాప్ కావడం కోసం,ఓ ఎన్ఆర్ఐ నల్లధనం వైట్ కావడం కోసం చంద్ర బాబు ఎత్తుగడ మేరకు తీసారన్నారు,బ్రోను తీసిన విశ్వప్రసాద్ ఎన్ఆర్ఐ,పైగా తెలుగుదేశం కార్యకర్త అన్నారు.,ఈ సినిమాకు అన్ని కలెక్షన్లు,ఇన్ని కలెక్షన్లు అని ఊదరగొట్టించారన్నారు.పవన్ కల్యాణ్ సినిమాలు ఇక ఆడవని గతంలో తాను చేప్పిన మాటకు కట్టుబడి ఉంటానన్నారు.ఎందుకంటే వారాహి వంటి పవిత్ర పేరును తన వాహనానికి పెట్టుకుని,దానిపై ఎక్కి ఆడిన అబద్దాలు, విమ ర్శలు, ఆఖరికి దిగజారి మరి బూతులు తిట్టిన పవన్‌కు అమ్మవారి శాపం తగులుతుంద న్నారు. పవన్ పూర్తి స్థాయి రాజకీయ చిత్రం తీసినా పర్వాలేదు ,తప్పులేద న్నారు. ఒక కమర్షియల్ సినిమాలో కావాలని ఒక పాత్రను సృష్టించి తన కక్ష తీర్చుకోవాలనుకున్నారు. ఈ విషయంలో నిర్మాత విశ్వ ప్రసాద్ జాగ్రత్తగా ఉండాల్సిందన్నారు. విశ్వ ప్రసాద్‌కు అమెరికాలో చాలా సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఉన్నాయన్నారు.చంద్రబాబునాయుడు ఆయన ముఠా సభ్యులు అమెరికాలో డబ్బులు కలెక్ట్ చేసి, విశ్వప్రసాద్‌కు ఇస్తే, ప్యాకేజీ జమచేయడం కోసం పవన్‌కు ఇస్తున్నారన్నారు. రాజకీయాల్లో ఉండి సినిమాలు తీయొచ్చు.సినిమాల్లో ఉండి రాజకీయాలు చేస్తూ సినిమాలు వదలక పోతే ఇటు సినిమాలు, అటు రాజకీయాలు నాశనం అవుతాయ న్నారు. ఎన్టీఆర్ లాంటి వ్యక్తి రాజకీయాల్లోకి వచ్చిన తరువాత ఒకట్రెండు సినిమాలు తప్పపెద్దగా చేయలేదన్నారు .చిరంజీవి రాజకీయాల్లో ఉండగా సినిమాలు చేయలేదన్నారు.పవన్ కల్యాణ్ ఇటు రాజకీయాలు, అటు సినిమాలు చేస్తున్నారన్నారు. పవన్ కల్యాణ్ తనను కించపర్చడానికి సినిమాలు చేస్తున్నారన్నారు. పవన్ సినిమా హవాల సొమ్ముతో తీసారన్నారు.బ్రో సినిమా లావాదేవిల ఈ అంశంపై ఢిల్లీ వెళ్తామ న్నారు. ఆయనకు దమ్ముంటే సిని మాలో తనపైవ్యంగ్యంగాపెట్టిన పాత్రకు శ్యాంబాబు అని కాకుండా రాంబాబు అనేపెట్టాల్సిందే నన్నారు. తానేమి అనుకునే వాడిని కాదన్నారు.బ్రో సినిమా కలెక్షన్లుపై ట్రేడ్ వర్గాలు చెబుతున్న సమాచారం మేరకు భారీగానష్టాలు చవిచూస్తుందన్నారు. పవన్ కల్యాణ్‌కు ఇచ్చిన పారితోషకం కుడా సినిమా మీద కలెక్షన్ రాదన్నారు. రాద న్నారు. శ్యాంబాబు పాత్ర తనను ఉద్దేశించి తీసిందని ప్రచారం చేసేందుకు ఆ సినిమాల్లో ఇతర నటులు ప్రయత్నిస్తున్నా రన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ, గుంటూరు
ఆర్.సి.నెం.54/దత్తత/డిసిపియు/2023, ప్రకటన తేది: 01.08.2023
ఈ దిగువ తెలిపిన 11 రోజుల వయసు గల పాప తేది: 22.07.2023న వినుకొండ బస్టాండ్ నందు గుర్తు తెలియని వారు వదిలి వెళ్లి ఉన్నారు. ప్రస్తుతం ఈ పాప శిశు గృహ, గుంటూరు నందు ఆశ్రయము పొందుచున్నది. కావున, ఈ పాపకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు లేదా సంరక్షకులు ప్రచురణ తేదీ నుండి 30 రోజులలోపు పాపను తిరిగి పొందుటకు తగిన ఋజువులతో దిగువ సంతకముదారుని సంప్రదించవలెను. లేనియెడల, ఈ పాపను అనాథగా ధ్రువీకరించుకొని ప్రభుత్వం వారిచే నిర్దేశించబడిన నిబంధనల ప్రకారం దత్తత ఇవ్వబడును. ఫోన్: 7901597296.

దీవెన
సం/-.జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి, గుంటూరు.
DIPR.No.10434/CL/Advt/1/1/2022-23 తేది: 2.08.2023

వార్త

ప్రకృతిని కాపీకొట్టే రచయిత ఉత్తమ రచనను ఉత్పత్తి చేయలేడు.

\- రేనాల్డ్స్

## వాయిదాల పర్వం!

ఎన్నో ప్రజాసమస్యలు, ప్రభుత్వ విధానాలు కూలంకషంగా చర్చించి నిర్ణయాలు తీసుకొని దేశ ప్రజలకు దిశ,దశ నిర్దేశించాల్సి న, ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మగా, రాజ్యాంగానికి పుట్టినిల్లుగా భావిస్తున్న దేశ అత్యున్నత సభాసమావేశాలు జరుగుతున్న తీరు ప్రజాస్వామ్యవాదులు జీర్ణించుకోలేకపోతున్నారు. వర్షాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుండి నేటికీ వాయిదాల పర్వంలో కొనసాగుతున్నాయి. పార్లమెంటు ప్రతిష్ట ఇలా దిగజారిపోతే ప్రజాస్వామ్యం మంటగలిసిపోతుందని ప్రజాస్వామ్యవాదులు ఆవేదన చెందుతున్నారు. దేశంలో రాష్ట్రాలకు చెందిన ఎన్నో చట్టసభలకు, సమావేశాలకు ప్రజాప్రతినిధులకు అనుకరణీయంగా, ఆచరణీయంగా, ఆదర్శంగా ఉండాల్సి న దేశ అత్యున్నత వేదిక పార్లమెంటులోనే చర్చలకు అవకాశాలు లేకపోవడం అత్యంత దురదృష్టకరం.ఈ సభల నిర్వాకం ద్వారా ఎలాంటి సంకేతాలు ఇస్తున్నారో పెద్దలు మనసు పెట్టి ఆలోచించాలి. ఒకటి,రెండు రోజులు కాదు. వారాల తరబడి సభలు చర్చలు లేకుండా వాయిదాలుపడుతుంటే ఏమనుకోవాలి? మణిపూర్‌లో జరిగిన అత్యంత దారుణమైన అమానవీయమైన సంఘటన పట్ల దేశవ్యాప్తంగా ఆమాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా కూడా ఆందోళనలు, ఆవేదనలు వ్యక్తమవుతున్నాయి. ఆసంఘటనపై పార్లమెంటులో చర్చించాలని విపక్షాలు ప్రారంభమైన మొదటి రోజునుంచే డిమాండ్ చేస్తున్నాయి. గతనెల 20వ తేదీన ఉదయం 11గంటలకు ఉభయసభలు ప్రారంభం కాగానే ఇటీవల మృతిచెందిన సిట్టింగ్ సభ్యులు మాజీ ఎంపిలకు ఉభయ సభలు సంతాపన ప్రకటించాయి. లోక్‌సభ తిరిగి సమావేశం కాగానే 'మణిపూర్, మణిపూర్' అంటూ ప్రతిపక్షపార్టీలు నినాదాలతో హోరెత్తించాయి. కొంతసేపు వాయిదాపడి తిరిగి సమావేశం అయినా ఇదే పరిస్థితి కొనసాగడంతో వాయిదాలపర్వానికి స్పీకర్ శ్రీకారం చుట్టారు. ఇక రాజ్యసభ మధ్యాహ్నం 12గంటలకు తిరిగి మొదలవ్వగానే అక్కడ కూడా అదే పరిస్థితి. మణిపూర్ అల్లర్లపై చర్చించాలని ప్రధానంగా ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనసభను కుదిపేసింది. ఆనాటి నుంచి ఉభయసభలు వాయిదాల మీద వాయిదాలు పడుతున్నాయి. ప్రధానమంత్రి నరేంద్రమోడీ స్వయంగా నోరు విప్పి మాట్లాడాలని ప్రతిపక్షాల డిమాండ్‌కు సానుకూలత వ్యక్తం కాకపోవడంతో ఉభయ సభల్లోనూ భారీ ఎత్తున నినాదాలు చేస్తూ ప్లకార్డ్ ప్రదర్శిస్తూ సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగిస్తున్నారు. అత్యంత కిరాతకమైన ఈ సంఘటనపై సమగ్రంగా చర్చిస్తే మరెన్నో వాస్తవాలు బయటకువచ్చే అవకాశాలున్నాయి. చర్చించకపోవడంతో అందుకు పాలకపెద్దలు ముందుకురాకపోవడం అనేక ఆరోపణలకు బలం చేకూర్చినట్లు అవుతుంది. వాస్తవంగా మణిపూర్‌లో సామాజికంగా, రాజకీయంగా ప్రాబల్య వర్గీయులైన మైతీలు తమను ఎస్టీలుగా గుర్తించాలని ఎంతోకాలంగా కోరుతున్నారు. వారి డిమాండ్‌ను అంగీకరిస్తే తమ అస్తిత్వం ప్రమాదంలో పడుతుందని కుకీలతోపాటు మరికొందరు ఆదివాసులు గట్టిగా వాదిస్తున్నారు. రక్షిత అటవీ ప్రాంతాల్లో ఆక్రమణల తొలగింపు పేరిట నిర్వాసితులను రాష్ట్రప్రభుత్వమే ఖాళీ చేయించడం, గిరిజన వర్గాల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమయింది. పాలకులు తమపై సవతితల్లి ప్రేమ కనబరుస్తున్నారని కుకీ విద్యార్థుల సంఘం చాలాకాలం క్రితమే గళమెత్తాయి. మైతీలను ఎస్టీజాబితాలో చేర్చడం కోసం కేంద్రానికి సిఫారసు చేయాలని రాష్ట్రప్రభుత్వాన్ని మణిపూర్ హైకోర్టు కొద్దినెలల క్రితమే నిర్దేశించడంతో ఆదివాసుల్లో భయాందోళనలు పెరిగిపోయాయి. ఈ పరిస్థితుల్లో చోటుచేసుకున్న అమానుష సంఘటనల్లో దాదాపు 150 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.అరవైవేల మందికి పైగా నిర్వాసితులయ్యారు. మహిళలకు భద్రత లేకుండా పోయింది. సామూహిక అత్యాచారాలు, లైంగిక వేధింపులను అడ్డుకునేవారే లేకుండాపోయారు. పోలీసులు ఒక వర్గం వారికి చేయూతనిస్తున్నారనే ఆరోపణలే కాదు జరిగిన, జరుగుతున్న సంఘటనలను చూస్తే అవివాస్తవమనే నమ్మకం ఏర్పడుతున్నది. కేంద్ర సాయుధబలాలు,సైన్యం రంగంలోకి దిగినా పరిస్థితులు ఏమాత్రం మెరుగుపడలేదు. మణిపూర్‌లో శాంతిస్థాపనకు గవర్నర్ నేతృత్వంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేసినా ఆశించిన ప్రయోజనాలు చేకూరలేదు. స్థానిక పోలీసుయంత్రాంగం శాంతిభద్రతలు కాపాడడంలో ఘోరంగా విఫలమైందనేది వాస్తవం. సోమవారం దేశ అత్యున్నత న్యాయస్థానం ఈ విషయంలో తీవ్రమైన ఆగ్రహం, అసంతృప్తి వ్యక్తంచేసింది. అత్యంత భయంకర పరిణామంగా పేర్కొన్నది. సాయుధమూకలకు మహిళలను పోలీసులే అప్పగించారన్న వార్తలు తమను తీవ్రంగా కలచివేశాయని ఆవేదన వ్యక్తం చేసింది. మే 4 తేదీన సంఘటన జరిగితే పద్నాలుగు రోజుల తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ఏమిటని పోలీసులనే సూటిగా ప్రశ్నించింది. దేశవ్యాప్తంగా మహిళలకు వ్యతిరేకంగా నేరాలు జరుగుతున్నది మాటవాస్తవమే అయినా మణిపూర్‌లో జరిగింది అసాధారణ సంఘటన అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.మరొకపక్క విపక్షాలు బుధవారం రాష్ట్రపతిని కలిసి విజ్ఞాపన పత్రం అందించారు. ఇప్పటికైనా పాలకపెద్దలు ఆలోచించాలి. పార్లమెంట్ సమావేశాల నిర్వహణకు కోట్లాది ప్రజాధనం ఖర్చు చేస్తున్నామనే విషయాన్ని పాలకపెద్దలు విస్మరించరాదు. మణిపూర్‌లో జరిగిన సంఘటనలు ప్రధానంగా శాంతిభద్రతలపై చర్చలకు అవకాశం ఇవ్వాలి.అలాగే దేశంలో ప్రజలు వరదలు, వానలు,ధరల మంటలు ఒకటేమిటి రకరకాల సమస్యలతో అల్లాడిపోతున్నారు. వాటిపై కూడా సమగ్రచర్చ జరిపి సమస్యలకు పరిష్కారంవైపు అడుగులు వేయాలి.

> ఇది లేదని బాధలేనివాడు యోగి, ఎంతున్నా తృప్తి పడనివాడు భోగి.



అమ్మ

> మట్టి విత్తనమంత చిన్న పద్యంలో మహావృక్షమంత అనుభవాన్ని ఇవ్వగలవాడు మహాకవి.



బైరన్

## ప్రజావాక్కు



### పిఆర్‌సి మీద ప్రకటన చేయని కేబినెట్

తెలంగాణ మంత్రివర్గ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పిఆర్‌సిమీద నిర్ణయం తీసుకుని ఐ.ఆర్ ప్రకటిస్తారని ఆశపడ్డ రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులునిరాశ, నిస్పృహలకు గురి అయినారు. వారం ముందు నుండే అన్ని పత్రికల్లో ఏజెండా అంశంగా పిఆర్‌సి ఉంటుందని కనీసం రెండు కరవు భత్యాలు ఇచ్చే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. తీరా కేబినెట్ సమావేశం తర్వాత టివీలకు అత్తుకుపోయి ఖుషీగా ఉన్న ఉద్యోగులకు తీపి కబురు లేకపోవడంతో నారాజు అయినారు. ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త చెప్పి, ఉద్యోగ, ఉపాధ్యాయులకు వరాలు ప్రకటించకపోవడం, పాత పెన్షన్ రద్దు పునరాలోచనగూర్చి చర్చించకపోవడం బాధాకరం.పిఆర్‌సి గడువు కూడా అయిపోయింది. నెల కూడా దాటింది. నాలుగు విడతల కరవు భత్యం బకాయి ఉంది. టీచర్లకు బదలీలు, పదోన్నతులు లేక అసంతృప్తిగా ఉన్నారు. కోర్టు కేసువల్ల వాయిదా పడుతూ ఉంది. ప్రభుత్వం మళ్లీ చర్చించి ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించి పిఆర్‌సి ప్రకటించాలి.

\-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ప్రజలకు రక్షణ ఏది?

ఎన్నికల సమయంలో రాష్ట్రాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తున్న తమపార్టీ గెలుపుకోసం ప్రచారం చేసుకునే ప్రధాని గృహదహనాలు, పౌరుల మరణాలు, మహిళలపై అత్యాచారాలతో అట్టుడికిపోతున్న మణిపూర్‌లో ఇంతవరకు పర్యటించలేదు. బాధితులను పరామర్శించలేదు. శాసనసభ ఎన్నికలు జరగబోతున్న రాజస్థాన్‌లో పర్యటించి ప్రచారాన్ని ప్రారంభించారు. ఆ రాష్ట్రంలో పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.ఇది ఎంతవరకు సమంజసం.మణిపూర్‌లో శాంతి భద్రతలనునెలకొల్పి ఆ రాష్ట్రంలో నివసిస్తున్న ప్రజలకు రక్షణ కల్పించాల్సి న బాధ్యత ప్రధానికి లేదా?

\-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### దశాబ్దాలుగా అన్యాయమే

అసెంబ్లీ ఎన్నికలు దగ్గరకు వస్తున్న క్రమంలో అన్ని రాజకీయ పార్టీలు బిసిల పట్ల ఎప్పుడూ లేని ప్రేమను కనబరుస్తున్నాయి. దశాబ్దాలుగా బిసిలకు రాజకీయంగా అన్యాయం జరుగుతుంది. అన్ని రాజకీయ పార్టీలు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిసిలకు జనాభా దామాషా ప్రకారం 50-60 సీట్లు కేటాయించాలి. బిసిలకు న్యాయం చేయాలి.

\-రంగు శశిగౌడ్, సిద్ధిపేటజిల్లా

### నిద్రమత్తులో రోడ్డు ప్రమాదాలు

దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలురోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఎక్కడ చూసినా ఏదో చోట అత్యంత ఘోర దుర్ఘటనలతో మరణాల సంఖ్య పెరుగుతుంది. అయితే ఇవి ఎక్కువగా నిద్రమత్తు, మద్యంమత్తు, అతివేగంతో జరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. డ్రైవర్‌లేదా వాహనదారుడు గంటలు, రోజుల తరబడి నడపడంతో అలసిపోతారు. అదే విధంగా ప్రయాణానికి ముందురోజు మద్యంసేవించడం వల్లవాహనం నడుపుతున్నప్పుడు నిద్రమత్తులోకి జారే అవకాశం ఉంటుంది. ఇటువంటి సమయాల్లో ఆగిఉన్న,కదులుతున్న బండిని ఢీకొడితే ప్రమాదం జరుగుతుంది. నిద్ర వస్తోందని అనుకున్నప్పుడు నడపకుండా పక్కనఆపేసికొంతసేపు పడుకోవాలి.వాహనాల వేగాన్ని నియంత్రణలో ఉంచుకోవాలి.మద్యం సేవించినడపరాదు. ఇవి పాటించడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చు.

\-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రి జిల్లా

### ఆర్టీసీలో కొరవడిన అవగాహన

నగదురహిత లావాదేవీలు ప్రోత్సహించేందుకు ఎపిఎస్‌ఆర్టీసీ బస్సుప్రయాణాలలో యూనిఫైడ్ టికెటింగ్ సొల్యూషన్ సిస్టం విధానాన్ని2022లో ప్రవేశపెట్టింది.ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వారిమొబైల్స్ నుంచే నేరుగా టికెట్లు అందించేందుకు ఈ విధానం ఎంతగానో ఉపయోగపడుతుంది. ఫోన్‌పే,గూగుల్‌పే, క్యూఆర్‌కోడ్,ఇతర యూపిఐ ద్వారా నగదు చెల్లించి టికెట్‌పొందే అవకాశం ఉండడం ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరం. డిజిటల్ చెల్లింపులతో చిల్లర సమస్య ఉండదు. డిజిటల్ విధానంపై ఆర్టీసీ సిబ్బందికి కూడా పూర్తి అవగాహన ఉండటం లేదు. దీంతో చాలా తక్కువ సంఖ్యలో మాత్రమే డిజిటల్ విధానంలో టికెట్లు పొందుతున్నారు. ఆర్టీసీ యాజమాన్యం ప్రకటనలు, పోస్టర్ల రూపంలో ఈ విధానంపై ప్రజలకు విస్తృతంగా ప్రచారం, అవగాహన కల్పించాలి.

\-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

### విద్యార్థులకు సెలవులు తగ్గించాలి

కరోనావైరస్ కారణంగా విద్యార్థుల భవిష్యత్ దెబ్బతిన్నది. పాఠశాలలు మూసివేయడం వల్లవిద్యార్థులు విద్యకు దూరమయ్యారు. ఆన్‌లైన్ చదువులు అంతగా ఒంటబట్టలేదు. అలా రెండు విద్యాసంవత్స రాలు గడిచిపోయాయి. ప్రస్తుత పరిస్థితుల్లో కురుస్తున్న భారీ వర్షాల వలన విద్యార్థులకు ఎన్నడూ లేని విధంగా సెలవులు ఎక్కువగా వస్తున్నాయి. దీంతో విద్యాభ్యాసానికి కొంత ఆటంకంగా ఉండడంతో 2023-24 విద్యాసంవత్స రంలో సెలవులను తగ్గించాలి.

\-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా


**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రాజకీయాల్లో ప్రజాస్వామ్య విలువల పతనం!

**తమపార్టీ గెలవటానికి ఎంత పెట్టుబడి కావాలి? భవిష్యత్తులో ఎంత మేరకు లాభాలు వస్తాయి అనే అంచనాలే తప్ప ప్రజాసంక్షేమం ఎవరికీ పట్టదు. ఇప్పుడు 'ప్రజాస్వామ్యం' అనేది ఏదో ఒక పార్టీ పేరుతో చెలామణి అవుతుంది. ఆ పార్టీ మొత్తం ఒక వ్యక్తి లేదా ఒక కుటుంబం చేతుల్లో బందీ అయిఉంది. గతంలో ఎన్నిక సమయంలో అభ్యర్థులను ఎంపిక చేసుకొనేటప్పుడు కొంతమేరకైనా కొన్ని విలువలు పాటించేవారు. విద్య సామాజిక సేవ, పార్టీలో కార్యకర్తలుగా నమ్మకంగా పనిచేసిన చరిత్ర, కుటుంబ నేపథ్యం, మొదలైన లక్షణాలను కొంతమేరకైనా చూసేవారు. ఇప్పుడు ఆ పాత పద్ధతులకు కాలం చెల్లింది. కులం, మతం, ప్రాంతం, డబ్బు, నియోజకవర్గంలో పలుకుబడి మాత్రమే అభ్యర్థుల ఎంపికకు అర్హతలుగా మారాయి. ఇందుకు ఏ పార్టీ కూడా అతీతం కాదు. అందుకే ఎన్నికల సమయంలో ఏ పార్టీలో గెలుపు అవకాశాలు ఉంటే ఆ పార్టీలోకి తేలిగ్గా పార్టీ ఫిరాయిస్తున్నారు.**

**డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్**

మరికొద్ది రోజుల్లో దేశంలో, వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలు రానున్నాయి. అన్ని రాజకీయ పార్టీలు అప్రమత్తమై అంగబలాన్ని, అర్థబలాన్ని సమకూర్చుకుంటున్నాయి. దాదాపు అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికలలో గెలవగలిగిన అభ్యర్థులనే ఎంపిక చేసుకుంటున్నాయి. వారికి కావలసిన లక్ష్యం ఒక్కటే. ఎలాగైనా అధికారంలోకి రావటం. అందుకు కావల్సి న అర్హతలతో కుటుంబ వారసత్వం, అవినీతి, నేరచరిత్ర, అక్రమ సంపాదన, పార్టీ ఫిరాయింపులు ఏమివున్నా అసలు పట్టించుకోవడం లేదు. పైగా ఇవి అదనపు అర్హతలని కూడా పార్టీలు భావిస్తున్నాయి. ఇప్పుడు రాజకీయ పార్టీలకు సిద్ధాంతాలు, విలువలు, గతంలో ఇచ్చిన హామీలు, ఎన్నికల ప్రణాళికలు అంత ముఖ్యం కాదు. అవి పేపర్లలో ప్రజల జ్ఞాపకాల అట్టడుగున మరుగునపడి ఉంటాయి. ఇప్పుడు ప్రజలు కూడా వాటిని అసలు పట్టించుకోవడం లేదు. రాజకీయ పార్టీలు, ప్రజలు కూడా తక్షణ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రభుత్వాలకు, ప్రజలకు మధ్య పరస్పరం ఇచ్చి,పుచ్చుకునే సంబంధాలే నడుస్తున్నాయి. దీర్ఘకాలిక లక్ష్యాలు, ప్రయోజనాలు ఎవరికి పట్టడం లేదు. తమపార్టీ గెలవటానికి ఎంత పెట్టుబడి కావాలి? భవిష్యత్తులో ఎంత మేరకు లాభాలు వస్తాయి అనే అంచనాలే తప్ప ప్రజాసంక్షేమం ఎవరికీ పట్టదు. ఇప్పుడు 'ప్రజాస్వామ్యం' అనేది ఏదో ఒక పార్టీ పేరుతో చెలామణి అవుతుంది. ఆ పార్టీ మొత్తం ఒక వ్యక్తి లేదా ఒక కుటుంబం చేతుల్లో బందీ అయి ఉంది. గతంలో ఎన్నిక సమయంలో అభ్యర్థులను ఎంపిక చేసుకొనేటప్పుడు కొంతమేరకైనా కొన్ని విలువలు పాటించేవారు. విద్య సామాజిక సేవ, పార్టీలో కార్యకర్తలుగా నమ్మకంగా పనిచేసిన చరిత్ర, కుటుంబ నేపథ్యం, మొదలైన లక్షణాలను కొంతమేరకైనా చూసేవారు. ఇప్పుడు ఆ పాత పద్ధతులకు కాలం చెల్లింది. కులం, మతం, ప్రాంతం, డబ్బు, నియోజకవర్గంలో పలుకుబడి మాత్రమే అభ్యర్థుల ఎంపికకు అర్హతలుగా మారాయి. ఇందుకు ఏ పార్టీ కూడా అతీతం కాదు. అందుకే ఎన్నికల సమయంలో ఏ పార్టీలో గెలుపు అవకాశాలు ఉంటే ఆ పార్టీలోకి తేలిగ్గా పార్టీ ఫిరాయిస్తున్నారు. నిన్నటి దాకా చెడ్డ తిట్టిన పార్టీలోకే ప్రజలు ఏమనుకుంటారోననే వెరపు, జంకు లేకుండా తమ మందీమార్బాలంతో అట్టహాసంగా, బాజాబజంత్రీలతో పార్టీలు ఫిరాయిస్తున్నారు. అలాగే ఇతర పార్టీలు కూడా 'నవ్విపోదురుగాక నాకేమి సిగ్గు' అన్నట్లుగా వారికి స్వాగత, సత్కార్యాలు చేసి తమ పార్టీ కండువాలు కప్పుతున్నారు. పైగా చాటుమాటుగా కాకుండా బాజాప్తా బహిరంగ సభలుఏర్పాటు చేసి, తమ అనుచరులతో సహా మరీ పార్టీలు ఫిరాయిస్తున్నారు. ఈ నాయకుల గుణగణాలతో, గత చరిత్రకు అంత ప్రాధాన్యత లేదు.



వారు వచ్చిందే చాలు అన్నట్లు మరోపార్టీ వారిని తమలో కలిపేసుకుని పార్టీ పదవులు కట్టబెడుతున్నారు. ఒకప్పుడు ఏ పార్టీ అయినా, తమ పార్టీ సీనియర్ నాయకులతో చర్చించి, అభ్యర్థుల ఎంపిక కమిటీతో పలు విధాలు ఆలోచించి అధిష్టాన వర్గం నిర్ణయించేది. వారి సలహా, సూచనల మేరకు పార్టీ టికెట్ల పంపిణీ జరిగేది. ఇప్పుడు పరిస్థితులు మారాయి. ఎన్నికల వ్యూహరచన అంతా సాంకేతిక నిపుణులతో కూడిన ఎన్నికల కన్స ల్‌టెన్సీ లు చేస్తాయి. ఇటీవలే రంగప్రవేశం చేశాయి. ఈ సంస్థలకు పార్టీ పెద్దలు కోట్ల రూపాయల ఫీజులు చెల్లించి వారు చెప్పే సలహాలు పాటిస్తే చాలు. వారే నియోజకవర్గాలను శాస్త్రీయంగా అధ్యయనం చేసి గెలుపు గుర్రాలను నిర్ణయిస్తారు. ఈ కన్స ల్‌టెన్సీ లు చాలా ఖరీదైనవి. వీరి సలహాలను కేంద్రంలోని పార్టీ అధిష్టానం ఒప్పుకొని తీరాలి. లేకపోతే ఎప్పుడైనా వారు ఒప్పంద కాంట్రాక్టును రద్దు చేసుకుంటారు. వారు తమ సాంకేతిక నిపుణులతో సిబ్బందితో నియోజకవర్గాలను పోలింగ్ బూత్‌వైజ్‌గా విభజించుకొని, జల్లెడ పడతారు. వారు ఎన్నికల సర్వేలు చేయడంలో, సమస్యల అధ్యయనంలో శిక్షణ పొందిన నిపుణులు. వారు నియోజకవర్గంలో మొత్తం విస్తీర్ణంలో జనాభా స్త్రీ, పురుషులు, కులాలు, మతాలు, వర్గాలు టికెట్ ఆశించేవారు, గ్రూపు తగాదాలు, పార్టీలో అసంతృప్తులు వారి ఆర్థిక స్థితిగతులు, అనుకూల ప్రతికూల అంశాలు మొదలైన అన్ని విషయాలను స్పష్టంగా, క్షుణ్ణంగా, శాస్త్రీయంగా సర్వేలు నిర్వహించి ప్రతి చిన్న విషయాన్ని లోతుగా అధ్యయనం చేసి నియోజకవర్గాల వారిగా గెలవగల అభ్యర్థుల లిస్టును, పార్టీ అధిష్టానవర్గానికి లిఖిత రూపంలో, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తగిన విశ్లేషణలతో, గణాంకాల ఆధారాలతో గ్రూపులతో నిష్పాక్షిక నివేదిక తయారు చేసి ఇస్తారు. వారి సలహాలను పాటించిన పార్టీలు కేంద్రంలోనూ, రాష్ట్రాల్లోనూ గతంలో అధికారంలోకి వచ్చాయి. అందుకే ప్రశాంత్‌భూషన్ వంటి కన్సల్‌టెన్సీ లకు ప్రాముఖ్యత, విశ్వసనీయత పెరిగాయి. వీరి సలహాలు, సూచనలు పార్టీ అధిష్టానం ఎంతమేరకు పాటిస్తాయి అనేది వారి ఇష్టం. ఇప్పుడు ఎన్నికలు చాలా ఖరీదైనవి. కోట్లు ఖర్చు పెట్టగలిగినవారే ఎన్నికల బరిలోకి దిగాలి. సిద్ధాంతాలు, విలువలుహుళక్కి వారికి అధికారం చేపట్టడమే అంతిమ లక్ష్యం. అభ్యర్థులు ఎంతగా దిగజారి, ఎన్ని బండబూతులు తిట్టగలిగితే సమాజంలో వారికి అంత పాపులారిటీ పెరుగుతుంది. ఈ రోజుల్లో ప్రచార, ప్రసార సాధనాలు, సోషల్ మీడియా గ్రూపులు అన్నీ తమ విశ్వసనీయతను కోల్పోయాయి. అవి కారుకూతలను యధాశక్తి ప్రచారం చేసి వాటిని వ్యాపార సరుకుగా అమ్ముకుంటున్నాయి. ఈ రోజుల్లో ప్రతి రాజకీయ పార్టీకి సొంత మీడియా సంస్థలు ఉన్నాయి. అవి అందించే సమాచారం ఆడియో, విడియోలు 90 శాతం బూటకం అని సామాన్య ప్రజలకు కూడా తెలుసు. ఫేక్‌న్యూస్, పేయిడ్ న్యూస్‌ను ప్రజలు గుర్తిస్తున్నారు. వాటిని ఆస్వాదిస్తున్నారు కూడా. టీవీల్లో రాజకీయ విశ్లేషకులు ముఖం చూడగానే ఆయన ఏ పార్టీకి కొమ్ముకాస్తున్నాడో, ఏం మాట్లాడతాడో ముందుగానే ప్రజలు అంచనా వేస్తున్నారు. టివీ చర్చల్లో పాల్గొనే రొటీన్ ఆస్థాన విద్వాంసులు విశ్లేషణలు వెగటు పుట్టిస్తున్నాయి. వారు ఎన్నడూ నిజాలు మాట్లాడరనీ, నిష్పాక్షికత పాటించరనీ ప్రజలు ముందుగానే నిర్ణయానికి వచ్చేశారు. ప్రస్తుతం మనదేశంలో రాజకీయ ముఖచిత్రం ఇలా ఉంది. భవిష్యత్తులో ఏమి కానుందో? ●

# పొత్తుల పంచాయతీ తెగేనా?

**బొల్లం సునీల్ కుమార్**

వచ్చే 2024 సార్వత్రిక లోక్‌సభ ఎన్నికలలో భారతీయ జనతాపార్టీ హ్యాట్రిక్ కొట్టకుండా నరేంద్ర మోడీని ప్రధాని కాకుండా నిలువరించడానికి దేశంలోని 26 పార్టీలు కలిసి ఇండియా ( ఇండియన్ నేషనల్ డెవలప్మెంట్ ఇంక్లూజివ్ అలియన్స్ )గా జతకట్టాయి. భారత్ జోడోయాత్రతో నూతన ఉత్సాహంతో ఉండడమే కాకుండా ఇటీవల కర్ణాటకలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో సాధించిన విజయంతో మంచి ఊపు మీద ఉన్న కాంగ్రెస్ విపక్షాలన్నింటిని ఏకతాటిపై తెచ్చి జతకట్టే ప్రయత్నంలో కొంతవరకు సఫలీకృతమైందని అనొచ్చు. ఇండియా 26 జాతీయ, ప్రాంతీయ పార్టీల కలయిక ఏర్పడ్డ కూటమి మంచి రాజకీయ దురందరుల నేతృత్వంలో ప్రస్తుతానికి బలంగా కనబడుతుంది. ప్రస్తుతం ఈ కూటమి లోక్‌సభలో 143 సీట్లు కలిగి ఉంది. అలాగే రాజ్యసభలో 245 సీట్లకు గాను 98 సీట్లు కలిగి ఉంది. దేశం మొత్తంలోని 4036 అసెంబ్లీ స్థానాలకు గాను 1934 చోట్ల ప్రాతినిధ్యం వహిస్తుంది. దేశంలోని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 11 చోట్ల అధికారంలో ఉంది. ఇక ప్రాంతాల వారీగా బలాలను బేరీజు వేసుకుంటే దక్షిణాదిన కేరళలో ముఖ్యమంత్రి పినరయ్ విజయ్ నేతృత్వంలోని ఎల్‌డిఎఫ్ కూటమి అలాగే కాంగ్రెస్ నేతృత్వంలోని మరో కూటమి యుడిఎఫ్ కూడా బలంగా ఉంది. తమిళనాడులోని స్టాలిన్ ప్రభుత్వం డిఎంకె 34 పార్లమెంటు స్థానాలను 24 లోక్‌సభ, 10 మంది రాజ్యసభ సభ్యులను కలిగి ఉంది. వైకోకు చెందిన ఎండిఎంకే కూడా మద్దతుగా ఉంది. కర్ణాటకలో కూడా కాంగ్రెస్ పార్టీయే ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించింది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్‌లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణలో ముఖ్యమంత్రి కెసిఆర్ తెరాసను బారాసగా మార్చి దేశ రాజకీయాల్లో అడుగుపెట్టాలని చూస్తున్నా ప్రస్తుతానికి దక్షిణాదిలో ఇండియాకు సానుకూలంగానే ఉంది. ఇక ఉత్తరాది విషయానికి వస్తే ఇండియా కూటమికి పురుడు పోసి పేరు పెట్టిన మమత దీదీ తృణమూల్ కాంగ్రెస్ బెంగాల్‌లో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించి తన పట్టును కొనసాగిస్తుంది. అలాగే అక్కడ




సుదీర్ఘకాలం పాలించిన కమ్యూనిస్టు పార్టీ కూడా కూటమిలో భాగస్వామిగానే ఉండడం కలిసి వచ్చే అంశం. ఇక ఇండియా మొదటి సమావేశానికి వేదికైన బీహార్ విషయానికి వస్తే అప్రతిహతంగా విజయయాత్రను కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి నితీష్ కుమార్ జెడిపార్టీ లాలూ ప్రసాద్ యాదవ్, ఆయన కుమారుడు తేజస్వి యాదవ్ నేతృత్వంలోని ఆర్జెడిలు బలంగా ఉన్నాయి. మహారాష్ట్రలో శరత్‌పవార్, ఎన్‌సిపి పార్టీ, ఉద్ధవ్ థాక్రేకు చెందిన శివసేన పార్టీలు జట్టుకట్టాయి. దేశ రాజకీయాల్లో పెనుమార్పులకు శ్రీకారం చుట్టిన కేజ్రీవాల్ హయాంలోని ఆమ్ ఆద్మీపార్టీ ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాల్లో బలీయశక్తిగా ఎదిగింది. అలాగే ఉత్తరప్రదేశ్‌లో అఖిలేష్ ఎస్పీ పార్టీ జమ్మూకాశ్మీర్‌లో ఫారుక్ అబ్దుల్లా, ముక్తి మహబూబ్ పార్టీలు కూటమికి ఊపిరి అందిస్తున్నారు. ఇండియా కూటమి మొత్తంగా చూస్తే బలంగా కనబడుతున్నప్పటికీ మెజార్టీ రాష్ట్రాలలో కూటమిలోని పార్టీలు గత ఎన్నికల్లో ప్రధాన పక్షాలుగా పోటీపడ్డాయి.బీహార్‌లో నితీష్ కుమార్, లాలూ తనయుడు తేజస్వి యాదవ్ నువ్వా నేనా అన్నట్టు మాటల యుద్ధంతో తలపడ్డారు. అలాగే పంజాబ్‌లో ఆమ్ ఆద్మీపార్టీ కాంగ్రెస్‌లు కుస్తీపడ్డాయి. ఇలా చాలా రాష్ట్రాల్లో హోరాహోరీగా తలపడ్డాయి. రాష్ట్రాలలో ఆయా పార్టీలు బలమైనవిగా ఉన్నాయి. ఇక్కడే అసలైన సమస్య ఉత్పన్నమవుతున్నది. రాజకీయాలలో శాశ్వత శతృత్వం శాశ్వత మితృత్వం ఉండవు అనేది నానుడి. కానీ క్షేత్రస్థాయిలో విరోధి పార్టీ కార్యకర్తలతో ఒక్కసారిగా మిత్రుత్వం, సీట్ల పంపిణీ విషయంలో కూడా పేచీలు వచ్చే అవకాశం మెండుగా కనబడుతున్నది. ఇండియా కూటమికి వెన్నుముక ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ. కానీ ఆ పార్టీ ప్రస్తుత అధ్యక్షుడు మల్లిఖార్జున ఖార్గే. తాము అధ్యక్ష పదవికి, ప్రధాని పీఠానికి రేసులో లేమని ముందుగానే అస్త్ర సన్యాసం చేశారు. ఇక మిగిలిన వారిలో తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జి బలమైన అభ్యర్థిగా కనబడుతున్నప్పటికీ ఆమె అభ్యర్థిత్వాన్ని మిగిలిన పార్టీలు, ప్రధాని రేసులో తానుకూడా ఉన్నాను అంటున్నబీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ సమర్థిస్తారా? అలాగే మేధావి వర్గంలో మంచి పేరును సంపాదించుకున్న ఆమ్ ఆద్మీపార్టీ అధినేత కేజ్రీవాల్ వైపు మొగ్గు చూపుతారా లేక అన్ని పార్టీల సమన్వయంతో కాంగ్రెస్ అధ్యక్షులు దళిత సామాజిక వర్గానికి చెందిన మల్లిఖార్జున ఖార్గేనే ఎన్నుకొంటారా అనేది ముంబైలో జరిగే కూటమి మూడవ సమావేశం వరకు వేచి చూడాల్సి ందే. ●

# మణిపూర్‌లో మంటలు చల్లారేదెలా?

**డా.బుర్ర మధుసూదన్ రెడ్డి**

ఈశాన్య భారతంలోని మణిపూర్ రాష్ట్రం జనాభా 3.22 మిలియన్ల వరకు ఉంటుంది. ఈ రాష్ట్రలోయ ప్రాంతంలో మెజారిటీ మైతీ హిందువులు, మైనారిటీలో కుకీలతో పాటు 30కిపైగా ఇతర గిరిజన తెగలు జీవనం గడుపుతున్నారు. గిరిజన తెగలు, లోయలోని మైతీలకు సంబంధించిన మిలిటెంట్‌గ్రూపుల మధ్య 1947 పూర్వం నుంచే తరుచుగా అనేక జాతి సంఘర్షణలు జరగడం, తాత్కాలికంగా సమసిపోవడం చూస్తున్నాం. దాదాపు 60 శాతం మైతీ మెజారిటీ కలిగిన మణిపూర్‌రాష్ట్రంలో మైతీల చేతిలో పాలనాపగ్గాలు కొనసాగుతుండడం, అల్పసంఖ్య 'కూకీ, నాగా, జో' (40 శాతం) ఇతర గిరిజనులకు ప్రభుత్వంలో సరైన ప్రాతినిధ్యం లేకపోవడంతో రెండు జాతుల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గున మండుతున్నది. కుకీ మెజారిటీగా ఉన్న కొండ ప్రాంతంలో మైతీ వర్గం కుటుంబాలను, అదే విధంగా మెజారిటీ మైతీలు ఉన్న లోయ ప్రాంతంలో కుకీలను నిర్దాక్షిణ్యంగా కాల్చివేయడం, ప్రజలను హింసించడం, ఇండ్లు తగలబెట్టడం, మహిళల్ని వివస్త్రల్ని చేయడం, మానభంగాలకు కూడా వెనుకాడకపోవడం లాంటి దుర్ఘటనలు జరుగుతున్నాయి. మైతీ వర్గానికి చెందిన మణిపూర్ ముఖ్యమంత్రి ఎన్. బిరేంద్రసింగ్ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఈ ఘర్షణలను అదుపు చేసే ప్రయత్నాల్లో పూర్తిగా విఫలమయిందని పలువురు వాపోతున్నారు. గత మూడు నెలలుగా వర్గ విద్వేషాలతో మణిపూర్ పెను మంటల్లో కుతకుత ఉడుకుతోంది. పోలీసు స్టేషన్లు, పోలీసు దళాల క్యాంపుల నుంచి వేల సంఖ్యలో అత్యాధునిక ఆయుధాలను లాక్కెళ్లి వైరివర్గాలను కాల్చివేయడం, గృహదహనాలు, హత్యలు, అత్యాచారాలు, జుగుప్సాకర నేరాలు, మహిళలపై లైంగిక వేధింపులు యధేచ్ఛగా చేసే దుస్థితికి చేరడం అత్యంత హేయనీయం. కడు విచారకరం. అల్లరి మూకలపై ఉక్కుపాదం మోపడంలో ప్రభుత్వయంత్రాంగం, కేంద్ర సాయుధ బలగాలు కూడా విఫలం కావడంతో నేటికీ దారుణ దాడులు నిరాటంకంగా కొనసాగుతూనే ఉన్నాయి. ప్రభుత్వం తమపై సవతితల్లి ప్రేమను కుమ్మరిస్తున్నదని, అటవీ రక్షిత ప్రాంతాల్లో ఆక్రమణల తొలగింపుపై కుకీ వర్గీయులు గతం నుంచే నిరసన గళాలు వినిపించడం మనకుతెలుసు. ఈ సమయంలో సంకుచిత ప్రయోజనాలను మణిపూర్‌లోని అసాంఘిక శక్తులు మానవత్వానికి మంటలు పెడుతున్నారు. ప్రభుత్వాలు, బాధ్యత గల పౌర సంఘాలు ఇరుపక్షాల మధ్య నిలిచి ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని చూపని యెడల మణిపూర్ ఘటనలు ఇతర రాష్ట్రాలకు కూడా పాకడానికి ఎంతోదూరం లేదనే హెచ్చరికలు కూడా వింటున్నాం. ఇటీవల స్థానిక కోర్టు మైతీలకు షెడ్యూల్డ్ కాస్ట్ హోదా అనుమతించడంతో మైనారిటీ కుకీలు అగ్గి మీద గుగ్గిలం అయ్యారు. తమ కొండప్రాంతంలో మైతీలు భూములను కొనుగోలు చేయడం, కొంత ప్రాంత ఖనిజ సంపదపై కన్నేయడం, ఉద్యోగాలను కొల్లగొట్టి తమ ఉనికికే ప్రమాదకరంగా మారవచ్చని భావించి ఆ కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఘర్షణలు ప్రారంభించారు.



ఈ కోర్టు తీర్పుతో కుకీల ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు భూములను మైతీలు లాక్కుంటారని కుకీలు భావించడంతో జాతిపోరు తీవ్రస్థాయిలో సాగుతున్నది. 03మే 2023న ప్రారంభమైన ప్రస్తుత పోరు గత మూడు నెలలుగా భీకర యుద్ధంలా తలపిస్తున్నది. మెజారిటీ మైతీ పక్షాలు కుకీ తెగలను తీవ్రవాదులుగా భావించి వారి ప్రార్థనాస్థలాలను ధ్వంసం చేశారని కుకీలు ఆరోపిస్తున్నారు. ఇటీవల సుప్రీంకోర్టు చొరవ తీసుకొని రాష్ట్ర కోర్టు ఇచ్చిన రిజర్వేషన్ తీర్పుకు స్టేఇచ్చినప్పటికీ పరిస్థితులు అదుపులోకి రాకపోగా మరింత భీకరంగా కొనసాగడం కొంత భయాన్ని కలిగిస్తున్నది. కుకీ గిరిజన గ్రామాలకు నిప్పంటించడం, వేలమంది కుకీలను హింసించడంతో కుకీలు కూడా ప్రతిఘటిస్తూ హింసాత్మక ఘటనలకు పూనుకోవడంతో ఇరుపక్షాలకు చెందిన 140 మంది అమాయక ప్రజలు మరణించడం, వేలమంది గాయపడడం, కొన్ని మానభంగ కేసులు నమోదుకావడం లాంటి భయానక, అవమానకర పరిస్థితుల్లో తమ ఆవాసాలు వదిలి 60వేల మందిప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని సురక్షిత ప్రాంతాలకు వలస పరుగులు తీస్తున్నారు. నేటికీ మణిపూర్‌లో ఇంటర్నెట్ సౌకర్యాలను నిలిపివేత కొనసాగుతున్నది. కుకీవర్గ ఇద్దరు మహిళల్ని వివస్త్రలను చేసి హింసిస్తూ నడిరోడ్డు, పొలాల్లో నగ్నంగా నడిపించడమే కాకుండా సామూహిక మానభంగాలు చేశారని కాంగ్‌పోక్సి జిల్లాలో 04 మే 2023 జరిగిన దుర్ఘటన నాటి వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. దీంతో మణిపూర్ మంటలకు ఆజ్యం పోసినట్లయింది. మైతీ వర్గీయులు దాడులతో తాము అభద్రతకు లోనవుతున్నామని, తమకు ప్రత్యేక రాష్ట్రం లేదా పాలన కావాలని, తమకు పూర్తిగా న్యాయం జరగాలంటే కుకీలకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని కుకీవర్గీయులు భీష్మించుకొని పోరాడుతున్నారు. కేంద్రంలో,రాష్ట్రంలో బిజెపి సర్కార్లు ఉండడంతో ఆ పార్టీ డబుల్ ఇంజన్ ప్రభుత్వాల మీద బాధ్యత ఎక్కువగా ఉందని, ఇటీవల హోంశాఖా మంత్రి అమిత్‌షా మణిపూర్ పర్యటన చేసి గవర్నర్ నేతృత్వంలో శాంతికమిటీని ఏర్పాటు చేసి చర్చలు జరిపినా పరిస్థితుల్లో ఏ మార్పురాకపోవడం, ప్రధాని ఈ పోరు పట్ల ఇప్పటివరకు మాట్లాడకపోవడం విమర్శలకు తావిస్తున్నది. మహిళల సామూహిక మానభంగాల ఘటనకు స్పందించిన ప్రధాని ఈ ఘటనకు కారణమైన వారిని వదిలేదిలేదని విశ్వాసం ప్రకటించడం చూశాం. ఈ అమానవీయ ఘటనలకు స్పందించిన సుప్రీం కోర్టు నేటి హింసాత్మక పరిస్థితులను అదుపులోకి తీసుకురావడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని హెచ్చరికలు చేయడం వరకు పరిస్థితులు దిగజారడం విచారకరం. సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా స్పందించి పాలకుల అలసత్వాన్ని ఎండగడితే ప్రత్యేక దర్యాప్తునకు ఆలోచిస్తున్నామని తెల పడం నేటి దుర్భరపరిస్థితులకు అద్దంపడుతున్నది. పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానం పెట్టేవరకు మణిపూర్ పరిస్థితులు దిగజారడం సమైక్య భారతావనికి మంచిదికాదు. రాజకీయ పార్టీలకు ఓటు బ్యాంకు గెలవడం కావాలి. సమస్య పరిష్కారం కాదు. ఒకరిమీద మరొకరు బురదజల్లుకోవడం, వర్గాల వారీగా ప్రజలను విభజించడం అనాదిగా జరుగుతూనే ఉంది. నేడు వదంతుల వ్యాప్తిని అరికట్టాలనే నెపంతో అంతర్జాల సేవలను నిషేధించడం కూడా సమస్యకు శాశ్వత పరిష్కారం కాదని, చర్చలకు ద్వారాలు తెరిచే ప్రయత్నాలు చేయడమే సంక్షోభానికి చికిత్స అని పాలకులు నమ్మాలి. ఓటు రాజకీయాలతో ప్రజల ప్రాణాలను తాకట్టు పెట్టడం ఖండనీయం. ప్రత్యేక పాలనకు కుకీలు పట్టుబడటం, మైతీలు మణిపూర్ సమగ్రత పాటలు పాడంతో చర్చలు ఒక కొలిక్కి వచ్చేలా కనిపించడం లేదు. ●

# చిన్నారికి అరుదైన శస్త్ర చికిత్స

**గుంటూరు విద్య, ఆగస్టు 2, ప్రభాతవార్త :** గ్రేడ్ ఫోర్ కేంద్ర నాడీ వ్యవస్థ కణితి అయిన గ్లియోబ్లాస్టోమా మల్టిఫార్మ్ తో బాధపడుతున్న 9ఏళ్ళ చిన్నారికి విజయవంతంగా చికిత్స అందించడం ద్వారా ఒక అద్భుతమైన మైలురాయిని అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్, పెదకాకాని గుంటూరు చేరుకుందని వైద్యులు కె.సుధాకర్ తెలిపారు.

డాక్టర్ కె.సుధాకర్, రేడియేషన్ అంకాలజిస్ట్, డాక్టర్ సాయిబాబు, అనస్థీషియాలజిస్ట్, గుంటూరు నిపుణుల ఆధ్వర్యంలో అధునాతన రేడియేషన్ థెరఫీనీ ఉపయోగించి చిన్నారికి చికిత్స అందించామని తెలిపారు. రీజనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మహేందర్‌రెడ్డి మల్టిడిసిప్లినరీ టీమ్ కృషికి తన అభినందనలు తెలిపారు. అమెరికన్ అంకాలజీ ఇన్‌స్టిట్యూట్, బొమ్మిడాల క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ (పెదకాకాని) లో పూర్తిస్థాయి సదుపాయాలతో చికిత్స అందిస్తున్నామని డాక్టర్ సుధాకర్ తెలిపారు.

# 4,5 తేదీల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం

**గుంటూరు నగరపాలక సంస్థ, ఆగస్టు 2, ప్రభాతవార్త :** హెడ్ వాటర్ వర్క్స్ వెంకటకృష్ణాపురం, ఉప్పలపాడు గ్రామాలకు తాగునీటి సరఫరా చేయడానికి తక్కెళ్ళపాడు జాతీయ రహదారి వద్ద ఇంటర్ కనెక్షన్ కొరకు సంఘం జాగర్లమూడి వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ నిలుపుదల చేయాల్సి ఉంది.. దీని వలన శుక్రవారం సాయంత్రం నుండి శనివారం ఉదయం వరకు ఎల్ఎల్ఆర్ రిజర్వాయర్ పరిధిలోని అన్ని ప్రాంతాలు, ఎల్బీనగర్ రిజర్వాయర్ల పరిధిలోని వినోభానగర్, మారుతీనగర్, జాకీర్ హుస్సేన్ నగర్‌లకు త్రాగునీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని, ఆదివారం ఉదయం నుంచి యధావిధిగా సరఫరా జరుగుతుందని కమీషనర్ కీర్తి చేకూరి బుధవారం తెలిపారు.

# గుంటూరు వార్త

# 16 మంది తెదేపా నేతలకు పార్టీ షోకాజు నోటీసులు జారీ

సత్తెనపల్లి (పల్నాడుజిల్లా), ఆగస్టు 2 ప్రభాతవార్త : పట్టణంతో పాటు నియోజకవర్గంలోని 16 మంది టిడిపి నాయకులకు పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షుడు జి.వి.ఆంజనేయులు షోకాజు నోటీసులు జారీ చేశారు. సత్తెనపల్లి టిడిపి ఇన్‌చార్జిగా రాష్ట్ర మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణను టిడిపి అధ్యక్షులు చంద్రబాబునాయుడు నియమించారు. ఈ నేపథ్యంలో షోకాజు నోటీసులు జారీ చేసిన 16 మంది పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకుండా ఉంటున్న నేపథ్యంలో నోటీసులు జారీ చేశారు. ఇకనైనా పార్టీలో చురుకైన పాత్ర పోషించి పార్టీ గెలుపుకు పాటు పడాలని నోటీసులో సూచించారు. నోటీసులు అందుకున్న వారిలో సయ్యద్ పెద్ద కరిముల్లా, గుర్రం వెంకటేశ్వర్లు, పురుషోత్తమ్‌నాయక్, సయ్యద్ ఖాశిం, షేక్.పెద్ద మస్తాన్‌వలి, ఎన్.కృష్ణప్రసాద్, సునీల్, వెంకట్రావు, కొల్లు రామమల్లేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## 2024లో పేదలకు, దోపిడీదార్లకు మధ్య యుద్ధం

# 'యువగళం'లో నారా లోకేష్



**వినుకొండ, ఆగస్టు 2, ప్రభాతవార్త:** సైకో జగన్‌కు పేదలంటే కోపం జరగబోయేది పేదలకు, దోపిడిదార్లకు మధ్య యుద్ధం రాబోయే ఎన్నికల్లో సైకో ముఖ్యమంత్రిని తరిమికొట్టాలని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి, యువగళాధిపతి నారా లోకేష్ అన్నారు. బుధవారం వినుకొండ పట్టణంలోని స్థూపం సెంటర్‌లో జరిగిన యువగళం పాదయాత్ర బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. లోకేష్ మాట్లాడుతూ సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ టిడిపి అయితే, దోపిడికి కేరాఫ్ అడ్రస్ వైసిపి అన్నారు. జగన్ ఇసుకాసురుడుగా మారి ప్రజలు ప్రాణాలు తీస్తున్నాడు. టీడీపీ హయాంలో రూ. 1500 ఉన్న ట్రాక్టర్ ఇసుక జగన్ వచ్చాక రూ. 5000 చేశాడు. ఇసుక దోపిడిలో రోజుకు జగన్ ఆదాయం రూ. 3 కోట్లు, నెలకు రూ. 90 కోట్లు, ఏడాదికి రూ. 1080 కోట్లు, ఐదేళ్ళకు రూ. 5400కోట్లు దోపిడి చేశారు. జగన్ ఇసుక మాఫియా తవ్విన గుంతల్లో పడి వందల మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఇవన్నీ సైకో జగన్ శాండ్ మాఫియా చేసిన హత్యలే. తెదేపా అధికారంలోకి వచ్చాక వీటిపై చర్యలు తీసుకుంటాం. గోదావరి వరదలు వచ్చి పేద ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే జగన్ ప్యాలెస్‌లో పడుకున్నాడు. బాధితుల్ని పరామర్శించి ఆదుకోవడానికి ఆయనకు తీరకలేదు. అదే చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు వరద వస్తే అధికారుల కంటే ముందే అక్కడే ఉండేవారు పేదలను ఆదుకునే వారు అది పేదలపై ప్రేమంటే. సంక్షేమం పేరుతో పేదల ఖాతాల్లో రూ. 10 వేసి అడ్డగోలు పన్నులు విధించి వారి నుంచి దోపిడి చేస్తున్నారు. వైకాపా పాలనలో 9 సార్లు విద్యుత్ చార్జీలు, 3 సార్లు బస్ ఛార్జీలు పెంచారు. నిత్యవసర ధరలు, గ్యాస్, పెట్రోల్, డిజిల్ భారం మోపారు. చెత్తపై కూడా పన్ను వేశారు. పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటిన్లు కట్, పండగ కానుకలు కట్, ఫీజురీయంబర్స్‌మెంట్ కట్, 6 లక్షల పెన్షన్లు కట్ ఇలా 100 సంక్షేమ పథకాలు రద్దు చేసిన మొదటి సీఎం ఈ జగన్. సంపూర్ణ మద్యపానం పేరిట మహిళలను, జాబ్ క్యాలెండర్ పేరిట యువతను మోసం చేశాడు. ఉద్యోగులు, అన్నదాతలు దగా పడ్డారు. ఎస్సీలు ఎస్టీలు, బీసీలు, మైనార్టీలపై దాడులకు తెగబడ్డారు. అన్ని వర్గాల సంక్షేమాన్ని దెబ్బతీశారు. పాదయాత్రలో ప్రజల కష్టాలు, బాధలు స్వయంగా తెలుసుకున్నా 2024లో తెదేపా అధికారంలోకి రావడం ఖాయం అన్నారు.

**ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు కాదు కబ్జాలరాయుడు:** వినుకొండ రూపరేఖలు మార్చేస్తారని భారీ మెజార్టీతో మీరు బొల్లా బ్రహ్మనాయుడును గెలిపించారు. వినుకొండ అభివృద్ధి చెందిందా? మీ జీవితాల్లో ఏదైనా మార్పు వచ్చిందా? బ్రహ్మనాయుడు జీవితం మాత్రం మారిపోయింది. కబ్జారాయుడుగా మారి వినుకొండను అడ్డంగా దోచేసి అవినీతికే కేరాఫ్ అడ్రస్‌గా మార్చారన్నారు. అందుకే ఆయన పేరు మార్చా బ్రహ్మనాయుడు కాదు కబ్జాలరాయుడు. వినుకొండలో మైనార్టీ సోదరుడు ఫరీద్ కుటుంబానికి చెందిన సర్వే నంబర్ 214లో 3 ఎకరాలు కబ్జా చేశారని ప్రశ్నించినందుకు ఫరీద్ మనవడు నాగూర్‌వలిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి చితకబాదారు. తెల్లపాడులో వైశ్య సామాజిక వర్గానికి చెందిన శ్రీనుకి చెందిన 8 ఎకరాలు కబ్జా. వెంకుపాలెం వద్ద దళిత మహిళకు చెందిన 1.50 ఎకరాలు, బ్రాహ్మణపల్లి పరిధిలో 170 ఎకరాలు, పశువులేరుబ్రిడ్జి వద్ద 62 ఎకరాలు, బొల్లాపల్లి మండలంలో రెవిన్యూ రికార్డులు తారుమారు చేయించి 13వేల ఎకరాలకు 8 వేల పాస్‌పుస్తకాలు ఇప్పించి 100 కోట్లు దోపిడి చేశాడు. అక్రమ రిజిస్ట్రేషన్లతో బ్యాంకుల్లో వందల కోట్లు తీసుకున్నాడు. అంతేకాకుండా మట్టి, ఇసుక, బియ్యం మాఫియాతో వందల కోట్లు దోచుకున్నాడు. నియోజకవర్గంలో జరిగే ప్రతి పనికి బి ట్యాక్స్ కట్టించుకుంటూ అభివృద్ధి కాకుండా బొల్లా అవినీతిలో అనకొండగా వినుకొండను మార్చాడు. ఈ కబ్జారాయుడుని ఓడించకపోతే వినుకొండలో సెంటు భూమి మిగలదు.

**వినుకొండను అభివృద్ధి చేసింది తెదేపానే:** వినుకొండను అభివృద్ధి చేసింది టిడిపియే, తెదేపా అధికారంలో ఉన్నప్పుడు వినుకొండలో జీ.వీ ఎమ్మెల్యేగా రూ. 2,400 కోట్లుతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని, గ్రామాల్లో తాగునీరు, సీసీ రోడ్లు, డ్రైన్లు, పేదలకు ఇళ్ళు ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని అన్నారు. జగన్ వినుకొండ వచ్చి అనేక హామీలు ఇచ్చారని, నాలుగేళ్ళ పాలనలో ఒక్క హామీ కూడా అమలు కాలేదు. తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే బొల్లాపల్లి వరికపూడిశెల ప్రాజెక్టును పూర్తి చేస్తామని లోకేష్ చెప్పారు. ఫ్లోరైడ్ సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారు వాటర్ గ్రిడ్ ద్వారా రక్షిత తాగునీటిని ఇంటింటికి కుళాయిల ద్వారా అందించి సమస్య పరిష్కరిస్తామన్నారు. జీ.వీ మాట్లాడుతూ రాష్ట్రంలో దోపిడి రాజ్యమేలుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే బొల్లా అరాచకాలకు, తప్పుడు కేసులకు బెదిరేది లేదని హెచ్చరించారు. మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు, నక్కా ఆనందబాబు, జూలకంటి బ్రహ్మారెడ్డి తదితర నాయకులు లోకేష్ వెంట ఉన్నారు.

వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో..




# ప్రైవేట్ అంబులెన్స్‌లకు చెక్

**గుంటూరు క్రైమ్, ఆగస్టు 2, ప్రభాతవార్త :** రాష్ట్రముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పేదలకు అందిస్తున్న మహాప్రస్థానం సేవలు పటిష్టంగా అమలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ తెలిపారు. బుధవారం రెండు మహాప్రస్థానం వాహనాలను రాత్రి సమయాల్లో కూడా అందుబాటులో తీసుకొని వచ్చే విధంగా ఉత్తర్వులు జారీచేశారు. డాక్టర్ కిరణ్ మీడియాతో మాట్లాడుతూ మహాప్రస్థానం పథకం కింద మృతదేహాలను తరలించేందుకు పగలు ఆరు వాహనాలు, రాత్రి



**-వేరే జిల్లాలకు కూడా మహాప్రస్థానం సేవలు**
**--నేటినుంచి రాత్రి సమయాల్లో రెండు వాహనాలు**
**--ఉదయం 5, రాత్రి 2 మహాప్రస్థాన వాహనాలు**

ఒక వాహనాన్ని అందుబాటులో ఉంచామన్నారు. గతంలో కేవలం 40నుంచి 50శాతం వరకు మాత్రమే మహాప్రస్థానం ద్వారా మృతదేహాలను గమ్యస్థానాలకు చేర్చడం జరిగింది. ఈ నెలరోజుల్లో మేము తీసుకున్న నిర్ణయాలు స్పెషల్ డ్రైవ్ వల్ల 98శాతం పూర్తి చేసాం. ప్రైవేట్ అంబులెన్స్‌లు ఆస్పత్రిచుట్టూ ఆక్రమించుకున్నాయి. పర్యవేక్షణ లోపం వల్ల బాధితుల నుంచి వేల రూపాయలు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ ఆగడాలకు చెక్ పెట్టేందుకు రాత్రి సమయంలో కూడా రెండు మహాప్రస్థాన వాహనాలను అందుబాటులోఉంచాలని నిర్ణయం తీసుకున్నామని ఆయన వివరించారు. ఇప్పటివరకు ఈ సేవలుజిల్లాకే పరిమితం చేశామని నేటినుంచి వేరే జిల్లాలకు కూడా మృతదేహాలను తరలిస్తామని ఆయన చెప్పారు. పేదవారి కోసం పనిచేయాలన్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని ఆదేశాలను అమలు చేస్తున్నాం. ప్రతిరోజు 20మంది వివిధ రకాల వ్యాధులతో చనిపోతుంటే 18మృతదేహాలను మహా ప్రస్థానం ద్వారా గమ్యానికి చేరుస్తున్నామన్నారు. రాత్రి 7గంటల తర్వాత చనిపోతే మృతదేహాలను మార్చురీ లోభద్రపరచి ఉదయాన్నే పంపించేవారు. రాత్రి పూట రెండు మహాప్రస్థానం వాహనాలు అందుబాటులో ఉండడం వల్ల మృతదేహాలను అదే రోజు రాత్రి పూటి కూడా తరలిస్తామని ఆయన అన్నారు. మహాప్రస్థాన వాహనాల సేవలు పూర్తిగా ఉచితమని ఆయన చెప్పారు.

వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో..







# మాచర్లలో చిరుతపులి సంచారం..!

**మాచర్ల, ఆగస్టు 2 ప్రభాతవార్త:** తమ నివాసాల వద్ద చిరుతపులి సంచరిస్తోం దని పట్టణ శివారు ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. మంగళవారం రాత్రి తమ నివాసాల వద్ద చిరుతపులి సంచరించిందని ఎరుకుల కాలనీ వాసులు చెబుతున్నారు. ఈ మేరకు పోలీసులు, అటవీశాఖాధికారులు బుధవారం ఉదయం కాలనీకి చేరుకొని పరిశీలించారు. కాగా మధ్యాహ్న సమయంలో చిరుతపులి సంచారం జరిగిందని కోడెల శివప్రసాదరావు కాలనీ వాసులు చెప్పడంతో మరోమారు అధికారులు ఆ ప్రాంతానికి చేరుకున్నారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ వెంకటేశ్వరనాయుడు నేతృత్వంలో సిబ్బంది కెమెరా ట్రాప్‌లను ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలను పరిశీలించి చిరుతపులి సంచరిస్తున్నట్లు తేలితే ఉన్నతాధికారుల సూచనలు మేరకు చర్యలు తీసుకుంటామని వెంకటేశ్వర నాయుడు తెలిపారు.

వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో..




రికవరీ ఆఫీసర్ వారి కార్యాలయం - II
**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్**
(ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం)
క్రింది & మొదటి అంతస్తు, 31-31-21, సాయిబాబా వీధి, నారాయణ భవన్, డాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020

ఫామ్ - 17
**అమ్మకం ప్రకటన పరిష్కరించడం కొరకు ప్రకటన**
(ఆదాయపుపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూల్ రూల్ 53 చూడుము)
**ఓ.ఎ.నెం.2014 యొక్క 198లోని ఆర్.పి.నెం.2017 యొక్క 4**
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB, విశాఖపట్నం
*Versus*
మెస్సర్స్ సరోజిని కాటన్ జిన్నింగ్ మిల్స్ & ఇతరులు

వీరికి
**సిడి -1 :** మెస్సర్స్ సరోజిని కాటన్ జిన్నింగ్ మిల్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ : **శ్రీ అల్లూరి వెంకట సుమన్,** డి.నెం.4-19-49/సి, జెకెసి కాలేజ్ రోడ్డు, గుంటూరు - 6.
**సిడి-2 : శ్రీ అల్లూరి వెంకట సుమన్,** తండ్రి : లేటు శంకరరావు, ఫ్లాట్ నెం.12, కమలేష్ రోజ్ గార్డెన్, జెకెసి కాలేజ్ రోడ్డు, గుంటూరు.
**సిడి-3 : శ్రీ చుందూరు సాంబశివరావు,** తండ్రి : శ్రీ అప్పారావు, ఐదేపురం గ్రామం, తాడికొండ (మండలం), గుంటూరు జిల్లా.
**సిడి-4 : శ్రీమతి అల్లూరి కనకమ్మ,** భర్త : లేటు శంకరరావు, ఫ్లాట్ నెం.12, కమలేష్ రోజ్ గార్డెన్, జెకెసి కాలేజ్ రోడ్డు, గుంటూరు.

ఓఎ నెం.**198/2014** ప్రకారం మీరు బకాయి పడిన రూ.**4,31,62,791.57** పై తోపాటు **13.95%** చొప్పున తేది:**25-05-2014** నుండి పైన తెలిపిన మొత్తముపై అర్థ వార్షిక చక్రవడ్డీ మరియు ఖర్చులు తో కలిపి వసూలు నిమిత్తం మహారాజ శ్రీ ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారిచే **తేది.02.01.2017**న రికవరీ సర్టిఫికేట్ జారీచేయబడినది మరియు దిగువ సంతకందారు దిగువ తెలిపిన స్థిరాస్తులను అమ్మకం చేయుటకు ఆర్డర్ జారీచేసినారు.

పైన పేర్కొన్న సర్టిఫికేట్ డెబ్టార్ / ప్రతివాదులు, ఈ నోటీసు జారీచేసిన తేది నుండి 15వ రోజున లేదా ఆ తరువాత అమ్మకం ప్రకటనను రూపొందించటానికి మరియు నిబంధనను తెలియజేయడానికి నిర్ణయించటమైనదని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. దిగువ తెలిపిన ఆస్తులు లేదా వాటి యొక్క ఏదేని భాగానికి అనుబంధంగా ఏవైన ఎన్‌కంబరెన్స్, ఛార్జీలు, క్లెయిమ్స్ లేదా దిగువ తెలిపిన ఆస్తులకు జోడించి ఉన్న బకాయిలు లేదా ఏ విధమైన లావాదేవీలు ఉన్నచో దిగువ సంతకందారుని దృష్టికి తీసుకురావలసినదిగా కోరడమైనది.

**ఆస్తుల వివరములు**
**షెడ్యూల్-"బి"**

గుంటూరు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, కమ్మ శేషయ్య గ్రౌండ్ దగ్గర, మయూరి, అన్నపూర్ణ & వెంకటేశ్వర జిన్నింగ్ మిల్స్ వెనుక వైపు, ఆమెన్ నగర్, సమీప డి.నెం.19-13-240, అర్బన్ ల్యాండ్ సీలింగ్ సర్వే డి.నెం.1013 ప్రకారం, డి.నెం.1137 వద్ద 1750 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం "సరోజిని కాటన్ జిన్నింగ్ మిల్స్" యొక్క పేరున కలదు.

**ఐటమ్ నెం.1:** గుంటూరు, రెడ్డిపాలెం, గుంటూరు శివారు, ఫ్లాట్ నెం.171 & 172, డి.నెం.262 వద్ద 201 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం అల్లూరి శంకరరావు గారి చట్టబద్ధ వారసులకు చెందినది. **హద్దులు : తూర్పు :** రోడ్డు, **పడమర :** ఫ్లాట్ నెం.169, 170, **దక్షిణం :** ఫ్లాట్ నెం.215, **ఉత్తరం :** ఫ్లాట్ నెం.173.
**ఐటమ్ నెం.2:** గుంటూరు, రెడ్డిపాలెం, గుంటూరు శివారు, ఫ్లాట్ నెం.155 & 156, డి.నెం.262 వద్ద 201 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం అల్లూరి శంకరరావు గారి చట్టబద్ధ వారసులకు చెందినది. **హద్దులు : తూర్పు :** రోడ్డు, **పడమర :** ఫ్లాట్ నెం.153,154, **దక్షిణం :** ఫ్లాట్ నెం.197, **ఉత్తరం :** ఫ్లాట్ నెం.157.
**ఐటమ్ నెం.3:** గుంటూరు, రెడ్డిపాలెం, గుంటూరు శివారు, ఫ్లాట్ నెం.190 & 191, డి.నెం.262 వద్ద 201 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం అల్లూరి శంకరరావు గారి చట్టబద్ధ వారసులకు చెందినది. **హద్దులు : తూర్పు :** రోడ్డు, **పడమర :** ఫ్లాట్ నెం.185,186, **దక్షిణం :** ఫ్లాట్ నెం.189, **ఉత్తరం :** రోడ్డు.
**ఐటమ్ నెం.4:** గుంటూరు, రెడ్డిపాలెం, గుంటూరు శివారు, ఫ్లాట్ నెం.240 & 241, డి.నెం.262 వద్ద 201 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం అల్లూరి శంకరరావు గారి చట్టబద్ధ వారసులకు చెందినది. **హద్దులు : తూర్పు :** ఫ్లాట్ నెం.244, 245, **పడమర :** రోడ్డు, **దక్షిణం :** ఫ్లాట్ నెం.242, **ఉత్తరం :** రోడ్డు.
**ఐటమ్ నెం.5:** గుంటూరు, రెడ్డిపాలెం, గుంటూరు శివారు, ఫ్లాట్ నెం.244 & 245, డి.నెం.262 వద్ద 201 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం అల్లూరి శంకరరావు గారి చట్టబద్ధ వారసులకు చెందినది. **హద్దులు : తూర్పు :** రోడ్డు, **పడమర :** ఫ్లాట్ నెం.240, 241, **దక్షిణం :** ఫ్లాట్ నెం.243, **ఉత్తరం :** రోడ్డు.
**ఐటమ్ నెం.6:** గుంటూరు, రెడ్డిపాలెం, గుంటూరు శివారు, ఫ్లాట్ నెం.242 & 243, డి.నెం.262 వద్ద 149 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం అల్లూరి శంకరరావు గారి చట్టబద్ధ వారసులకు చెందినది. **హద్దులు : తూర్పు :** రోడ్డు, **పడమర :** రోడ్డు, **దక్షిణం :** ఇతరులు, **ఉత్తరం :** ఫ్లాట్ నెం.241, 244.
**ఐటమ్ నెం.7:** గుంటూరు, రెడ్డిపాలెం, గుంటూరు శివారు, ఫ్లాట్ నెం.234 & 235, డి.నెం.262 వద్ద 201 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం అల్లూరి శంకరరావు గారి చట్టబద్ధ వారసులకు చెందినది. **హద్దులు : తూర్పు :** ఫ్లాట్ నెం.251, 250, **పడమర :** రోడ్డు, **దక్షిణం :** ఫ్లాట్ నెం.236, **ఉత్తరం :** ఫ్లాట్ నెం.277.
**ఐటమ్ నెం.8:** గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, కమ్మ శేషయ్య గ్రౌండ్ దగ్గర, మయూరి, అన్నపూర్ణ & వెంకటేశ్వర జిన్నింగ్ మిల్స్ వెనుక వైపు, సమీప డి.నెం.19-13-240, రీ- సర్వే నెం.1137/1, డి.నెం.1137 వద్ద 800 చ॥గ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం అల్లూరి శంకరరావు గారి చట్టబద్ధ వారసులకు చెందినది. **హద్దులు : తూర్పు :** అమీన్ నగర్ ఫ్లాట్స్, **పడమర :** కె. మంజుల గారికి చెందిన మిల్, **దక్షిణం :** ఎ. శంకరరావు, **ఉత్తరం :** బి. వెంకాయమ్మ.
**ఐటమ్ నెం.9:** గుంటూరు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, కమ్మ శేషయ్య గ్రౌండ్ ఏరియా, బొంతపాడు రోడ్డు, సరోజిని కాటన్ జిన్నింగ్ మిల్ ఆనుకొని, గుంటూరు డి.నెం.1137, డి.నెం.19-16-241 వద్ద 825 చ॥గ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం అల్లూరి శంకరరావు గారి చట్టబద్ధ వారసులకు చెందినది. **హద్దులు : తూర్పు :** రోడ్డు, **పడమర :** ఎ. శంకరరావు, **దక్షిణం :** పి. సురేష్, **ఉత్తరం :** కె. సాంబశివరావు.
**ఐటమ్ నెం.10:** రంగారెడ్డి జిల్లా (సామ్రాట్ కోల్డ్ స్టోరేజ్ యూనిట్ మరియు శ్రీ గురుదేవ -III, హయత్ నగర్ నుండి మదర్ డెయిరీ టు కుంట్లూరు మెయిన్ రోడ్డు), కుంట్లూరు గ్రామ పంచాయితీ, హయత్ నగర్ రెవెన్యూ మండలం, కుంట్లూరు గ్రామం వద్ద ఎస్.నెం. 120, 121, 122, 124, 125, 126, 127, 138, 139, 140, 141, 142, 155, 156, 157 లోని ఫ్లాట్ నెం.87 (తూర్పు భాగం) & 87 (పడమర భాగం మరియు ఫ్లాట్ నెం.87ఎ (భాగం), లోని 437 చ॥గ॥లు (237+200 చ॥గ॥లు). నికర ఫ్లాట్ ఏరియా 418.81 చ॥గ॥ల (ఎల్ఆర్ఎస్ తర్వాత ప్రతిపాదిత రోడ్డు విస్తరణ కోసం 18.19 చ॥గ॥లు ప్రభావితమవుతాయి) విస్తీర్ణం గల స్థలం ఎ. శంకరరావు గారి చట్టబద్ధ వారసులకు చెందినది. **హద్దులు : తూర్పు :** ఫ్లాట్ నెం.86, **పడమర :** ఫ్లాట్ నెం.88 & 89, **దక్షిణం :** ఫ్లాట్ నెం.87/ఎ, **ఉత్తరం :** రోడ్డు.

(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద **26 జూన్ 2023**న జారీచేయబడినది).

(బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె. బంగార్రాజు)
రికవరీ ఆఫీసర్-II, డెట్స్ రికవరీ ట్రిబునల్, విశాఖపట్నం

## అర్హులందరికీ పథకాలు అందిస్తాం

### - ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

**పొన్నూరు, ఆగస్టు 2,ప్రభాతవార్త:** అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందించేందుకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య చెప్పారు. మండల పరిధిలోని నందూరు గ్రామంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కిలారి రోశయ్య గడప గడపకు వెళ్ళి ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి చేకూరిన లబ్ధిని వివరించారు. చిన్న చిన్న కారణాలతో అర్హులకు పథకాలు అందకుండా ఉండకూడదనే ఉద్దేశంతోనే కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన వాగ్దానం మేరకు



హామీలను చాలా వరకు నెరవేర్చారన్నారు. గత టిడిపి ప్రభుత్వం పథకాలను అర్హులకు ఇవ్వకుండా సంపన్న వర్గాలకు వర్తింపచేసి పేదలను మోసం చేసిందన్నారు. పేదలను టిడిపి ఓటు బ్యాంకుగా వాడుకొని వదిలేసిందన్నారు. జగన్మోహనరెడ్డి పేదల అభ్యున్నతికి నవరత్నాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. నవరత్నాల ద్వారా పేదలు నొలదొక్కుకో కలిగారన్నారు. రానున్న ఎన్నికల్లో కూడా ప్రజలంతా జగన్మోహనరెడ్డికి ఆశీస్సులు అందించి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఇన్‌చార్జి ఈఓపిఆర్డీ వి.జ్యోతి, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జి.రామకృష్ణ, మండల వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య, వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, నాయకులు దాసరి నారాయణరావు, వల్లూరు శ్రీనివాసశర్మ, సర్పంచి అక్కి నాగరాజు, ఎంపిటిసి నాగరాజు తదితరులున్నారు.

## రికార్డులు సక్రమంగా నిర్వహించాలి

**పొన్నూరు, ఆగస్టు 2,ప్రభాతవార్త:** విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని, విద్యార్థులకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని మండల విద్యాశాఖాధికారి-2 కె.శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. పట్టణంలోని శ్రీ రామా మునిసిపల్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆయన రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల హాజరు పరిశీలించారు. ఎఫ్ఎ-1 పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. పరీక్షలు అయిన పిమ్మట మూల్యాంకనం చేసి విద్యార్థుల ప్రగతి కార్డులను తయారు చేయాలని, విద్యార్థుల



గుణముల(మార్కులను)ను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారపదార్థాలను సక్రమంగా వండి రుచి, శుచిగా వడ్డించాలని ఆదేశించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లాజర్‌బాబు విద్యార్థులకు సంబందించిన రికార్డులను, ఇతర రికార్డులను ఎంఈఓకు చూపించారు.

## ఇంటింటి సర్వే వేగవంతం

**పొన్నూరు, ఆగస్టు 2,ప్రభాతవార్త:** పూర్తి పారదర్శకంగా ఓటర్ల జాబితా ఉండాలని పొన్నూరు నియోజకవర్గ ఓటు నమోదు అధికారి యడ్లపల్లి హరిహరనాథ్ ఆదేశాల మేరకు బిఎల్వోలు విస్తృతంగా ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. బిఎల్వోలు వారికి కేటాయించిన పోలింగ్ బూత్‌ల వారీగా ఇంటింటి సర్వేను నిర్వహిస్తున్నారు. మరణించినవారి వివరాలు, వివాహం అయి వెళ్ళి మహిళల వివరాలు, గ్రామంలో లేకుండా వలస వెళ్ళిన వారి వివరాలను నమోదు చేస్తున్నారు. ఒకే డోర్ నెంబర్‌లో 10మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉన్నట్లయితే అందుకు సంబంధించిన



వివరాలను కూడా నమోదు చేస్తున్నారు. ఓటర్ల జాబితాలో తప్పులు ఏవైనా ఉన్నట్లయితే వాటిని సరిచేసేందుకు అర్జీలను స్వీకరిస్తున్నారు. సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ వింజమూరి తిరుమల హారిక నేతృత్వంలో ఓటర్ల జాబితా ప్రక్షాళన కార్యక్రమం వేగవంతంగా సాగుతుంది. ఇటీవల జరిగిన పలు బిఎల్వోల సమావేశాల్లో హరిహరనాథ్ సూచనలు, సలహాలు చేశారు. పురోగతి సాధించిన బిఎల్వోలను కూడా సుతి మెత్తగా హెచ్చరించారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని, ఎన్నికల కమిషన్ ఓటర్ల జాబితా విషయంలో చాలా సీరియస్‌గా ఉందని, ఈ విషయాన్ని బిఎల్వోలు, సూపర్‌వైజర్లు గమనించి ఓటర్ల జాబితా తయారీపై శ్రద్ధ పెట్టాలని ఆదేశించిన విషయం విధితమే

## గ్రంథాలయాల నిర్వహణ సక్రమంగా ఉండాలి

### - రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు

**పొన్నూరు, ఆగస్టు 2,ప్రభాతవార్త:** పాఠకులకు ప్రశాంతవాతావరణం ఉండే విధంగా గ్రంథాలయాలను నిర్వహించాలని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు సూచించారు. మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 13జిల్లాల గ్రంథాలయ సంస్థలకు సంబంధించిన ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశంలో గ్రంథాలయాలకు సంబంధించిన ప్రతిపాదనలను ఆమోదించారు. ఈ



గ్రంథాలయ నిర్వహణకు అదనపు బడ్జెట్ కేటాయింపులకు కూడా కమిటి సభ్యులు ఆమోదం తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థల ఛైర్మన్లు నుంచి పలు అర్జీలను కూడా స్వీకరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి డిజిటల్ గ్రంథాలయ వ్యవస్థను తెచ్చారని, ప్రతి గ్రామంలో సాధ్యాసాధ్యాలను పరిశీలించి ఏర్పాటుకు కృషి చేయాలని సూచించారు. ఇప్పటికే పలు గ్రంథాలయాలకు నూతన పుస్తకాలు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. పాఠకులకు ఉపయోగపడే విధంగా పుస్తకాలను కొనుగోలు చేసినట్లు చెప్పారు. పాఠకులు, విద్యార్థులు విరివిగా గ్రంథాలయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో ఎపి గ్రంథాలయ పరిషత్ సంచాలకులు ఎం.ఆర్.ప్రసన్నకుమార్, పౌరగ్రంథాలయశాఖ ఉప సంచాలకులు షేక్ పీర్ అహ్మద్, సి.శ్రీనివాసరెడ్డి, కమిటి సభ్యులు రెడ్డి పద్మావతి, జీని మహేష్, వై.నరసింహారావు, సయ్యద్ అమీరుద్దీన్ పాల్గొన్నారు.

## యువత సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలి

### - జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్

**పొన్నూరు, ఆగస్టు 2,ప్రభాతవార్త:** యువత సామాజిక కార్యక్రమాల్లో పాల్గొని సమాజాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ సూచించినట్లు పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తిరుమలశెట్టి ఉమాశంకర్ చెప్పారు. బుధవారం సంస్థ ప్రతినిధులు మార్యదపూర్వకంగా జిల్లా ఎస్పీ



ఆరీఫ్‌ను కలిశారు. బ్లడ్ సంస్థను నడుపుతూ ఎంతో మందికి ప్రాణదాతలుగా ఉన్న గ్రూపు సభ్యులను కొనియాడారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలన్నారు. యువత చేసే సామాజిక కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఉమాశంకర్ వెంట కార్యదర్శి గుడివాడ పవన్, చిల్లా అనీల్ తదితరులున్నారు.

## పింగళి వెంకయ్యను ఆదర్శంగా తీసుకోవాలి

**పొన్నూరు, ఆగస్టు 2,ప్రభాతవార్త:** స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్యను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ప్రధానోపాధ్యాయు రాలు పి.రమణజ్యోతి సూచించారు. మండల పరిధిలోని వీరవనం ప్రాథమిక పాఠశాలలో బుధవారం పింగలి వెంకయ్య జయంతి వేడుకలను నిర్వహించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం



తీసుకురావడంలో ఎంతో మంది మహనీయులు ఉద్యమించారన్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవడంతోపాటు సామాజిక సేవలో కూడా పాల్గొనాలన్నారు. మహనీయులు సూచించిన మార్గంలో నడిచి లక్ష్యాలను చేరుకోవాలని కోరారు. ఉపాధ్యాయురాలు మారుతీదేవి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించాక మన దేశానికి ప్రత్యేకంగా ఒక పతాకాన్ని రూపొందించారన్నారు. జాతీయ పతాకాన్ని రూపొందించిన వ్యక్తి మన తెలుగువాడు కావడం సంతోషదాయమన్నారు. భారత జాతి స్వాతంత్ర్యం, సౌభాగ్యం, సంపద పతాకంలో ప్రతిబింబిచే విధంగా జాతీయ పతాకాన్ని రూపొందించిన ఘనత పింగళి వెంకయ్యకే దక్కుతుందన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

## మహిళా సంక్షేమమే వైసిపి ధ్యేయం

### -మహిళా సాధికారకతే సిఎం వైఎస్ జగన్ లక్ష్యం

**బాపట్ల ఆగస్టు1,ప్రభాతవార్త :** మహిళల సంక్షేమమే దే ్యయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహాన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని శాసన సభ్యులు కోనా రఘుపతి అన్నారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని స్పందన సమావేశపు మందిరంలో బుధవారం వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కార్యక్రమంలో బాగంగా గర్భిణీలకు



బాలింతలకు సంపూర్ణ పోషక ఆహారాన్ని పంపిణి చేశారు.ఈ సందర్భంగా కోనా మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళా సంక్షేమం కోసం సిఎం జగన్ అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. అర్హతే ప్రామాణికంగా పేదలందరికి సంక్షేమ పదకాలు అందిస్తున్నారన్నారు. మహిళా సాధికారకత కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో శిశు మరణాలు తగ్గించడానికి ,తల్లులు ఆరోగ్య కరమైన బిడ్డను ప్రసవించడానికి వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ పోతుల సునీత మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. సంక్షేమ పదకాలుఅన్ని మహిళల పేరుతో ఇస్తున్నారన్నారు. రాష్ట్రంలో పేద మద్య తరగతి మహిళలు అరోగ్యంగా ఉండాలని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారిన్ని అందిస్తున్నారన్నారు. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కార్యక్రమంలో బాగంగా 10 రకాల పౌష్టికాహారం గర్భిణీలు,బాలింతలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జెసి సిహెచ్ శ్రీధర్,జిల్లా రెవిన్యూ అధికారి కె.లక్ష్మిశివజ్యోతి,ఐసిడిఎస్‌ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉమాదేవి,జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి విజయమ్మ,ఫౌరసరఫరాల శాఖ డిఎస్‌వో విలియమ్స్ ,డిఎం శ్రీలక్ష్మి,ఐసిడిఎస సిడిపివోలు,కార్యకర్తలు,సూపర్‌వైజర్‌లు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నిస్తే భౌతిక దాడులా....

### -వైసిపి ప్రభుత్వంలో సామాన్యులకు రక్షణ కరువైంది

**బాపట్ల ఆగస్టు2,ప్రభాతవార్త :** వైసిపి చేస్తున్న తప్పులను ,అరాచకాలను ఎత్తి చూపితే, ప్రశ్నిస్తే భౌతిక దాడులకు పాల్పడ తారా... మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేక అటవిక సమాజంలో ఉన్నామా అర్ధంకా వడం లేదని నియోజకవర్గ



తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ వైసిపి నాయకులను ప్రశ్నించారు.స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ తప్పులను ఎత్తి చూపుతూ వారి సమస్యలను విన్నవించుకుంటే కోనా రఘుపతి అనుచరులు భౌతిక దాడులకు దిగుతూ బాధితులను బెదిరిస్తున్నారన్నారు.వైసిపి ప్రభుత్వంలో సామాన్యులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. మున్సిపాలిటి పైపు లీకెజీ అవుతుందని అని చూపిన పూజారి దుర్గాప్రసాద్‌ను వైసిపి నాయకులు దాడులు చేయడమేకాకుండా భౌతిక దాడులకు పాల్పడి చంపేస్తామని బెదిరించడం దారుణమన్నారు. గతంలో తనపై కూడా సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టడంతో పోలీస్‌శాఖకు పిర్యాదు చేశామన్నారు.రాష్ట్ర బ్రాహ్మణ సాధికార కమిటిచైర్మన్ కె.బుచ్చిబాబు మాట్లాడుతూ ప్రజాసమస్యలను పరిష్కరించే ధైర్యం లేక భౌతిక దాడులకు పాల్పడుతున్నారన్నారు. శాసన సభ్యులు కోనా రఘుపతి బ్రాహ్మణ కులానికి చెంది ఉండి కూడా మరోక బ్రాహ్మణకులానికి చెందిన వారిపై వైసిపి నాయకులు దాడి చేయడాన్ని మీరు ప్రోత్సహిస్తున్నారా అని ప్రశ్నించారు.అనంతరం ఎస్పీ కార్యాలయంలో అదనపు ఎస్పీ పి.మహేష్‌కు పిర్యాదునుఅందించారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు జి.శ్రీనివాసరావు,తానికొండ దాయాబాబు,బండారు వంశీకృష్ణ,ఫరీద్‌మస్తాన్,కొల్లూరి వెంకట్రావు,మందపాటి అంద్రేయ,బూర్తే రామసుబ్బారావు,సూరగాని శేఖర్,షాకా,గోవిందు,మస్తాన్‌వలి,సోములప్రసాద్,తాతా చిన్నబాబు,తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ సంపూర్ణ పోషక కార్యక్రమాన్ని గర్భిణీలు సద్వినీయోగం చేసుకోవాలి

**బాపట్లరూరల్,ఆగస్టు2,ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కార్యకర్తలు తమ విధులను అంకిత భావంతో నిర్వహించి సమాజానికి మార్గదర్శకులుగా ఉండాలని ఎంపిపి చిన్నపోతుల హరిబాబు అన్నారు.మండల పరిదిలోని వృక్షనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం



వైఎస్ఆర్ సంపూర్ణ పోషక అహార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిదిగా పాల్గొన్న ఎంపిపి హరిబాబు మాట్లాడుతూ .ప్రభుత్వం అందించే పోషక పదార్ధాలను చిన్నారులకు,గర్భిణీలు,బాలింతలకు పూర్తి స్థాయిలో అందించాలన్నారు. అనంతరం గర్భిణీలకు వైఎస్ ఆర్‌సంపూర్ణ పోషణ ఆహారాన్ని పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యాతం సౌజన్య,అంగన్‌వాడీ సూపర్‌వైజర్ బి.జ్యోతి,,కార్యకర్త శేషుకుమారి,కార్యకర్తలు,గర్భిణీలు,తదితరులు పాల్గొన్నారు.

## ఎపి ఓఎస్ఎస్ లో అడ్మిషన్‌ల సంఖ్యను పెంచాలి

**బాపట్ల ఆగస్టు2,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ 2023-24 విద్యా సంవత్సరానికి జిల్లాలో ఆడ్మిషన్‌ల సంఖ్యను ఎ1 కో ఆర్డినేటర్‌లు పెంచాలని ఎపి ఓఎస్ఎస్



జిల్లా కో ఆర్డినేటర్ బి.శ్రీనివాసరెడ్డి తెలిపారు.స్థానిక ఎబిఎం ఉన్నత పాఠశాల్లో బుధవారం జిల్లా విద్యాశాఖాధికారి రామారావు అధ్వర్యంలో ఎ1 కో ఆర్డినేటర్‌లకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎపి ఒఎస్ జిల్లా కో ఆర్డినేటర్ బి.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా చదువు మద్యలో నిలుపుదల చేసిన వారికి ఎపి ఓఎస్ ద్వారా తిరిగి చదువుకోనే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. 14 సంవత్సరాలు వయస్సు దాటిన వారికి 10వ తరగతి .15 సంవత్సరాలుపై బడిన వారికి ఇంటర్ చదువుకునే అవకాశం ఎపి ఓఎస్ఎస్ ద్వారా పొందవచ్చునన్నారు.ఈ అవకాశాన్ని చదువు మద్యలో అపివేసిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఎంఈవోలు నిరంజన్,ప్రసాద్‌లు మాట్లాడుతూ ఎపి ఓ ఎస్ఎస్ యెక్క ఉద్ధేశ్యం,ప్రయోజనాల గురించి క్లుప్తంగా వివరించారు.అనంతరం కో ఆర్డినేటర్‌తో కలిసి ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్‌లు,సిబ్బ ంది తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహార లోపంతో ఎవరూ బాధపడకూడదు

**పొన్నూరు, ఆగస్టు 2,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వం మాతా శిశు మరణాలు తగ్గించేందుకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని అందజేస్తుందని, అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి భవనం పద్మలీల కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం పౌష్టికాహార కిట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎంపిపి పద్మలీల మాట్లాడుతూ పౌష్టికాహార లోపంతో ఎవరూ బాధపడకూడదన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. అందుకే అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేసి అర్హులందరికి సేవలను అందిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమన్నారు. ఈ సందర్భంగా పలువురు గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, పలువురు చిన్నారులకు అన్నప్రాసనలు నిర్వహించారు. మహిళలకు సారె పంపిణీ చేశారు. సిడిపిఓ ఎస్.వెంకటరమణ మాట్లాడుతూ పుట్టగానే గంటలోపు ముర్రుపాలు తాపించాలని సూచించారు. మొదటి ఆరు నెలల వరకు తల్లిపాలు బిడ్డకు తాపించడం ద్వారా బిడ్డలో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తద్వారా రోగాల బారి నుంచి కాపాడవచ్చన్నారు. గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. గర్భవతులు మానసికంగా ప్రశాంతంగా ఉండాలని కోరారు. 30మంది గర్భిణీస్త్రీలకు పౌష్టికాహార కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ శ్రీనివాసరావు, మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరెడ్డి అంగన్‌వాడీలు, తదితరులు పాల్గొన్నారు.

## సేవ్ మణిపూర్ నినాదంతో ఫాస్టర్స్ నిరసన ర్యాలీ

**తెనాలి, ఆగస్టు 2, ప్రభాత వార్త :** మణిపూర్‌లో కొనసాగుతున్న మారణ హోమాన్ని నిరశిస్తూ పట్టణంలో ఫాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం మహాశాంతి ర్యాలీ నిర్వహించారు. స్థానిక చెంచుపేటలోని ఉమేష్ చంద్ర విగ్రహం సెంటర్ నుండి ఫాస్టర్ ఐక్య అసోసియేషన్ ఆధ్వర్యంలో మణిపూర్‌లో క్రైస్తవులపై జరుగుతున్న హింసలకు, హత్యలకు, అత్యాచారాలకు నిరసనగా నినాదాలు చేస్తూ ప్రారంభమైన ర్యాలీ పాత బస్టాండ్ సెంటర్, వహబ్‌చౌక్, స్వరాజ్




సెంటర్, టౌన్ చర్చి సెంటర్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు వివిధ ప్రాంతాల ఫాస్టర్లు వేలాదిగా పాల్గొని మణిపూర్ మారణఖాండను నిరశిస్తూ నినాదాలు చేశారు. సేవ్ మణిపూర్ అంటూ ప్లే కార్డులు పట్టుకుని సబ్ కలెక్టర్‌కు వినతిప్రతాన్ని అందజేశారు. అనంతరం శివాజీచౌక్‌కు చేరుకున్న ఫాస్టర్ల నిరసన ర్యాలీలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ గాంధీచౌక్ వరకు శాంతి ర్యాలీలో పాల్గొన్నారు. ఆ సెంటర్‌లో ఫాస్టర్లు ఎమ్మెల్యే శివకుమార్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. రజక చెరువు సెంటర్‌తో ర్యాలీ ముగిసింది. ఈ ర్యాలీలో ఫాస్టర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ బిషప్ పినపాటి జాన్‌పాల్, కె.సుధీర్‌కుమార్, పి.పరంజ్యోతి, రెవరెండ్ ఇమ్మానియేలు దాసు, రెవరెండ్ ఎ.భానుప్రసాద్, పి.ఐజక్, సర్వోన్నతరావు, పి.డేవిడ్, కె.అబ్రహం, ఏసురత్నం, లూదర్‌బాబు, జె.ప్రభుదాసు, సి.హెచ్.జాన్‌వరప్రసాద్, విక్టర్‌పాల్, జాషువా విజ్ఞాన సమితి న్యూటన్, ఆర్‌సిఎం చర్చి ఫాదర్, జెఎంజె స్కూల్ విద్యార్ధినులు, సెయింట్‌జాన్స్ స్కూల్ ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా ముస్లిం సోదరులు కూడా ర్యాలీ సంఘీభావం తెలిపారు.

## చంద్రన్న మినీ మ్యానిపెస్టో అంశాలు భవిష్యత్‌కు గ్యారెంటీ ఇచ్చే అంశాలు

### మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

**తెనాలి, ఆగస్టు 2, ప్రభాత వార్త :** ఒక్క అవకాశం అంటూ ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలకులందరూ అనుసరించేది దోపిడి బాటేనని అందులో ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే అనే వ్యత్యాసం లేదని, ఈ ప్రభుత్వం ద్వారా అన్ని సామాజిక వర్గాలు నానా అవస్థలు పడుతున్నాయని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. స్థానిక 9వ వార్డులో భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం



వరుసగా మూడు రోజులు నిర్వహించిన క్రమంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాల్గొని చంద్రన్న మినీ మ్యానిఫెస్టో ద్వారా ప్రజలకు వనగూరే ప్రయోజనాలను వివరించారు. అదే విధంగా వైఎస్ జగన్మోహనరెడ్డి పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. సంక్షేమం పేరుతో ప్రజలను సంక్షోభం బాట పట్టించారని ప్రశ్నించే వారిపై కేసులు పెట్టడం, దాడులు చేయడం పాలకులకు పరిపాటిగా మారిందని ఆరోపించారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఆ మార్పు తెలుగుదేశం ప్రభుత్వం ద్వారానే సాధ్యమని అన్నారు. జాతీయ నాయకులు నారా లోకేష్ యువగళం పాదయాత్ర ద్వారా ప్రజలు తమ ఆకాంక్షలు నెరవేర్చే నాయకుడిగా లోకేష్‌బాబును ప్రతిచోట ఆహ్వానం పలుకుతున్నారని ఈ మార్పును తట్టుకోలేకే అధికార పక్షం నాయకులు దాడులకు తెగబడుతున్నారని ఆలపాటి ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ పెండ్యాల వెంకట్రావు, పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, పార్టీలోని వివిధ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిత్యాన్నదాన ట్రస్టుకు రూ.50వేలు వితరణ

**తెనాలి, ఆగస్టు 2, ప్రభాత వార్త :** శ్రీలక్ష్మి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో నిర్వహించే శ్రీశ్రీనివాస నిత్య అన్నదాన పథకానికి పూండ్ల గ్రామస్తులు లోకం పుణ్యవతి సోదరుడు స్వర్గీయ అంకత సూర్యప్రకాశరావు పేరిట ఆయన



సతీమణి కాళికాంబ అన్నదాన ట్రస్టుకు రూ.50వేలు విరాళంను ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారికి ఎం.తిమ్మానాయుడుకు బుధవారం ఆయన కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా దాతల సేవలను తిమ్మానాయుడు ప్రశంశించారు.

## అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా నేరుగా ఇంటికే టేక్ హోమ్ రేషన్

### ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

**తెనాలి, ఆగస్టు 2, ప్రభాత వార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గర్భవతులు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకం ద్వారా పౌష్టికాహారాన్ని నేరుగా వారి ఇళ్ళకే రేషన్ అందించే దిశగా చర్యలు తీసుకోవడం ముదావహమని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. స్దానిక ఎన్జీవో కళ్యాణ మండపంలో బుధవారం వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకంలో భాగంగా టేక్ హోమ్ రేషన్ పంపిణీ కార్యక్రమ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే శివకుమార్ ముఖ్య



అతిథిగా పాల్గొని బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు రేషన్ కిట్లను అందజేశారు. సిడిపిఓ ఎం.సునీత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ మహిళ గర్భం ధరించిన నాటి నుండి సంపూర్ణ పోషణ తల్లులకు, పిల్లలకు అందాలన్న ఆశయంతోనే వారి సౌకర్యార్థం ఇంటికే పోషకాహారం ప్రతి నెలా ఎలాంటి అవినీతి లేకుండా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని ఇది ఒశుభపరిణామం అన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్ మాట్లాడుతూ గర్భవతిగా ఉన్నపుడు సరైన పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్య వంతంగా బిడ్డకు జన్మనిస్తారని, ఆ ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఎంపిపి చెన్నుబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ సచివాలయ వాలంటరీ ఫ్యామిలీ ఫిజిషన్ విధానం ఏర్పాటు చేసి ట్రోల్‌ఫ్రీ నెంబర్ల ద్వారా అన్ని సర్వీసులు ప్రజల చెంతకు తీసుకుని రావడం గొప్ప విషయమన్నారు. ప్రాజెక్టు అధికారి ఎం.సునీత మాట్లాడుతూ ఇంటికిచ్చే పోషకాహారం కుటుంబ సభ్యులకు పంచకుండా ఎవరి అవసరానికి అయితే పౌష్టికాహారం ఇచ్చామో వారే దానిని స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్లు మాలేపాటి హరిప్రసాద్, అత్తోట నాగవేణి, కౌన్సిలర్లు తాడిబోయిన రామయ్య, కె.సౌజన్య, కె.రాధిక, కె.వెంకటలక్ష్మి, హిమబిందు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలన అందిస్తున్న జగన్మోహన్‌రెడ్డికి మరలా పట్టంకట్టాలి

### ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

**కొల్లిపర,అగష్టు 2 ప్రభాతవార్త:** ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందిస్తూ..సుపరిపాలన అంది స్తున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డికి మరలా ప్రజలు తిరిగి పట్టంకట్టాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రం కొల్లిపర సచివాలయం..3 పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం



కార్యక్రమం జరిగింది.స్థానిక నేతలతో కలసి శివకుమార్ ఇంటింటికీ వెళ్ళి ప్రజలకు గత నాలుగేళ్ళలో చేసిన అభివృద్ధిని..ప్రభుత్వ పథకాల అమలు తీరును వివరించారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ పార్టీలకతీతంగా అందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని,వలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు.కార్యక్రమాలలో సర్పంచ్ పిల్లి రాధిక గంగాధర్,తహశీల్దార్ నాంచారయ్య,ఎంపిడిఓ చంద్రమోహన్,ఉప సర్పంచ్ అవుతు కృష్ణారెడ్డి,మండల ఉపాధ్యక్షుడు అద్దంకి బోసుబాబు,తెనాలి మార్కెట్ యార్డు డైరెక్టర్ భట్టిప్రోలు వెంకటలక్ష్మి శ్రీనివాస్,ఎంపీటీసీలు శ్రీలత,చిలువూరు ఝాన్సి,వైసీపీ కన్వీనర్ ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి,కొల్లిపర గ్రామపార్టీ అధ్యక్షుడు భీమవరపు శివకోటిరెడ్డి,నాయకులు భీమవరపు సంజీవరెడ్డి,కళ్ళం వీరారెడ్డి,అడపా నారాయణరెడ్డి,అన్నవరపు రమేష్,జొన్నల శివారెడ్డి,నెర్ల కుటుంబరెడ్డి,బొమ్మారెడ్డి ప్రభాకరరెడ్డి,తూములూరు ఉప సర్పంచ్ మర్రెడ్డి బ్రహ్మారెడ్డి,అద్దంకి వేణుగోపాల్,గుడ్‌విల్ కృష్ణారెడ్డి,అవుతు నగేష్‌రెడ్డి వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీకి ఏర్పాట్లను పరిశీలించిన జేసి



**నరసరావుపేట ఆగస్టు 2 ప్రభాతవార్త :** ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ ఏర్పాట్లను జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ బుధవారం పరిశీలించారు. ఆయన వెంట ఆర్డీవో ఎం.శేషిరెడ్డి, కలెక్టరేట్ ఏవో అనీల్‌కుమార్, కమిషనర్ రామ్మోహన్‌రావు తదితరులు ఉన్నారు. ఎస్‌ఎస్‌ఎన్ కళాశాల బాలుర వసతి గృహంలో జరుగుతున్న ఏర్పాట్లను జేసి పరిశీలించారు. ఏర్పాట్లు చేస్తున్న వారికి పలు సూచనలు చేశారు. దేశ పరిరక్షణ కొరకు జరుగుతున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ కోసం వస్తున్న అభ్యర్థులకు వసతుల కల్పనలో ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.

## ఆగస్టు 20న ఏపియుడబ్ల్యూజే అసోసియేషన్ మహాసభ



**నరసరావుపేట ఆగస్టు 2 ప్రభాతవార్త :** ఆగస్టు 20న ఏపియుడబ్ల్యూజే అసోసియేషన్ మహాసభను జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో నిర్వహిస్తున్నట్లు నాయకులు ప్రకటించారు. బుధవారం స్థానిక పల్నాడు రోడ్డులో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఐ.వి.సుబ్బారావు, చందు జనార్ధన్‌తో పాటు ఎలక్ట్రానిక్ మీడియా నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పల్నాడు జిల్లా మొదటి యూనియన్ మహాసభను ఆగస్టులో నిర్వహించేందుకు నాయకులు నిర్ణయం తీసుకున్నారు. మహాసభకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి పెద్ద సంఖ్యలో పాత్రికేయ ప్రతినిధులు హాజరౌతారన్నారు. అదే విధంగా ఎం.పి, ఎమ్మెల్యేలతో పాటు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ప్రతిపక్ష పార్టీ నాయకులు, కలెక్టర్, ఎస్పీ తదితర ఉన్నతాధికారులు హాజరౌతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భక్తవత్సలం, శివ, మురళి, స్థానిక నాయకులు నాగరాజు, ఎన్.జగన్‌మోహన్‌రెడ్డి, మస్తాన్‌వలి, భువన పాల్గొన్నారు.

## చిన్నారి కుటుంబానికి డాక్టర్ అరవింద్‌బాబు పరామర్శ



**రొంపిచర్ల, ఆగస్టు 2 ప్రభాతవార్త :** మండలంలోని అన్నవరం గ్రామంలో సంపులో పడి మృతిచెందిన చిన్నారి కుటుంబాన్ని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు బుధవారం పరామర్శించారు. ఆయన వెంట టిడిపి నాయకులు కొల్లి బ్రహ్మయ్య తదితరులు ఉన్నారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల వద్ద ఉన్న గుంటలో పడి చిన్నారి మృతిచెందడం బాధాకరమని డాక్టర్ అరవింద్‌బాబు అన్నారు. చిన్నారి మృతిపట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ధైర్యం వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వారి వెంట ఉన్నారు.

## మండల విస్తరణాధికారులతో సమావేశం



**నరసరావుపేట, ఆగస్టు 2 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలో విధులు నిర్వహిస్తున్న మండల విస్తరణాధికారులతో గ్రామీణ అభివృద్ధి, పంచాయితీరాజ్ కమిషనర్ సూర్యకుమారి బుధవారం సమావేశం నిర్వహించారు. సమావేశానికి జిల్లా గ్రామ పంచాయితీ అధికారి భాస్కరరెడ్డి, జిల్లా పరిషత్ సిఈఓ మోహన్‌రావు, నరసరావుపేట డివిజనల్ పంచాయితీ అధికారి డాక్టర్ పుట్టా రమణయ్య, జిల్లాలోని 28 మంది విస్తరణాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ సూర్యకుమారి మాట్లాడుతూ పంచాయితీ పరిపాలన అంశాలపై సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు మంచి సేవలు అందించాలని ఈ సందర్భంగా పంచాయితీరాజ్ కమిషనర్ సూర్యకుమారి అధికారులకు సూచించారు.

## గ్రంథాలయంలో పింగళి వెంకయ్య జయంతి



**నరసరావుపేట, ఆగస్టు 2 ప్రభాతవార్త :** స్థానిక శాఖా గ్రంథాలయంలో పింగళి వెంకయ్య జయంతి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు స్వర్ణ చిన్నరామిరెడ్డి, ఈవూరి వెంకటరెడ్డి, ఏసుబాబు, సునీల, డాక్టర్ మడకా సత్యనారాయణ తదితరులు పాల్గొని పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ జెండాకు రూపశిల్పి ఆయన అని తెలిపారు. మహాత్మాగాంధీ సూచనతో త్రివర్ణ పతాకంగా రూపొందించారని, నెహ్రూ సూచనతో అశోక చక్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. 1947కు పూర్తి స్థాయిలో జాతీయ పతాకం రూపొందిందన్నారు. మాచర్ల ప్రాంతంలో ఉన్న వారికి ఆయన కుటుంబంతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బందితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## సంపులో పడి బాలుని మృతి



**రొంపిచర్ల, ఆగస్టు 2 ప్రభాతవార్త :** నీరు నిల్వ చేసే సంపులో పడి బాలుడు మృతిచెందిన సంఘటన మండలంలోని అన్నవరం గ్రామంలో బుధవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన షేక్.సుభాని (4) ప్రతి రోజు అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్తాడు. బుధవారం రోజు అంగన్‌వాడీ కేంద్రానికి కాకుండా గ్రామంలోని ఎస్.సి.కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు వెళ్ళేందుకు బయల్దేరాడు. స్కూల్‌కు వెళ్తుండగా స్కూల్ సమీపంలో నీరు నిల్వ చేసే సంపు వద్దకు రాగానే అక్కడకు వెళ్ళి లోపలికి తొంగి చూస్తుండగా కాలుజారి దానిలో పడిపోయాడు. నీటిలో ఊపిరాడకపోవడంతో సుభాని మృతిచెందాడు. రెండు గంటల తర్వాత తమ కుమారుడు స్కూల్ నుండి ఇంటికి రాలేదని తల్లిదండ్రులు వెతుకుతుండగా సంపులో సుభాని మృతిచెంది కనిపించాడు. తల్లిదండ్రులు సుభాని, ఖాజాబితో పాటు సోదరులు ఇరువురు ఈ సంఘటనతో నిర్ఘాంతపోయారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## నేడు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభం

**చిలకలూరిపేట, ఆగస్టు2, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సహకారంతో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజినిగారి కృషితో చిలకలూరిపేటలో అత్యాధునికంగా నిర్మించిన ఏరియా ఆసుపత్రి భవనాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని గురువారం ప్రారంభించనున్నట్లు వైసిపి నాయకులు విడదల గోపి, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్య క్రమంలో రాష్ట్ర మంత్రులు కారుమూరి నాగేశ్వరరావు, అంబటి రాంబాబు, శాసనమండలి సభ్యులు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, జంగా కృష్ణమూర్తి, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, జడ్పి చైర్మన్ కత్తెర హెన్రీక్రిష్టినా, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు, ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎంఎల్‌సిలు కె ఎస్ లక్ష్మణరావు, టి కల్పలతారెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి ఎంటి కృష్ణబాబు, ఎపిఎంఎస్‌ఐడిసి ఎండి మురళీధర్‌రెడ్డి, కలెక్టర్ లోతేటి శివశంకర్, వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించిన ముఖ్య అధికారులు పాల్గొంటారని వారు తెలిపారు. కావున నియోజకవర్గ పరిధిలోని ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా వారు కోరారు. ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట రాజేంద్ర ప్రసాద్, వైసిపి పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, సొసైటీ మాజీ అధ్యక్షుడు తోట బ్రహ్మ స్వాములు, శివమణి, గుంజి వీరాంజనేయులు, ఊస రమేష్, మోషే, సాపా సైదావలి, స్టాండర్డ్ టైర్స్ రఫీ, నజీర్ కోయలమూడి సాంబయ్య, బండ శ్రీను తదితర నాయకులు పాల్గొన్నారు.

## 26వ వార్డులో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ20వేలు ఆర్థిక సహాయం

చిలకలూరిపేట, ఆగస్టు2, ప్రభాతవార్త: ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని 26వ వార్డుకు చెందిన పుష్పాల శివన్నారాయణ, అన్నపురెడ్డి ఆదెమ్మలు అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు వారిద్దరిని పరామర్శించడం జరిగింది. కాగా ఆ రెండు కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రూ10వేల వంతున బుధవారం పార్టీ నాయకుల చేతులమీదుగా ఆర్థిక సహాయాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ నజీరున్నీసాబేగం, వార్డు టిడిపి నాయకులు మస్తాన్‌వలి, బొబ్బిలి ప్రసాద్, అన్నపురెడ్డి లక్ష్మి, మీరావలి, శివయ్య, రాఘవులు, ఆహ్మద్, ఎస్‌కె ఆయేషా, నాగరాజు, టి ప్రసాద్, రమేష్, నాగార్జున, వాసు, కె రమేష్, కె వెంకటేష్, దాసు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## వైసిపి పాలనలో ఏ వర్గం వారు సంతోషంగా లేరు

: మాజీమంత్రి ప్రత్తిపాటి



**చిలకలూరిపేట, ఆగస్టు2, ప్రభాతవార్త:** యువగళమే ప్రజా ఉప్పెనలా మారి వైసిపి ప్రభుత్వాన్ని అంతమొందిస్తుందని, త్వరలోనే తాడేపల్లి ప్యాలెస్‌కు తాళాలు పడగాయని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. 2వరోజు వినుకొండలో యువగళం పాదయాత్ర సందర్భంగా ప్రచార రథంపై ప్రజలను ఉదేశించి ప్రత్తిపాటి మాట్లాడుతూ ఒక్క అవకాశం అంటూ గత ఎన్నికలలో అన్ని వర్గాల ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకున్న జగన్ ముఖ్యమంత్రి కాగానే మోసం చేశారని ప్రతి పాటి మండిపడ్డారు. రెండు చేతులతో ఓట్లువేసి గెలిపించి ఏరికోరి తెచ్చుకున్న జగన్ ఏలుబడిలో ఉద్యోగులకు శోకమే మిగిలిందని ప్రత్తిపాటి తెలిపారు. రాత్రింబవళ్లు కాపలాకాసే పోలీసులను వదలకుండా జగన్ మోసం చేశారని ప్రత్తిపాటి తెలిపారు. పోలీస్ సిబ్బంది అలవెన్స్‌లలో కోత విధించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ అని, అలవెన్స్‌లలో కోత విధిస్తు జీవొ నెంబర్ 79 జారీచేయడం దుర్మార్గమని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. సిఎం వద్ద భద్రతా విభాగంలో పనిచేస్తున్న సిబ్బందికి కూడా కోత పెట్టటం దారుణమని అన్నారు. పోలీసుల సోమ్మును జగన్ ప్రభుత్వం దోచుకుందని, గతంలోకూడా పోలీసులు దాచుకున్న రూ800 కోట్ల పిఎఫ్‌ను మళ్లించారని ప్రత్తిపాటి విమర్శించారు. పోలీసులు వారాంతపు సెలవుల విధానాన్ని రద్దుచేశారని, ఏడాదికి 6500 వంతున పోలీసు ఉద్యోగాలను భర్తీ చేస్తామని వారిని మోసం చేశారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్‌చేస్తున్న మోసంపై పోలీస్ అసోసియేషన్ ప్రతినిధులు ఎందుకు మాట్లాడటం లేదని, ఇవన్నీ పోలీసులను మోసం చేయడం కాదా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. పోలీసుల సొమ్మును వైసిపి సర్కార్ దోచుకుంటుంటే దాని గురించి మాట్లాడరని, టిడిపి వాళ్లపై మాత్రం విరుచుకుపడతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్యానుకు ఓటేసిన వారుకూడా పశ్చాత్తాప పడుతున్నారని, వారే నేడు లోకేష్‌ను బ్రహ్మరథం పడుతున్నారని ప్రత్తిపాటి వివరించారు. యువగళం ప్రజాగళం అయిందని, అడుగడుగునా ప్రజలు లోకేష్‌కు బ్రహ్మరథం పడుతున్నారని ప్రత్తిపాటి తెలిపారు. అరాచక పాలన అంతం కావాలని ప్రజలంతా యువగళానికి అఖండ స్వాగతం పలుకుతున్నారని పేర్కొన్నారు. ఒక దుర్మార్గుడు, అవినీతిపరుడు అధికారంలోకి వస్తే ఏలా ఉంటుందో రాష్ట్ర ప్రజలందరికి అనుభవంలోకి వచ్చిందని ప్రత్తిపాటి తెలిపారు. అందుకే జగన్‌ను మరోసారి గెలిపించకూడదని ప్రజలంతా కృతనిశ్చయంతో ఉన్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

## ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 59వ రోజు పేదలకు ఉచిత భోజనం



**చిలకలూరిపేటటౌన్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని పేదలకు, కార్మికులకు, యాచకులకు నిత్యాన్నదాన కార్యక్రమాన్ని గత 59 రోజులుగా 2 అన్నమొబైల్ క్యాంటిన్ల ద్వారా అందచేస్తున్నారు. మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో 59వ రోజు గడియారస్థంభం సెంటర్, నరసరావుపేట సెంటర్‌ల వద్ద మొబైల్ క్యాంటిన్లద్వారా బుధవారం 910మందికి భోజనవసతి కల్పించారు. ఈ క్యాంటిన్ల నిర్వాహణలో టిడిపి నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా వచ్చి తమ సేవలు అందిస్తున్నారు. సోమవారం ఈ క్యాంటిన్ల వద్ద టిడిపి నాయకులు జవ్వాజి బుచ్చిబాబు, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, ఉదయ్‌శంకర్‌సింగ్ తదితరులు తమ సేవలు అందించారు.

## పాదయాత్రలో నారా లోకేష్‌ను కలిసి సంఘీభావం తెలిపిన టిడిపి న్యాయవాదులు



**చిలకలూరిపేట, ఆగస్టు2, ప్రభాతవార్త:** వినుకొండ నియోజకవర్గంలో టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌బాబు ఆధ్వర్యంలో జరుగుతున్న పాదయాత్రకు చిలకలూరిపేట నియోజకవర్గం నుండి బుధవారం తరలివెళ్లిన టిడిపి న్యాయవాదులు నారా లోకేషను కలిసి పాదయాత్రకు సంఘీభావం తెలియచేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు తూబాటి పూర్ణచంద్రరావు, ఈవూరి బ్రహ్మానందం, పుల్లగూర జాను, సయ్యద్ వహాబ్, బోయిడి కోటేశ్వరరావు, యల్లమంద శ్రీనివాసరావు, సాపా ఆదినారాయణ, గంజినబోయిన శివరామకృష్ణ, గుంటు హరిబాబు, మండవ వెంకట్రావు, బొప్పూడి మస్తానయ్య తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల



**చిలకలూరిపేట, ఆగస్టు2, ప్రభాతవార్త:** ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని కెజె ఆసుపత్రి ఆవరణలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. బుధవారం క్లబ్ అధ్యక్షురాలు మారెళ్ల ఇందిర అధ్యక్షతన ఆసుపత్రిలో జరిగిన కార్య క్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ కందిమళ్ల జయమ్మ పాల్గొని తల్లిపాల విశిష్టతను గురించి బాలింతలకు వివరించారు. అనంతరం క్లబ్ సభ్యురాలు నాగరాజకుమారి ఆర్థిక సహకారంతో 30 మంది బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించారు. అదేవిధంగా పట్టణంలోని ప్రగతి నర్సింగ్ హోంలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ కొల్లా అమర్ మాట్లాడుతూ తల్లిపాల విశిష్టతను బాలింతలకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో 30 మంది బాలింతలకు క్లబ్ సభ్యురాలు జాష్టి ప్రమీల ఆర్థిక సహకారంతో ఆసుపత్రిలో ఉన్న బాలింతలకు పౌష్టికాహారాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ సెక్రటరి రాయని హరిత, కరణం విజయలక్ష్మి, గట్టు సరోజని, దండా రమాదేవి ప్రగతి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణపోషణ కిట్లు అందచేత



**చిలకలూరిపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వైఎస్ఆర్ సంపూర్ణపోషణ టేక్ హోం రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమీషనర్ సిహెచ్ గోవిందరావు, వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావులు పాల్గొని గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పోషకాహార కిట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్ వైజర్ డి విజయ కుమారి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాపై సమీక్ష

**చిలకలూరిపేట, ఆగస్టు2, ప్రభాతవార్త:** చిలకలూరిపేట అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో గుర్తింపు పొందిన రాజకీయపార్టీ ప్రతినిధులతో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం ఓటర్ నమోదు ప్రత్యేక అధికారి జి వసంతబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజా ప్రతినిధులతో మాట్లాడుతూ జులై21వ తేదీనుండి నియోజకవర్గ పరిధిలో 3 మండలాలలో, పట్టణంలో డోర్‌టు డోర్ సర్వే సంబంధించి బూత్‌స్థాయి అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల జాబితాపై వెరిఫికేషన్ చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి ఓటర్ల జాబితాను తయారుచేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులు, అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, చిలకలూరిపేట తహసిల్దార్, జి సుజాత, నాదెండ్ల, యడ్లపాడు తహసిల్దార్‌లు, ఎవిరమణ, నాగమల్లేశ్వరరావు, 3 మండలాల డిప్యూటి తహసిల్దార్‌లు, టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భిణీ, బాలింతలకు సంపూర్ణ పోషణ అందించడమే తమ ధ్యేయం

వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్రామిరెడ్డి



**కారంపూడి, ఆగస్టు 2 ప్రభాతవార్త:** గర్భిణీలు, బాలింతలకు సంపూర్ణ పోషణ అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన కారంపూడిలోని సచివాలయం-2లో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యాన గర్భిణీలు, బాలింతలకు వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ టేక్ హోం కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇప్పటి వరకు గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందించే వారని, అలాంటి అవసరం లేకుండా నేరుగా వారి ఇళ్లకే వెళ్లి పౌష్టికాహారం అందించే మంచి సౌకర్యాన్ని వైసీపీ ప్రభుత్వం కల్పించిందన్నారు. గర్భిణీలు, బాలింతలకు మెరుగైన సేవలందించాలనే లక్ష్యంతో ఈనిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, షేక్ అక్బర్ జానీబాషా, బొమ్మిన అల్లయ్య, అంతరగడ్డ ఏసోబు, ఆశం భాస్కరరెడ్డి, సర్పంచ్ ప్రమీలా తేజానాయక్, తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్, వీఆర్వో కృష్ణ ప్రసాద్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అనంతలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## మణిపూర్ హింస కారకులపై తక్షణ చర్యలు తీసుకోవాలి

**కారంపూడి, ఆగస్టు 2 ప్రభాతవార్త:** మణిపూర్ హింసకు కారకులైన వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని మండల పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యాన బుధవారం మండల కేంద్రమైన కారంపూడిలో ర్యాలీ నిర్వహించారు. జడ్పీ హైస్కూల్ వద్ద నుంచి నాగులేరు బ్రిడ్జి వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్లు మాట్లాడుతూ మణిపూర్‌లో జరిగిన హింస చాలా ఘోరమైందని, ఇప్పటి వరకు నిందితులపై చర్యలు తీసుకోకపోవడంలో ఆ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కారకులను వెంటనే గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాచర్ల ప్రకాష్‌బాబు, ఎండూరి రవికుమార్, పాలెపోగు బిక్షమయ్య, ఆర్ వెంగళయ్య, కొమ్ము యాకోబు, జోసఫ్, సుదర్శనరావు తదితరులు పాల్గొన్నారు.

## కళ్ల కలకలపై అప్రమత్తంగా ఉండాలి



**కారంపూడి, ఆగస్టు 2 ప్రభాతవార్త:** సీజనల్ వ్యాధుల్లో భాగంగా కళ్ల కలకలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ వైద్యాధికారి బత్తుల దుర్గారావు అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కళ్ల కలక అంటు వ్యాధిలాంటిదని, ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని, కళ్ల కలక వచ్చిన వారికి దూరంగా ఉండాలన్నారు. కళ్ల కలక అనేది ఎడినో వైరస్ అన్నారు. కళ్ల కలక రావడానికి ప్రధాన కారణం కళ్లు ఎర్రబారడం, మంటలు, కళ్లు లావు కావడం వంటి లక్షణాలు ఉంటాయని, అలా ఉన్నప్పుడు తక్షణమే జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కళ్ల కలక ఉన్న వారు తప్పనిసరిగా కళ్లజోడుతోపాటు దూది, తెల్లగుడ్డ వంటి వాటిని ఉపయోగించాలన్నారు. పాఠశాలలు, షాపింగ్ మాల్స్‌కు వెళ్లినప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండి వ్యాధి సోకకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. మండలంలో ఇప్పటికే కొన్ని గ్రామాల్లో కళ్లకలక వ్యాధితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి వారు వైద్యులను సంప్రదించి తగిన మందులు వాడాలని కోరారు.

## నేడు టీడీపీ కార్యకర్తల సమావేశం

**కారంపూడి, ఆగస్టు 2 ప్రభాతవార్త:** మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశం గురువారం ఉదయం 10 గంటలకు మండల కేంద్రమైన కారంపూడిలోని ఆంజనేయ ఫంక్షన్ హాలులో జరుగుతుందని మండల అధ్యక్షుడు ఉన్నం లక్ష్మీనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్‌లు బుధవారం తెలిపారు. సమావేశానికి టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. ఈనెల 7వ తేదీన యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర మండలంలో జరుగుతుందని, దీనిపై చర్చించనున్నట్లు చెప్పారు. మండలంలోని పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## బాలింతలు, గర్భిణీలకు ఇండ్ల వద్దకే పౌష్టికాహారం




**దుర్గి, ఆగస్టు 2, ప్రభాతవార్త :** బాలింతలు, గర్భిణీలకు ఇండ్ల వద్దకే పౌష్టికాహారాన్ని అందించటం జరుగుతుందని మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు ఏచూరి సునీతాసాయిశంకర్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మహిళాభివృద్ధి, శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో వైయస్ఆర్ సంపూర్ణ పోషణ టేక్ హోం రేషన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇప్పటివరకు అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్ళి తీసుకెళ్తున్న పౌష్టికాహారాన్ని ప్రస్తుతం నేరుగా గర్భిణీలు, బాలింతలకు వారి ఇంటివద్దకే అందించే బృహత్త కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. పౌష్టికాహార పంపిణీలో ఆరోపణలు వస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఓ సమతావాణి, ఎవో శివ ప్రసాద్, ముటుకూరు సర్పంచ్ గొంది నాసరయ్య, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి హుండి ఆదాయం రూ.15,43,027



**దుర్గి, ఆగస్టు 2, ప్రభాతవార్త :** అడిగొప్పల శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీఅమ్మవారి హుండి ఆదాయం రూ.15,43,027లు వచ్చినట్లు ఆలయ ఈవో శ్రీగిరిరాజు నరసింహబాబు తెలిపారు. గత 30 రోజులుగా అమ్మవారిని దర్శించుకున్న భక్తులు కానుకల రూపంలో సమర్పించిన హుండీలను బుధవారం లెక్కించగా ఈ ఆదాయం సమకూరిందన్నారు. పేటసన్నిగండ్ల గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వహణాధికారి సైదమ్మభాయి ఆధ్వర్యంలో ఈ హుండీ లెక్కింపులు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బందితో పాటు కరాలపాటి సుబ్బారావు, కలవల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు, బాలింతలకు వైఎస్సార్ పౌష్టిక ఆహార పథకం అందజేత



**విజయపురిసౌత్, ఆగస్టు 2 ప్రభాతవార్త : విజయపురిసౌత్** గర్భిణీలు, బాలింతల సౌకర్యార్థం వైఎస్సార్ సంపూర్ణ పోషణ సరుకుల పంపిణీ కార్యక్రమం క్యాంప్ -2 పాఠశాలలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోటకూర పరమేశ్వరరావు బుధవారం విజయపురిసౌత్‌లో క్యాంప్-2 పాఠశాల నందు గల అంగన్‌వాడీ మహిళ అభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ టేక్ హోం రేషన్ పంపిణీ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలకు పౌష్టిక ఆహార కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ శిశు సంక్షేమశాఖ ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలలో గర్భిణీలకు, బాలింతలకు పౌష్టిక ఆహారం అందించారని, ఈ పౌష్టిక ఆహారాన్ని గర్భిణీలు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్ళి తీసుకోవలసి వస్తుందని ప్రభుత్వం వారి సౌకర్యార్థం వైఎస్సార్ సంపూర్ణ పోషన సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ పథకాన్ని లాంచనంగా బుధవారం ప్రారంభించారని, ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం గర్భిణీ స్త్రీలు, బాలింతల సౌకర్యార్థం వారికి మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టిక ఆహార సరుకులను నేరుగా గర్భవతులు, బాలింతల ఇళ్లకు వెళ్ళి నెలకు సరిపడా సరుకులను అందించడం జరుగుతుందని తెలిపారు. తల్లి బిడ్డ సంక్షేమం కోసం ప్రతి ఒక్క గర్భిణీ, బాలింత మహిళలకు పౌష్టిక ఆహారం అందించి తల్లిబిడ్డల సంక్షేమం కోసం ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ రమేష్, ప్రధానోపాధ్యాయులు మల్లికార్జునరావు, అంగన్‌వాడీ కార్యకర్తలు కనకదుర్గ, శివలక్ష్మి, దుర్గ మాధవిలత, ఆశా వర్కర్లు ఫాతిమా, రాణి, చిట్టెమ్మ పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయంతో నాణ్యమైన పంటలు పండించాలి

### సెంట్రల్ యూనివర్సిటీ రిటైర్డు ప్రొఫెసర్ నరసింహారెడ్డి



**కొల్లిపర,ఆగష్టు 2 ప్రభాతవార్త:** ప్రతి రైతు సేంద్రియ వ్యవసాయం చేసి నాణ్యమైన పంటలు పండించాలని సెంట్రల్ యూనివర్సిటీ రిటైర్డు ప్రొఫెసర్ నరసింహారెడ్డి అన్నారు.బుధవారం కొల్లిపర మండల పరిధిలోని అత్తోటలో భూమి భారతి దేశీ విత్తన కేంద్రం నందు ప్రకృతి వ్యవసాయంపై జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు పంటలకు రసాయనాలు వాడుతున్నారని దానివలన రానున్న రోజుల్లో భూసారం పూర్తిగా తగ్గి పోతుందని తద్వారా పెట్టుబడి ఖర్చులు ఎక్కువై దిగుబడి తగ్గుతుందన్నారు.రైతులు ఈ విషయాన్ని గ్రహించి రసాయన ఎరువులు తగ్గించి క్రమంగా సేంద్రియ ఎరువులను స్వయంగా తయారు చేసుకుని పంటలకు ఉపయోగించి భూసారాన్ని పెంచి భావితరాలకు మంచి పంట భూములను అందించాలని కోరారు.రైతులు భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకుని ప్రకృతి వ్యవసాయంపై మరింత మొగ్గు చూపాలన్నారు.సమావేశంలో జిల్లా ప్రకృతి వ్యవసాయాధికారి రాజకుమారి,ఏడీఏఎం జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలు..బాలింతలు పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలి



**కొల్లిపర,ఆగష్టు 2 ప్రభాతవార్త:** గర్భిణీలు..బాలింతలు బలవర్ధకమైన ఆహార పదార్థాలను తీసుకోవాలని ఎంపీడీఓ చంద్రమోహన్ అన్నారు.బుధవారం తెనాలి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ మాట్లాడుతూ గర్భిణీలకు..బాలింతలకు అందించే ఈ కిట్లో 5 కిలోల బియ్యం,కిలో కందిపప్పు,అర లీటరు ఆయిల్,2 కిలోల రాగిపిండి,కిలో అటుకులు,చిక్కీలు పావు కిలో,బెల్లం పావుకిలో,పావుకిలో ఖర్జూరాలు,ఎగ్స్ 13 ఇవ్వటం జరిగిందన్నారు.మొదటి విడతగా మొదటి శుక్రవారం ఈ కిట్ ఇవ్వటం జరుగుతుందన్నారు.రెండవ విడతగా 3 వ శుక్రవారం ఎగ్స్ 12,మిల్క్ 2.5 లీటర్లు అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భవతులకు,బాలింతలకు అందించటం జరిగిందన్నారు.తహశీల్దార్ నాంచారయ్య మాట్లాడుతూ గర్భవతులు,బాలింతలు ఈ పౌష్టికాహారాలను సద్వినియోగించుకోవాలన్నారు.సర్పంచ్ పిల్లి రాధిక మాట్లాడుతూ తల్లిపాలు ఇవ్వటం వలన పిల్లలు మంచి జ్ఞానవంతులుగా తయారు అవుతారని చెప్పారు.ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి మాట్లాడుతూ గర్భవతులకు,బాలింతలకు కిట్ రూపంలో ఇచ్చే పోషకాలు నెలకు ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జి.వెంకటరమణ,గర్భవంతులు,బాలింతలు,అంగన్వాడీ కార్యకర్తలు హాజరైయ్యారు.

# రాష్ట్రానికి పూర్వవైభవం రావాలంటే చంద్రబాబు నాయకత్వం కావాలి



**కొల్లిపర,ఆగష్టు 2 ప్రభాతవార్త:** వైసీపీ 50 మాసాల పాలనలో రాష్ట్రంలో మహిళలకు అడుగడుగున రక్షణ లేకుండా పోయిందని రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి అన్నారు.బుధవారం మండల పరిధిలోని అత్తోట యాదవపాలెంలో భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్యయాత్ర కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంక్షేమం జరగాలంటే చంద్రబాబునాయుడు నాయకత్వం రాష్ట్రానికి ఎంతో అవసరం అన్నారు.దేశంలో ఎక్కడ గంజాయి దొరికినా మూలాలు ఆంధ్రరాష్ట్రంలోనే ఉన్నాయంటూ పొరుగు రాష్ట్రాలు కూడా మన రాష్ట్రం వైపే చూస్తున్నారన్నారు.మన రాష్ట్రానికి మరలా పూర్వవైభవం రావాలి అంటే చంద్రబాబు నాయకత్వం చాలా అవసరం అన్నారు.కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి,టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు,టీడీపీ నాయకులు గుడిబండి గోవర్ధనరెడ్డి,వరికూటి సోమయ్య,ఆళ్ళ వీరారెడ్డి,దేశబోయిన పోతురాజు,కొలారు ఆంజనేయులు,యర్రు కృష్ణార్జున,తలిమిల్లి అమ్మారావు,కొల్లి కోటిరెడ్డి,దేశబోయిన అయ్యప్ప,చిన్నాల సామ్యూల్,దాసరి నర్సయ్య,ఉయ్యూరు వెంకటరెడ్డి,బొమ్ము శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెడ్క్రాస్ బ్లడ్బ్యాంక్కు రూ.3.50లక్షలు విరాళం



**రేపల్లె, ఆగస్టు 2, ప్రభాతవార్త :** రేపల్లె రెడ్క్రాస్ బ్లడ్బ్యాంక్ యంత్ర సామాగ్రి నిమిత్తం యుయస్ఏలో స్థిరపడిన వైద్యులు డాక్టర్ దేవభక్తుని రమాదేవి వారి భర్త దేవభక్తుని బాబా ఈశ్వరదత్తు జ్ఞాపకార్థం ప్రభుత్వ వైద్యశాలలో నడపబడుతున్న రెడ్క్రాస్ బ్లడ్బ్యాంక్ ఎక్విప్మెంట్కు హాట్ ఎయిర్ ఓవెన్ కొనుగోలు నిమిత్తం రూ.3.50లక్షలు బాపట్లజిల్లా రెడ్క్రాస్ వైస్ చైర్మన్ డాక్టర్ వసంతం వీరరాఘవయ్యకు అందజేశారు. ఇందుకు సహకరించిన ఎన్నీఆర్యం కాలేజి సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి, కోశాధికారి ఎ.ప్రభాకర్రావుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అవసరాలను తీర్చే బ్లడ్బ్యాంక్కు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళం అందజేసిన ప్రొఫెసర్ డాక్టర్ రమాదేవికి రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావుకు, స్థానిక శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్కు, బుడాచైర్మన్ దేవినేని మల్లికార్జునరావుకు రేపల్లె రెడ్క్రాస్ ప్రెసిడెంట్, తహశీల్దారు మల్లికార్జునరావుకు కృతజ్ఞతలు తెలియచేశారు.

# 6వ తేదీ అర్చక సమాఖ్య సమావేశం



**రేపల్లె, ఆగస్టు 2, ప్రభాతవార్త:** బాపట్ల జిల్లా ప్రాంతంలోని అర్చక సమాఖ్య కార్యవర్గ సమావేశం ఈ నెల 6వ తేదీన రేపల్లె పట్టణంలోని ఇసుకపల్లి శివాలయం నందు నిర్వహించబడుతుందని అర్చకులందరూ హాజరు కావాలని కోరారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు అగ్నిహోత్రం ఆత్రేయబాబు, పెద్దింటి రాంబాబు, రాష్ట్ర అర్చక సమాఖ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ అనంతచార్యులు పాల్గొంటారని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నల్లూరి లక్ష్మీనారాయణ బట్టాచార్యులు, రొంపిచర్ల విజయసారధి, చక్రధర్, వెంకటసుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# కాపులం ధూషించిన వైకాపా నేతను అరెస్ట్ చేయాలి



**అమరావతి, ఆగస్టు 2 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో కాపులను ధూషించిన వారిని అరెస్ట్ చేయాలంటూ నిరసన తెలియజేశారు. లేమల్లె గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్త వెంకటేశ్వరరావు అసభ్య కరంగా ధూషించిన వ్యక్తిపై ఇప్పటికైనా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ అమరావతిలో కాపు నాయకులు నిరసనకు దిగారు. రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిందితుడిని అరెస్ట్ చేయాలంటూ కాపు నాయకుడు మణికంఠ, నిమ్మ రాంబాబు నిరసన చేపట్టారు. పోలీసులు నాయకులను అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. సంఘటనా స్థలానికి డిఎస్పీ ఆదినారాయణ చేరుకొని శాంతియుతంగా పరిష్కరించుకోవాలని సంబంధిత విషయమై కోర్టులో స్టే కోసం అపీలు చేశామని కోర్టు ఆర్డర్ రాగానే నిందితులకు 41 నోటీసు అందజేసి అరెస్ట్ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో భవిరి వెంకటేశ్వరరావు, మస్తాన్రావు, పలువురు నేతలు సమ్మతించి వెళ్ళిపోయారు.

# వాలంటీర్ల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**నరసరావుపేట, ఆగస్టు 2 ప్రభాతవార్త :** వాలంటీర్ల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్రావు బుధవారం తెలిపారు. పురపాలక సంఘ పరిధిలో ఖాళీగా ఉన్న వాలంటీర్ల స్థానాలను భర్తీ చేస్తామన్నారు. మొత్తం ఆరు ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. 10వ తరగతి అర్హత కలిగి ఉండాలన్నారు. 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాలలోపు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. సదరు ఖాళీలకు సంబంధించి నోటిఫికేషన్ను ఆయా వార్డుల సచివాలయాల్లో, పురపాలక సంఘ కార్యాలయంలో నోటీస్ బోర్డులో ఉంచడం జరిగిందని, ఆన్లైన్లోనూ దరఖాస్తు చేసుకోవచ్చని కమిషనర్ రామ్మోహన్రావు తెలియజేశారు.

# అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు



**రేపల్లె, ఆగస్టు 2, ప్రభాతవార్త :** అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయటమే ప్రభుత్వ లక్ష్యమని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. బుధవారం నిజాపట్నం మండలం దిండి పంచాయితీలో గడప గడపక మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మోపిదేవి వెంకటరమణారావును ఆ పంచాయితీ సర్పంచ్ రాంబాబు దుశ్యాలువా, గజమాలతో ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో వైయస్ఆర్ సంపూర్ణ పోషణ కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు పోషక ఆహార కిట్లను అందచేశారు. గడప గడపకు వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథకాలు మీ అందరికి వస్తున్నాయా...? లేదా అని ప్రశ్నించారు. ప్రజలు ఆనందంగా సంక్షేమ పథకాలు అన్ని అందుతున్నాయని తెలియచేటంతో గత ప్రభుత్వం ఎన్నో హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేశారని తెలియచేశారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి పాదయాత్రలో చెప్పిన విధంగా మ్యానిఫెస్టోలో పెట్టుకున్న విధంగాఅన్నిటిని 99శాతం అమలు చేశారని ఆయన అన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్మోహన్రెడ్డికి వైయస్ఆర్సిపి నాయకులు అండగా ఉండాలని తెలియచేశారు. తద్వారా గ్రామంలో వున్న సమస్యలన్నిటిని పరిష్కరిస్తామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు మోపిదేవి విజయనిర్మల వెంకటహరినాద్బాబు, ఎంపిటిసి సభ్యులు నాజర్ఖాన్, దిండి సర ్పంచ్ రాంబాబు, జెడ్పిటిసి సభ్యులు యన్.సుబ్బయ్య, మాజీ జెడ్పిటిసి సభ్యులు ప్రసాదం వాసుదేవ, షేక్.సుభాని, పెద్దపల్లి జాన్హానుక్ తదితరులు పాల్గొన్నారు.

# పింగళి వెంకయ్య ఆంధ్రుడవడం మన అదృష్టం

**గురజాల, ఆగస్టు 2 ప్రభాతవార్త:** దేశ జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య ఆంధ్రుడవడం మన అదృష్టమని పలువురు వక్తలు కొనియాడారు. గురజాల పట్టణంలో బుధవారం బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యాన వెంకయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన నగర పంచాయతీ వైస్ చైర్మన్ బడేజాని ముందుగా వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య ఉద్యమం, జాతీయ జెండా రూపకల్పనలో వెంకయ్య కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, కృష్ణకుమార్, రాధాకృష్ణమూర్తి, రాజా, కాశి, సన్ని తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్ ప్రగతి కోటేశ్వరరావు



**గురజాల, ఆగస్టు 2 ప్రభాతవార్త:** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్ కేబీఎస్ ప్రగతి కోటేశ్వరరావు సూచించారు. పట్టణంలోని ప్రభుత్వోన్నత పాఠశాలలో బుధవారం మధ్యాహ్న భోజనాన్ని ఆమె పరిశీలించారు. విద్యార్థుల భోజనం దృష్టి పెట్టాలన్నారు. జగనన్న గోరు ముద్ద పథకం ద్వారా ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తోందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల బంగారు భవితకు పునాది వేయాలన్నారు. ఈ పథకాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వంట తయారు చేసే తప్పనిసరిగా యూనిఫాం ధరించాలన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం



**మాచర్ల, ఆగస్టు 2 ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని ప్రతి ఇటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తామని ప్రభుత్వ విప్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఐదో వార్డులో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలని శ్రమిస్తుందన్నారు. రైతులకు రైతు భరోసా, మహిళలకు వైఎస్ఆర్ చేయూత, విద్యార్థులకు అమ్మఒడి, అర్హులకు నివేశిత కల్పించిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. పేదల అభ్యున్నతి కోసమే ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పేద ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి పనిచేస్తున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న నవరత్నాలు అందిరికీ అందేలా కృషి చేస్తున్నామన్నారు. ఇచ్చిన హామీలన్నింటినీ పూర్తిస్థాయిలో అమలు పరిచామని, ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరాలన్నదే తమ లక్ష్యమన్నారు. ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. వార్డుకు చేరుకున్న ఎమ్మెల్యే పీఆర్కే పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తురకా కిషోర్, వైస్ చైర్మన్ మాచర్ల ఏసోబు, మాజీ కౌన్సిలర్ లెనిన్బాబు, గట్ల కోటిరెడ్డి, సంతోష్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కాపులను చైతన్య పరిచేందుకు కృషి చేస్తా



**మాచర్ల, ఆగస్టు 2 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించి కాపులను చైతన్య పరిచేందుకు కృషి చేస్తానని కాపు జేఏసీ మండల అధ్యక్షుడు జక్కా నరసింహారావు అన్నారు. బుధవారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ కాపుల సంక్షేమానికి నిస్వార్థంగా కృషి చేస్తానన్నారు. కాసు జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసనాయుడు ఆదేశాల మేరకు గుంటూరు జిల్లా అధ్యక్షుడు ఉదయ్భాస్కర్ చేతుల మీదుగా జేఏసీ మండల అధ్యక్షునిగా నరసింహారావు నియామక పత్రాన్ని అందుకున్నారు. తనపై నమ్మకంతో పదవి అప్పగించిన రాష్ట్ర నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నరసింహారావు నియామకం పట్ల సంఘ నేతలు యరబోతుల శ్రీనివాసరావు, రామిశెట్టి వెంకటేశ్వర్లు, కేళం శ్రీనివాసరావు, నక్షత్రపు ప్రసాదరావు, వెలిదండి బాలశంకర్, వట్టెం నరసింహారావు, కోరెబోయిన గణేష్, గొబ్బూరి ఏడుకొండలు, గద్దం మల్లయ్య, నక్షత్రపు చెన్నకేశవరావు, సాగి శ్రీనివాసరావు, పెండ్లి వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు.

# గర్భిణీ, బాలింతల ఇంటి వద్దకే పౌష్టికాహారం



**మాచర్ల, ఆగస్టు 2 ప్రభాతవార్త:** గర్భిణీలు, బాలింతలను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి గృహాల వద్దకే పౌష్టికాహారం అందించే కార్యక్రమం చేపట్టారని ప్రభుత్వ విప్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ టేక్ హోం రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు అంగన్వాడీ కార్యాలయం చుట్టూ తిరిగే పనిలేకుండా ఇంటి వద్దకే పౌష్టికాహారం చేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తురకా కిషోర్, జడ్పీటీసీ మల్లుస్వామి, కౌన్సిలర్లు సుభాని సాహెబ్, జలీల్, కమిషనర్ రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నేత కారు దగ్ధం

### వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్రామిరెడ్డి

**కారంపూడి, ఆగస్టు 2 ప్రభాతవార్త:** వైసీపీ నేత సూరె శ్రీనివాసరావు కారును గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం రాత్రి దగ్ధం చేశారు. శ్రీనివాసరావు కారంపూడి నుంచి ఇంటికి వచ్చి రాత్రి సమయంలో నిద్రిస్తుండగా ఇంటికి తలుపులు గడి పెట్టి కారును గడ్డివాము వల్లి దగ్ధం చేసిన సంఘటన మండలంలోని చింతపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. కారు పూర్తిగా దగ్ధం కావడంతో సమీపంలో ఉన్న ట్రాక్టర్ కూడా దగ్ధమవుతుందని గమనించిన ఆ ప్రాంత వాసులు మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. అప్పటికే కారు పూర్తిగా దగ్ధమైంది. ట్రాక్టర్ను పక్కకు తీసుకెళ్లారు. ఈ విషయంపై శ్రీనివాసరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటనా స్థలాన్ని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి కార్యకర్తలతో కలిసి కారు దగ్ధమైన ప్రాంతాన్ని పరిశీలించారు. బాధ్యులను వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆయన సీఐ జయకుమార్ను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ కొంగర సుబ్రహ్మణ్యం, యూత్ కన్వీనర్ చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, బొమ్మిన అల్లయ్య, మందాల అంజిరెడ్డి, వక్ఫ్బోర్డు చైర్మన్ షేక్ అక్బర్ జానీబాషా, సర్పంచ్ ప్రమీలాబాయి తేజానాయక్, కొమ్ము చంద్రశేఖర్, పాతూరి రామిరెడ్డి, సూరె చెంచారావు, పంగులూరి రామకృష్ణయ్య, సూరె వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పరిపూర్ణ ఆరోగ్యానికి సంపూర్ణ పోషణ

### - వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ప్రారంభించిన మంత్రి అంబటి



**సత్తెనపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త :** గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల పరిపూర్ణ ఆరోగ్యానికి సంపూర్ణ పోషణ పథకం దోహదపడుతుందని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. బుధవారం నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి మున్సిపల్ కమిషర్ కె.షమ్మీ అధ్యక్షత వహించారు. మంత్రి అంబటి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యవంతమైన సమాజం కోసం స్త్రీ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక పోషకాహార ప్రాయోజిత కార్యక్రమం రూపొందించిందన్నారు. అంగన్వాడీల ద్వారా లబ్దిదారుల ఇంటికే నేరుగా పోషకాహారాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. తద్వారా ప్రసవాలు, చిన్నారుల, పోషకాహార లోపంతో జరిగే మరణాలను తగ్గించడంతో పాటు ఆరోగ్యవంతమైన సమాజానికి ఇది దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్లు షేక్.నాగూర్మీరాన్, రామావత్ కోటేశ్వరరావు నాయక్, పట్టణ కన్వీనర్ సహారా మౌలాలి, రూరల్ మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు, ఎంపిడి సత్యనారాయణ, కౌన్సిలర్ బండి రాజ్యలక్ష్మి, పల్నాడు జిల్లా మహిళా నాయకురాలు డాక్టర్ గీతాహసంతి, పక్కాల సూరిబాబు, కళ్ళం విజయభాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సి.సి.రోడ్డును పరిశీలించిన వైకాపా నాయకులు



**పెదకూరపాడు, ఆగస్టు 2 ప్రభాతవార్త :** పెదకూరపాడు లోని తహశీల్దార్ కార్యాలయం వద్ద రూ.20 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సి.సి.రోడ్డును బుధవారం వైకాపా నాయకులు, ఎంపిపి మీరయ్య, మండల వైకాపా కన్వీనర్ మస్తాన్షరీఫ్, సర్పంచ్ గుడిపూడి రావు సి.సి.రోడ్డును పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సహాయ సహకారాలతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే మండలంలోని 20 గ్రామాల్లో సి.సి.రోడ్లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేశామని, ఇప్పటికే సుమారు రూ.కోటి వ్యయంతో గ్రామాల అభివృద్ధికి వైకాపా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, అటెండర్ సుభాని, వైకాపా బిసి సెల్ నాయకులు కాంతారావు, రాజు, అధికారులు పాల్గొన్నారు.

# పౌష్టికాహార కిట్ల పంపిణీ



**పెదకూరపాడు, ఆగస్టు 2 ప్రభాతవార్త :** గర్భిణీలు, బాలింతలు రేషన్ కోసం వెళ్ళి లైన్లో నిలవడం ఇబ్బందికరంగా ఉంటుందనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నూతన కార ్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎంపీపీ మీరయ్య అన్నారు. టేక్ హోమ్ రేషన్ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మీరయ్య మాట్లాడుతూ గర్భిణీ, బాలింతలకు పోషకాహారం అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ సంపూర్ణ పోషణ కార ్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. తొలి విడతలో బియ్యం, కందిపప్పు, నూనె, అటుకులు, రాగిపిండి, బెల్లం, పాలు, గుడ్లు, ఖర్జూరం అందజేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ స్వర్ణలత, మండల వైకాపా నాయకులు షరీఫ్, సర్పంచ్ గుడిపూడి రాజు, సూపర్వైజర్ మున్ని, అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# 75 తాళ్ళూరులో భవిష్యత్తుపై గ్యారంటీ కార్యక్రమం



**పెదకూరపాడు, ఆగస్టు 2 ప్రభాతవార్త :** మండల పరిధిలోని 75 తాళ్ళూరు గ్రామంలో భవిష్యత్తుపై గ్యారంటీ కార్యక్రమం జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శి షేక్.ముంతాజ్ పాల్గొని ఇంటింటికి కరపత్రాలు అందించారు. ఈ సందర్భంగా మహిళలను చైతన్యపరుస్తూ టిడిపి మినీ మేనిఫెస్టో గురించి వివరించారు. మహిళలకు తెలుగుదేశం ప్రభుత్వం వస్తేనే ఎన్నో సంక్షేమ పథకాలు లభిస్తాయన్నారు. మహాశక్తి ద్వారా మహిళలకు పెద్దపీట వేశారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పరసలో గర్భిణీ, బాలింతలకు సంపూర్ణ ఆహారం అందజేత

**పెదకూరపాడు, ఆగస్టు 2 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పరస గ్రామంలోని అంగన్వాడీ పాఠశాల నందు సంపూర్ణ పోషణ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ తిరుపతమ్మ చేతుల మీదుగా గర్భిణీ, బాలింతలకు సంపూర్ణ పోషణ ఆహార కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గర్భిణీలకు, బాలింతలకు పోషక విలువలు కలిగిన ఆహారం అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ అనురాధ, హెచ్ఎం సతీష్, పంచాయితీ కార్యదర్శి నాగలక్ష్మి, రూతు తదితరులు పాల్గొన్నారు.

# యువగళం పాదయాత్రకు తరలివెళ్ళిన లీగల్ సెల్ సభ్యులు




**సత్తెనపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త :** వినుకొండలో జరుగుతున్న యువగళం పాదయాత్రలో పాల్గొని నారా లోకేష్కు మద్దతు తెలపడానికి సత్తెనపల్లి నుండి తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ సభ్యులు బుధవారం తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఎల్లినేడి రామస్వామి, క్లస్టర్ ఇన్చార్జి పోట్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ పోషణతో గర్భిణీ, బాలింతలకు మేలు

**పెదకూరపాడు, ఆగస్టు 2 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీ, బాలింతలకు బలమైన ఆహారం అందించే దిశలో మరో అడుగు ముందుకు వేసిందని సచివాలయ కన్వీనర్ మాగులూరి అనీల్ తెలిపారు. సంపూర్ణ పోషణతో గర్భిణీ, బాలింతలకు ఎంతో మేలు జరుగుతోందని ఆయన అన్నారు. బుధవారం హుస్సేన్నగర గ్రామంలోని సచివాలయంలో అంగన్వాడీ కార్యకర్తల సమక్షంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# టేక్ హోమ్ రేషన్ కార్యక్రమం ప్రారంభం



**అమరావతి, ఆగస్టు 2 ప్రభాతవార్త :** గర్భిణీలు, బాలింతలు రేషన్ కోసం వెళ్ళి లైన్లో నిలవడం ఇబ్బందికరంగా ఉంటుందనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని రాష్ట్ర వైకాపా నాయకులు నిమ్మా విజయసాగర్బాబు అన్నారు. టేక్ హోమ్ రేషన్ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ జె.విజయశ్రీ మాట్లాడుతూ గర్భిణీ, బాలింతలకు పోషకాహారం అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. తొలి విడతలో 3 కేజీల బియ్యం, 1 కేజీ కందిపప్పు, 500 గ్రాముల నూనె, అటుకులు, రాగి పిండి, జొన్న పిండి, చిక్కి, ఖర్జూరం, గుడ్లు, బెల్లం, పాలు అందిస్తుందన్నారు.

# వైఎస్సార్ సంపూర్ణ పోషకాహార కిట్ల పంపిణీ

**రాజుపాలెం, ఆగస్టు 2 ప్రభాతవార్త :** వైఎస్సార్ సంపూర్ణ పోషకాహార కిట్లను గ్రామ సర్పంచ్ అంచుల రామాంజనేయులు బుధవారం అంచులవారిపాలెం గ్రామంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల ద్వారా ప్రభుత్వమే నేరుగా పోషకాహార కిట్లను గర్భిణీలు, బాలింతలకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇది గొప్ప కార్యక్రమమని తెలిపారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్రెడ్డికి సర్పంచ్ రామాంజనేయులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి హరిసూరమ్మ - నాగేశ్వరరావు, కన్వీనర్ వేపూరి స్వామి, శంకరరావు, అంచుల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# టోల్‌ప్లాజాల వద్ద ఇక ఆగక్కర్లేదు

## కేంద్ర రహదారుల శాఖ సహాయ మంత్రి వికెసింగ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** దేశంలోని జాతీయ రహదారులపై టోల్‌ప్లాజాల వద్ద వాహనదారులు ఆగనవసరంలేకుండా త్వరలో కొత్త టోల్ వ్యవస్థను అమలు చేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. అధునాతన సాంకేతికతతో కూడిన ఈ వ్యవస్థ అమల్లోకి వస్తే ప్రయాణికులు ఇకపై టోల్ ప్లాజాల వద్ద ఆగనిమిషం కూడా వేచి ఉండాల్సిన అవసరం ఉండదని కేంద్ర ఉపరితల రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ సహాయమంత్రి వికెసింగ్ తెలిపారు. బుధవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న ఫాస్టాగ్ సిస్టమ్ స్థానంలో అడ్వాన్సుడ్ టోల్ వ్యవస్థ లేదా ఓపెన్ టోల్ సిస్టమ్ అమలుకు సంబంధించిన ట్రయల్స్ కొనసాగుతున్నాయన్న ఆయన ఇది విజయవంతం కాగానే అమల్లోకి తీసుకురానున్నట్లు చెప్పారు. ఈ నూతన వ్యవస్థ ద్వారా సామర్థ్యం మెరుగుపడటంతో పాటు ప్రయాణ సమయం తగ్గుతుందన్నారు. అలాగే కి.మీల ఆధారంగా చెల్లింపులు చేయవచ్చని తెలిపారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఫాస్టాగ్ వ్యవస్థతో టోల్ ప్లాజాల వద్ద వేచి ఉండే సమయాన్ని 47 సెకన్లకు తగ్గించగలిగామని ఆ సమయాన్ని 30 సెకన్ల కంటే తక్కువకు తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. ఉపగ్రహ, కెమెరాలు వంటి సాంకేతికత ఆధారితంగా పనిచేసే ఈ నూతన టోల్ వ్యవస్థను ప్రస్తుతం ఢిల్లీ, మీరట్ ఎక్స్‌ప్రెస్‌వేలో పైలట్ ప్రాజెక్టు కింద పరీక్షిస్తున్నట్లు చెప్పారు. జాతీయరహదారిపైకి ప్రవేశించినప్పుడు టోల్ ప్లాజా వద్ద వాహన రిజిస్ట్రేషన్ ప్లేట్‌ను కెమెరా స్కాన్‌చేసి డేటాను క్రోడీకరిస్తుంది. ప్రయాణించిన కిలోమీటర్లకు ఛార్జీలు విధిస్తుంది. టెలికాంతో పాటు అన్ని రంగాలలో ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న కృషి ఫలితంగానే ఇలాంటి పురోగతి సాధ్యమవుతోంది. టెలికమ్యూనికేషన్స్ రంగం అన్ని ఇతర రంగాలతో అనుసంధానమై ఉంది అని మంత్రి తెలిపారు. మరోవైపు ఈ ఏడాది మార్చిలో ఢిల్లీలో సిసిఐ ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో కేంద్ర రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ ఇదే అంశంపై మాట్లాడిన విషయం తెలిసిందే. జాతీయ రహదారులపై టోల్ ఫీజు వసూలుకు జిపిఎస్ ఆధారిత వ్యవస్థను ఈ మార్చిలో తీసుకొస్తామని ప్రకటించారు. ప్రస్తుతం ఉన్న టోల్ ప్లాజాల స్థానే వీటిని ఏర్పాటు చేస్తామన్న ఆయన వీటివల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడంతో పాటు, ప్రయాణించిన దూరానికే ఫీజు వసూలు చేయడం వీలవుతుందన్నారు.



# మహిళా సాధికారతతోనే ప్రపంచ ఆర్థిక సమృద్ధి

## జి20 సదస్సులో మోడీ వర్చువల్‌ప్రసంగం



**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** మహిళలు సుసంపన్నం అయినపుడే ప్రపంచం ఆర్థిక సమృద్ధి సాధిస్తుందని మహిళల ఆర్థిక సాధికారత అభివృద్ధికి ఊతంగా నిలుస్తుందని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. వారు మరింతగా విద్యవంతులయితే అదిప్రపంచం మరింత పురోగమించేందుకు దోహదంచేస్తుందని, మహిళల నాయకత్వం సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకుని ముందుకు పోవడాన్ని ప్రోత్సహిస్తుందని ప్రధాని పేర్కొన్నారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జి20 మంత్రుల స్థాయి సమావేశంలో మహిళల సాధికారత కల్పనకున్న అంశంపై జరిగిన సదస్సులో ప్రధాని వర్చువల్‌గా ప్రసంగించారు. మహిళల వెల్లడించే అభిప్రాయాలు ఒక స్పష్టమైన మార్పునకు స్ఫూర్తినిస్తాయన్నారు. మహిళల సాధికారత కల్పనకు అన్నింటికంటేప్రభావంతం అయినటువంటి మార్గం ఏదంటే అది మహిళల నాయకత్వంలో అభివృద్ధిని సాధించాలి అనే విధానమేనిప్రధాని స్పష్టంచేసారు. ఇందులోభాగంగానే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్వయంగా ప్రేరణనిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యం పుట్టినిల్లు అయినటువంటి ఈదేశంలో ఓటుహక్కు అదినుంచి రాజ్యాంగం మహిళలుసహా పౌరులందరికీ సమానంగా అందిస్తోందన్నారు. అలాగే ఎన్నికల్లో పోటీచేసే హక్కును కూడా సమానత్వప్రాతిపదికన మహిళలకు అందుతున్నదని ప్రధాని పేర్కొన్నారు. ఎన్నికైన మహిళాప్రతినిధులు ఆర్థిక పరివర్తనకు పర్యావరణ సంబంధిత పరివర్తనకు సామాజిక పరివర్తనకు కీలకమైన ప్రతినిధులుగా ఉన్నారన్నారు. గ్రామ ప్రాంతాల స్థానిక సంస్థలలో ఎన్నికైన ప్రతినిధులలో 46శాతం మంది ప్రతినిధులు మహిళలే ఉన్నారని మోదీ గుర్తుచేసారు. వారి సంఖ్య ప్రస్తుతం 1.4 మిలియన్లుగా ఉంటున్నారు. స్వయం సహాయకబృందాల్లో మహిళలకు ప్రేరణ అందించేవ్యవస్థ ఏర్పడింది, ఒకశక్తివంతమైన వ్యవస్థగా మారుతున్నదన్నారు. కరోనా మహమ్మారి కాలంలో ప్రభుత్వ వ్యవస్థలకు వెన్నుదన్నుగా పనిచేసాయని ప్రధాని కొనియాడారు. మాస్క్‌లు, శానిటైజర్ల తయారీ, వైరస్ కట్టడికి అవలంబించిన ప్రతివ్యూహంలోను మహిళలు భాగస్వాములయ్యారని కొనియాడారు. ప్రధానమంత్రి ముద్రయోజనలో సూక్ష్మస్థాయి యూనిట్లకు సాయపడటం కోసం ఒక మిలియన్ రూపాయలవరకూ సుమారు 70శాతం రుణాలను మహిళలకు మంజూరుచేయడం జరిగిందన్నారు. స్టాండప్ ఇండియా లబ్దిదారుల్లో 80శాతంమంది లబ్దిదారులు మహిళలేనని, గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుల కోసం బ్యాంకులనుంచి రుణాలు పొందారని మోదీ వివరించారు. గ్రామీణ ప్రాంత మహిళలకు ఉజ్వలయోజన కింద కోటి కనెక్షన్లు పంపిణీ అయ్యాయని, 2014నుంచి ఐటిఐల్లోని సాంకేతిక విద్య విభాగంలో మహిళల సంఖ్య రెట్టింపు అయిందని,ఇ విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక విజ్ఞానం, ఇంజనీరింగ్; గణితం పట్టభద్రుల్లో దేశంలో 43శాతంమంది మహిళలేనని గుర్తుచేసారు. చంద్రయాన్, గగన్‌యాన్, మిషన్‌మార్స్‌లవంటిప్రతిష్ఠాత్మక కార్యాచరణల వెనుక కూడా మహిళల శ్రమ ఉన్నదన్నారు. పౌరవిమానయానరంగంలో మహిళాపైలెట్లు పెరిగారని, వాయుసేనలో యుద్ధవిమానాలనుసైతం నడుపుతున్నట్లు ఆయన గుర్తుచేసారు. సాయుధ బలగాలన్నింటిలో మహిళా అధికారులను నిర్వహణ భూమికలను ఇచ్చామని వారిని యుద్ధరంగాల్లో మోహరించడం కూడా జరుగుతోందని మోదీ చెప్పారు. పాడి రంగంలో ఒక్క గుజరాత్‌లోనే 3.6 మిలియన్ల మందిమహిళలు ఉన్నారన్నారు. భారత్‌లోని సుమారు 15శాతం యూనికార్న్ స్టార్టప్‌లలో కనీసం ఒక మహిళ వ్యవస్థాపకురాలిగా ఉన్నారని మోదీ ప్రకటించారు. మహిళల నేతృత్వంలోని యూనికార్న్‌ల ఉమ్మడి విలువలు 40 బిలియన్ డాలర్లకుపైబడింది, మహిళలకు ప్రైవేటు ఇదొక నిదర్శనమన్నారు. మహిళల్లో డిజిటల్ అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యతను వృద్ధిచేయడంకోసం టెక్ ఈక్విటీ ప్లాట్‌ఫార్మ్‌ను ప్రారంభించడంపట్ల సంతోషం వ్యక్తంచేసారు. జి20కి భారత్ అధ్యక్షత వహిస్తున్న ప్రస్తుత తరుణంలో మహిళలకు సాధికారత కల్పన అంశంపై కొత్తవర్కింగ్‌గ్రూప్ ఏర్పాటుచేసే సన్నాహాలుచేస్తున్నట్లు మోదీ వివరించారు.



# ఢిల్లీలో టమాటా ధరల మంటలు

## కిలో రూ.259కి విక్రయం

**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** దేశరాజధాని ఢిల్లీలో టమోటా ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. మదర్‌డైరీ అధ్వర్యంలో టమోటాలను కిలో ఒక్కొంటికి 259 రూపాయలకు విక్రయిస్తున్నారు. సఫల్ రిటైల్ స్టోర్లలో కూడా ఇవేధరలు కొనసాగాయి. నెలరోజులనుంచి టమోటాధరలకు రెక్కలు వచ్చినసంగతి తెలిసిందే. ఒకప్పుడు ధరలు లేక రోడ్లపైనే పారబోసిన సందర్భాల నుంచి ఇపుడు టమోటాలను అతిప్రియంగా భద్ర పరుచుకునే పరిస్థితి వచ్చింది. కేంద్రప్రభుత్వం జోక్యంతో టమోటాలధరలు సబ్సిడీ రేట్లకు విక్రయించారు. తగ్గినట్లే తగ్గి మళ్లీ ధరలు పుంజుకున్నాయి. వినియోగవ్యవహారాల మంత్రిత్వశాఖ గణాఈంకాలప్రనకారం టమోటా రిటైల్‌ధరలు బుధవారం 203 నుంచి ప్రారంభం అయ్యాయి. మదర్‌డైరీకి చెందిన సఫల్ రిటైల్ స్టోర్లలో ఈ ధరలు కిలోకు 259రూపాయలుగా కొనసాగినట్లు తేలింది. దక్షిణాది రాష్ట్రాల్లో వర్షాలు, వరదలకు పంట దెబ్బతినడంతో ఉన్న పంటను ఇతర రాష్ట్రాలకు ఎగుతమలు చేస్తుండటంతో సరఫరా కొరత ఏర్పడి డిమాండ్ గణనీయంగా పెరిగింది. కొత్తపంట వచ్చేంత వరకూ ఇదే పరిస్థితి కొనసాగుతుందని అంచనా. ఆజాద్ పూర్‌ఖ మండికి కొత్త పంట తక్కువగా మాత్రమే వస్తోంది. ఢిల్లీ నగరానికి మొత్తంగా ఆజాద్ పూర్‌మండి నుంచే టమోటాలు సరఫరా అవుతాయి. సరఫరా కొరత కారణంగానే ధరలు మరింతగాపెరిగినట్లు మదర్‌డైయిరీ ప్రతినిధి వివరించారు. ఆజాద్‌పూర్‌మండిలో టోకుధరలు పరిశీలిస్తే కిలో ఒక్కొంటికి 170 నుంచి 220 రూపాయలవరకూ పలికింది. ఆజాద్‌పూర్ టమోటా సంఘం అధ్యక్షుడు అశోక్‌కౌశిక్ మాట్లాడుతూ కొత్తపంట వచ్చినా సరఫరా లేమితో ధరలు పెరుగుతున్నట్లుచెప్పారు. పంట సాగుచేసే రాష్ట్రాల్లో భారీ వర్షపాతం వల్లనే దిగుబడి నశించిందన్నారు. కేవలం 15 శాతం టమోటా మాత్రమే ఆజాద్‌పూర్ మండికి వచ్చిందని ఆరు చిన్నసైజు ట్రక్కుల్లో వచ్చాయని, కర్ణాటక ఆంధ్రప్రదేశ్‌లనుంచి వచ్చినట్లు కౌశిక్ వివరించారు. పరిస్థితి వచ్చే పదిరోజుల్లో కొంత మెరుగవుతుందని ఆకాంక్షించారు.

# వారికి రాళ్లు, సిలిండర్లు ఎక్కడివి?

## 'నూహ్' హింస ముందస్తు ప్రణాళికే!

**గురుగామ్, ఆగస్టు 2:** రెండు వర్గాల మధ్య చెలరేగిన ఘర్షణలో హర్యానాలోని నూహ్ జిల్లాలో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. అక్కడ చెలరేగిన హింసపై రాష్ట్ర హోం మంత్రి అనిల్ విజ్ మీడియాతో మాట్లాడారు. అది ముందస్తు ప్రణాళిక ప్రకారం జరిగిన హింసగా భావిస్తున్నట్లు చెప్పారు.' ప్రస్తుతం పరిస్థితులు అదుపులో ఉన్నాయి. ఘర్షణలు చెలరేగిన ప్రాంతాన్ని ఎనిమిది సెక్టార్లుగా విభజించి పోలీసులు పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు. అలాగే సిసిటివి ఫుటేజ్‌లను పరిశీలిస్తున్నాం. ఇప్పటి వరకు 41 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశాం. 116 మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నాం. గురుగామ్, రేవారీ, సోహ్నా ప్రాంతాల్లో మరికొందరిని అరెస్టు చేశాం అని చెప్పారు. అలాగే ఈ ఘటనల వెనక ఉన్న సూత్రధారులను గుర్తించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.' ఈ హింసలో మొదట రాళ్ల దాడి, నిప్పంటించడం కనిపించింది. ఇది అప్పటికప్పుడు జరిగింది కాకపోవచ్చు. శాంతియుత పరిస్థితులను దెబ్బతీసేందుకు ముందస్తు ప్రణాళిక ప్రకారం జరిగినట్లు కనిపిస్తోంది. లేకపోతే ఇళ్ల మేడలపై అన్ని రాళ్లు ఎక్కడి నుంచి వచ్చాయి? సిలిండర్లు ఎక్కడివి? అక్కడ అన్నీ సిద్ధంగా ఉన్నాయి. అందుకే ఇక్కడ చెలరేగిన హింస గంటల వ్యవధిలోనే పలు ప్రాంతాలకు వ్యాపించింది. ఫైరింగ్ కూడా జరిగింది. పోలీసు స్టేషన్‌కు కూడా నిప్పంటించారు. వారికి ఆయుధాలు ఎక్కడి నుంచి వచ్చాయి' అని ప్రశ్నించారు. అలాగే రాష్ట్రంలో ప్రజలందరికీ భద్రత కల్పిస్తామని భరోసా ఇచ్చారు. పొరుగున ఉన్న హర్యానాలో హింస చెలరేగడంతో దేశ రాజధాని ఢిల్లీలోని సున్నిత ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. అదనపు బలగాలను మోహరించారు. నూహ్‌లో జరిగిన ఘర్షణలను వ్యతిరేకిస్తూ కొన్ని వర్గాలు నిరసనకు దిగాయి. ఈ ర్యాలీలు ఢిల్లీ వరకు చేరాయి. ఈ క్రమంలో ఈ ర్యాలీలపై స్టే విధించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఇదిలా ఉండగా, హర్యానాలో చెలరేగిన ఘర్షణలో మృతుల సంఖ్య ఆరుకు చేరిందని తెలిపారు.



# విహార యాత్రలో విషాదం

## నౌకలో అదృశ్యమైన మహిళ మృతి

**సింగపూర్, ఆగస్టు 2:** నడి సముద్రంలో క్రూజ్‌షిప్ నుంచి భారతీయ మహిళ అదృశ్యమైన ఘటన విషాదాంతమైంది. ఆమె మృతి చెందినట్లు కుటుంబసభ్యులు వెల్లడించారు. సిసిటివి దృశ్యాలు పరిశీలించిన అనంతరం వారు ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాల్లో తెలియచేశారు. రీటా సహానీ, జాకేశ్ సహానీ భార్యభర్తలు, నాలుగు రోజుల క్రూజ్‌షిప్ విహార యాత్రకు వెళ్లారు. ఇందులో భాగంగా చివరి రోజైన సోమవారం మలేషియాలోని పెనాంగ్ రాష్ట్రం నుంచి సింగపూర్ వస్తుండగా, 70యేళ్ల జాకేశ్ నిద్రలేచే సమయానికి 64 యేళ్ల రీటా గదిలో కనిపించలేదు. దాంతో ఆయన నౌకలోని సిబ్బందికి సమాచారం అందించారు. వారు వెంటనే అప్రమత్తమై తమ ఓవర్‌బోర్డ్ డిటెక్షన్ సిస్టమ్‌ను యాక్టివేట్ చేశారు. నౌక సింగపూర్ జలసంధిలో ప్రయాణిస్తున్న సమయంలో ఏదో సముద్రంలో పడిపోయినట్లు గుర్తించారు. రీటానే జలసంధిలో దూకినట్లు అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై రీటా కుమారుడు అపూర్వ సహానీ సామాజిక మాధ్యమాల వేదికగా స్పందించారు. తన తల్లి జాడ గుర్తించేప్రయత్నాల్లో భాగంగా ప్రధానమంత్రి కార్యాలయం, విదేశాంగ శాఖ సహాయాన్ని కోరారు. అనంతరం మరో పోస్టు చేసిన ఆయన, తన తల్లి మరణాన్ని ధృవీకరించారు.' నౌక నిర్వాహకులు మాకు ఫుటేజ్‌ను షేర్ చేశారని చెప్పారు. గాలింపు కూడా జరుగుతోంది. అలాగే ఆ ఫుటేజ్ ద్వారా మా అమ్మ చనిపోయిందని తెలిసింది' అని పేర్కొన్నారు. దీనిపై సింగపూర్‌లోని భారత కార్యాలయం కూడా స్పందించింది. ఈ ఘటనలపై తాము సహానీ కుటుంబం, సింగపూర్ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు.

# హాలీవుడ్ రేంజ్ దొంగతనం

## పట్టపగలే రూ.100 కోట్లకు పైగా సొత్తు చోరీ



**పారిస్, ఆగస్టు 2:** అత్యంత రదీగా ఉండే ప్రాంతంలో బాగా ఖరీదైన ఆభరణాలు, విలువైన గడియారాలతో ఉండే దుకాణం. అదే సమయంలో అక్కడికి చేరుకున్న ముగ్గురు దొంగలు పట్టపగలే భారీ లూటీకి పాల్పడ్డారు. ఆయుధాలతో వచ్చి ఆ దుకాణంలో ఉన్న వారిని బెదిరించారు. అనంతరం అక్కడ ఉన్న ఆభరణాలు, వాచ్‌లను తమ బ్యాగుల్లో సర్దుకున్నారు. అనంతరం అక్కడి నుంచి క్షణాల్లో పరారయ్యారు. వాటి విలువ రూ.100 కోట్ల నుంచి రూ.180 కోట్ల వరకు ఉంటుందని అంచనావేస్తున్నారు. ఈ ఘటనతో ఖంగుతిన్న ఆ దుకాణం యజమాని పోలీసులను ఆశ్రయించి జరిగిన విషయం వెల్లడించాడు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటన ఫ్రాన్స్‌లో చోటు చేసుకుంది. ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో సినిమాటిక్ స్టైల్లో ఓ భారీ దోపిడీ ఘటన జరిగింది. విలువైన ఆభరణాలు, విలాసవంతమైన గడియారాలు ఉండే పియాజె దుకాణంలోకి ముగ్గురు దుండగులు ప్రవేశించారు. ఈ లగ్జరీ దుకాణంలోకి వెళ్లిన ముగ్గురు వ్యక్తుల చేతుల్లో ఆయుధాలు ఉన్నాయి. వాటితో అక్కడ ఉన్న సెక్యూరిటీ సిబ్బందితోపాటు లోపల ఉన్న దుకాణ సిబ్బందిని బెదిరించారు. దీంతో వారు వెంట తెచ్చుకున్న బ్యాగుల్లో దుకాణంలోని నగలు, డబ్బు, ఇతర ఖరీదైన వస్తువులను నింపుకుని, అక్కడి నుంచి ఉడాయించారు. అయితే ఈ చోరీ సంఘటనలో దుకాణంలో ఉన్న కస్టమర్లు, సిబ్బందికి ఎలాంటి గాయాలు కాలేదని, పారిస్ పోలీసులు వెల్లడించారు. ఈ పియాజె అనే సంస్థ స్విట్జర్లాండ్‌కు చెందినది. రిచ్‌మాంట్ గ్రూప్‌కు అనుబంధంగా ఉండే ఈ పియాజె సంస్థ విలాసవంతమైన గడియారాలు, ఖరీదైన ఆభరణాలను తయారుచేసి అమ్ముతుంది. ఇందులో ఉండే ఒక్కో గడియారం ఖరీదు కనీసం రూ.9 లక్షల నుంచి రూ.10 లక్షలు ఉంటుందని పోలీసులు వెల్లడించారు. ఈ చోరీకి గురైన పియాజె దుకాణం ఫ్రాన్స్ రాజధాని ప్యారిస్‌లోనే అత్యంత రద్దీ ప్రదేశంగా పేరు గాంచిన రూ డెలా ప్రి అనే ప్రాంతంగా జరిగింది. ఈ రూ డెలా ప్రి అనే ప్రాంతంలో మొత్తం అనేక హై ఎండ్ జ్యువెలరీ దుకాణాలు, హై ఎండ్ వాచ్‌లు విక్రయించే దుకాణాలు ఉంటాయి. ఫేమస్ టూరిస్ట్ ప్రాంతం అయిన వెండోమ్, ఈ రూ డె లా ప్రి అనే ప్రాంతానికి దగ్గర్లోనే ఉంటుంది. అయితే గత ఏప్రిల్‌లోనూ ఇలాంటి భారీ దొంగతనం ఈ ప్రాంతంలో జరిగిందని పోలీసులు తెలిపారు. బైక్‌లపై వచ్చిన ముగ్గురు దుండగులు బల్గరీ స్టోర్‌లోకి దూరి కోట్ల విలువైన వస్తువులను దోచుకుని వెళ్లినట్లు వివరించారు.

# దేశంలో కరోనా తాజా కేసులు - 36


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు2:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 36 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,95, 665కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,62,274మంది కోలుకోగా 1474 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31, 917కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,70,155కి చేరగా, 80,21,524మంది వరకు కోలుకున్నారు. 1,48,556 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,109కి చేరింది.

# మణిపూర్ అమ్మాయిల బాధ్యత నాదే

## కర్ణాటక మంత్రి మంచి మనసు



**బెంగళూరు, ఆగస్టు2:** మణిపూర్ శరణార్థుల విషయంలో కర్ణాటక మంత్రి జమీర్ అహ్మద్ మంచి మనసు చాటుకున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా 29 మంది మణిపూర్ అమ్మాయిల బాధ్యతలను తీసుకుంటున్నట్లు ప్రకటించారు. మణిపూర్ అల్లర్ల కారణంఆనే మణిపూర్ నుంచి చాలా మంది ఇతర రాష్ట్రాలకు తరలివెళ్లారు. ఆ రాష్ట్రం నుంచి కొందరు కర్ణాటక చామరాజ్‌పేట సెయింట్ థెరెస్సా విద్యాసంస్థల్లో ఆశ్రయం పొందుతున్నారు. వాళ్లలో 29 మంది చదువుకునే వయసున్న అమ్మాయిలు ఉన్నారు. ఆగస్టు 1వ తేదీన జమీర్ అహ్మద్ పుట్టినరోజు. ఈ సందర్భంగా ఆయన అక్కడికి వెళ్లారు. ఆ అమ్మాయిలతో మాటామంతీ కలిపిన ఆయన వాళ్ల పరిస్థితికి చలించిపోయారు. తక్షణ సాయంగా రూ.2 లక్షలను ప్రకటించారు. వాళ్ల చదువులు పూర్తి కావాలంటే ఏడేళ్లు పట్టొచ్చు. ఈ ఏడేళ్ల కాలంలో వాళ్లకు అయ్యే ఖర్చంతా నేనే భరిస్తా. వాళ్లు ఇక్కడ ఉన్నంతకాలం సురక్షితంగా ఉండవచ్చు అని ప్రకటించారు. జమీర్ అహ్మద్ నేషనల్ ట్రావెల్స్ భాగస్వామ్య యజమాని. చామరాజ్‌పేట నుంచి వరుసగా అయిదు సార్లు ఎమ్మెల్యేగా నెగ్గారాయన. అందులోమూడుసార్లు జెడిఎస్ నుంచి, రెండుసార్లు కాంగ్రెస్ తరఫు నుంచి నెగ్గారు. ప్రస్తుతం హౌజింగ్, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నారాయన.



# ఉక్రెయిన్‌లో ఓడరేవు లక్ష్యంగా రష్యా డ్రోన్ల దాడి

**కీవ్, ఆగస్టు 2:** ఉక్రెయిన్‌లోని ఓడ రేవు, ధాన్యం ఎగుమతులు లక్ష్యంగా రష్యా డ్రోన్లతో దాడి చేసింది. బుధవారం ఉదయం ఉక్రెయిన్ తీరప్రాంతంలోని ఒడెసా నగరానికి దక్షిణంగా ఉన్న ఓడ రేవుతోపాటు ధాన్యం నిల్వ కేంద్రాలపై రష్యా డ్రోన్లతో దాడులకు పాల్పడింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, ధాన్యం నిల్వలు మంటల్లో చిక్కుకున్నట్లు ఆ ప్రాంత గవర్నర్ ఒలేహ్ కీపర్ తెలిపారు. నల్ల సముద్రం మీదుగా అంతర్జాతీయ మార్కెట్‌కు ఆహార ధాన్యాల ఎగుమతుల విషయంలో ఉక్రెయిన్, రష్యాల మధ్య కుదిరిన ఒప్పందం పొడిగింపు నుంచి కొద్ది రోజుల క్రితం రష్యా బయటికొచ్చింది. అప్పటి నుంచి ఉక్రెయిన్‌లోని వ్యవసాయ, మౌలిక వసతులు లక్ష్యంగా రష్యా దాడులను వేగవంతం చేసింది. ఈ క్రమంలోనే తాజా డ్రోన్ దాడి జరిగినట్లు ఉక్రెయిన్ ఆరోపిస్తోంది. బుధవారం ఉదయం నల్ల సముద్రం మీదుగా వచ్చిన డ్రోన్లు డాన్‌బే నది తీరం వెంబడి ఇజ్మాయేల్ వైపు వెళ్లినట్లు ఉక్రెయిన్ మీడియా తెలిపింది. ప్రస్తుతం ఈ ఓడరేవు నుంచే రొమేనియాలోని నల్ల సముద్రం తీరంలో ఉన్న కాన్‌స్టాన్‌టా నగరానికి ఉక్రెయిన్ ధాన్యాన్ని తరలిస్తుంది. రష్యా ధాన్యం ఎగుమతుల ఒప్పందం నుంచి బయటికి వచ్చిన నేపథ్యంలో ధాన్యం రవాణా చేసే పలు విదేశీ ఓడలు ఆదివారం నల్ల సముద్రం గుండా ఇజ్మాయేల్ పోర్టుకు చేరుకున్నాయని ఉక్రెయిన్ మీడియా తెలిపింది. ఈ క్రమంలో రష్యా దాడులు చేసి వాటిని అడ్డుకోవాలని చూస్తుందని ఉక్రెయిన్ ఆరోపించింది. గత కొద్ది రోజులుగా మాస్కోపై ఉక్రెయిన్ డ్రోన్ల దాడులకు పాల్పడుతోంది. ఆదివారం ఉదయం మాస్కో విమానాశ్రయంపై డ్రోన్ల దాడి జరిగింది. ఈ ఘటనలో రెండు ఆఫీస్ టవర్లు దెబ్బతిన్నట్లు రష్యా పేర్కొంది.

# సింగపూర్ మంత్రి జీతం నిలిపివేసిన ప్రధాని లీ



**సింగపూర్,ఆగస్టు 2:** సింగపూర్‌ప్రధాని భారతీయ సంతతికి చెందిన రవాణా మంత్రి ఎస్ ఈశ్వరన్ మంత్రిపదవినుంచి తప్పించారు. అంతేకాకుండా ఆయన జీతాన్ని సైతం నిలిపివేసారు. ఆయనపై అవినీతి కేసులు దర్యాప్తుజరుగుతుండటం, ఆయనన్ను గతనెలలోనే అవినీతికి సంబందించి అరెస్టుచేయడంతోప్రధాని లీ ఈ చర్యలు తీసుకున్నారు.సింగపూర్‌ను ఇటీవల కుదిపివేసిన అవినీతి కుంభకోణాలపై ప్రధాని లీ పార్లమెంటులోప్రసంగ్గఇంచారు. సింగపూర్ వాస్తవానికి అవినీతి రహిత సుస్థిర రాజకీయాలు నడిచే దేశంగా పేరుంది. ఇటీవలికాలంలో అవినీతి కుంభకోణాలు పెరిగిపోయాయి. 61 ఏళ్ల ఈశ్వరన్‌తోపాటు ఇద్దరు పార్లమెంటుసభ్యులు రాజీనామాలు కూడా అవినీతి ఆరోపణలపైనే జరిగాయి. స్పీకర్ తాన్‌చువాన్‌జిన్, చెంగ్‌లీహుయిలకు ఉన్న వివాహేతర సంబంధాలుకూడా వారి పదవకులకు ఎసరుపెట్టాయి. ఈశ్వరన్‌కు నెలకు 6300 డాలర్ల జీతం ఉంటుంది. తదుపరి ఉత్తర్వులు వెలువడేంతవరకూ ఈ జీతం నిలిపివేస్తున్నట్లు లీ చెప్పారు. వార్షిక ప్రాతిపదికన చూఐస్తే 8.20 లక్షల డాలర్లుగా ఉంది. సింగపూర్ అవినీతి నిరోధక చర్యల విచారణ బ్యూరో గతజులై 11వ తేదీ ఆయన్ను అరెస్టుచేసింది. అయితే ప్రస్తుతం ఆయన బెయిల్‌పై ఉన్నారు. అంతేకాకుండా గైర్హాజరు కింద ప్రభుత్వం పరిగణించింది. బిలియనీర్ ఆంగ్‌బెంగ్‌సెంగ్ ఫార్ములా వన్ రేసింగ్ తెచ్చిన బిలియనీర్‌తో అనేక అవకతవకలు చేసారని ఆయనపై ఆరోపణలున్నాయి. ఒక మంత్రికి ఉన్న రాజకీయ సంబంధాలు, ఒక ప్రభుత్వ ఉద్యోగికి ఉన్న సంబంధాలను దర్యాప్తుచేయాల్సి ఉందని, అందువల్లనే ఈనిర్ణయం తీసుకున్నట్లు ప్రధాని చెప్పారు. సిపిఐబి డైరెక్టర్ కూడా తనవద్దకు వచ్చి ఈశ్వరన్‌కేసు వివరాలు అందించారని, అంతేకాకుండా మంత్రి హోదాలో ఉన్నందున ఆయన్ను విచారించేందుకు అనుమతులు కూడా కోరారన్నారు. ఈశ్వరన్ సిపిఐబి 11వ తేదీ అరెస్టుచేసి తదనంతరం బెయిల్‌పై విడుదలచేసింది. విచారణపూర్తిచేసి సిపిఐబి తన నివేదికను అటార్నిజనరల్ ఛాంబర్స్‌కు అందించిన తర్వాత ఏంచేయాలన్నది నిర్ణయిస్తామని ప్రధాని వివరించారు.కనీసం పదిమందికిపైగా ఎంపిలు సిపిఐబి విచారణలపై ప్రశ్నలు గుప్పించారు. టాన్ చెంగ్ ఇతరులపై ఉన్న వివాహేతర సంబంధాల వ్యవహారాలపై విచారణలు జరిగిన తర్వాత చర్యలు తప్పనిసరి అయ్యాయన్నారు. అంతేకాకుండా వారికి ఎలాంటి ఇబ్బందులులేని నిష్క్రమణ ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలిపారు. అయితే టాన్, చెంగ్ ఇప్పటికీ వారి వ్యవహారశైలి మార్చుకోలేదని అందువల్లనే వారిపై చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని ప్రధాని వివరించారు.

# మణిపూర్‌లో 3 నెలల్లో 30 మంది మిస్సింగ్

**ఇంఫాల్, ఆగస్టు 2:** కోచింగ్ క్లాసులకు వెళ్లిన స్టూడెంట్ ఇంటికి తిరిగి రాలేదు. ఉదయం ఎప్పట్లాగే పనికి వెళ్లిన వ్యక్తి సాయంత్రం ఇంటికి చేరుకోలే, విధుల్లో భాగంగా రోడ్డెక్కిన ఓ జర్నలిస్టు ఏమైపోయాడో తెలియదు ఇలా ఒకరిద్దరు కాదు, మూడు నెలల్లో 30 మంది



కనిపించకుండా పోయారు. అల్లర్లతో అట్టుడికిన మణిపూర్‌లో జరిగిన ఘోరాలివి. మూడు నెలలుగా కొనసాగుతున్న హింసాత్మక ఆందోళనలలో చోటు చేసుకున్న ఘోరాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. రాష్ట్రంలో ఎంతోమంది కనిపించకుండా పోయారని, వారంతా ఏమయ్యారో తెలియదని అంటున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా ఉపయోగం లేకుండా పోయిందని బాధితులు చెబుతున్నారు. అల్లర్లకు సంబంధించి ఇప్పటి వరకు సుమారు 6వేల జీరో ఎఫ్ఐఆర్‌లు నమోదయినట్లు అధికార వర్గాల సమాచారం. కుటుంబానికి ఆధారమైన కొడుకు కనిపించకుండా పోవడంతో దిక్కులేనివారిమయ్యామంటూ ఓ జర్నలిస్టు తల్లి వాపోయారు. రెండు నెలల క్రితం స్నేహితుడితో కలిసి వెళ్లిన జర్నలిస్ట్ ఆటమ్ సమరేంద్ర సింగ్ ఇంటికి తిరిగి రాలేదు. ఇప్పటికీ అతని ఆచూకీ గుర్తించలేకపోయామని పోలీసులు తెలిపారు. నీట్ కోచింగ్ క్లాసులకు వెళ్లిన పదిహేడేళ్ల కూతురు ఇంటికి తిరిగిరాలేదని ఆమె తల్లి వాపోయింది. జులై 6న బాయ్‌ఫ్రెండ్‌తో కలిసి వెళ్లిందని, సాయంత్రం అవుతున్నా ఇంటికి రాకపోవడంతో ఫోన్ చేశానని చెప్పింది. ఎక్కడున్నావని అడిగితే నంబోల్‌లో ఉన్నట్లు భయపడుతూ చెప్పిందని, అక్కడేం చేస్తున్నావని అడుగుతుండగానే ఫోన్ కట్ అయిందని వివరించింది. దీంతో భయాందోళనకు గురై పోలీసులను ఆశ్రయించామని ఆ తల్లి తెలిపారు. తన కూతురు బాయ్‌ఫ్రెండ్‌తో కలిసి బైక్‌పై నంబోల్ వెళ్లినట్లు ఓ సిసిటివి ఫుటేజీలో రికార్డైందని పోలీసులు చెప్పారన్నారు. ఆపై తన కూతురు ఎక్కడుందో తెలుసుకోవడం సాధ్యం కావడంలేదని, ప్రాణాలతో ఉందో లేదో కూడా తెలియదని వాపోయారు. బాధితురాలితో పాటు వెళ్లిన యువకుడు కూడా కనిపించకుండా పోయాడని, అతడి ఫోన్‌లో వేరే సిమ్ వేసి వాడుతున్నారని సైబర్ క్రైమ్ పోలీసులు గుర్తించారు. ఇంఫాల్ వ్యాలీ మెయిన్ రోడ్‌కు పది కిలోమీటర్ల దూరంలోని టిడ్డిమ్ రోడ్‌లో ఆ ఫోన్ లొకేషన్‌ను పోలీసులు గుర్తించారు. అయితే అక్కడికి వెళ్లేందుకు పోలీసులు భయపడుతున్నారని బాధిత యువతి తల్లి చెప్పారు. మరోవైపు అల్లర్లలో చనిపోయిన వారి మృతదేహాలను ఇంఫాల్‌లోని వివిధ ఆసుపత్రుల మార్చురీల్లో ఉన్నాయని, వాటిని సామూహిక ఖననం చేసేందుకు అనుమతివ్వాలని అధికారులను కోరినట్లు ట్రైబల్ లీడర్స్ ఫోరమ్ నేతలు చెబుతున్నారు.

# నుహ్ హింసపై ఢిల్లీలో 30 కేంద్రాల్లో భజరంగ్‌దళ్ నిరసనలు

**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** హర్యానాలో జరిగిన మతఘర్షణలపై విహెచ్‌పి,భజరంగ్‌దళ్ విభాగాలు భారీ ఎత్తున నిరసనలు లేవదీసాయి. దేశరాజధాని న్యూఢిల్లీలో కనీసం 30 ప్రాంతాల్లో భారీ ఎత్తున ర్యాలీలునిర్వహించాయి. ఈర్యాలీలను గమనించిన సుప్రీంకోర్టు సిసిటివి కెమేరాలు, కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటుచేయాలని ఆదేశించింది. ర్యాలీల్లో ఎలాంటి హింసలేకుండా చర్యలు చేపట్టాలని, అంతేకాకుండా విద్వేష ప్రసంగాలను కూడా కట్టడిచేయాలని, అవసరమైతే పారామిలిటరీ సిబ్బందిని దించి చర్యలుచేపట్టాలని ఆదేశించింది. ర్యాలీల్లో ప్రతి అంశాన్ని రిపోర్టుచేసేందుకు సిసిటివి నిఘా వ్యవస్థను ఏర్పాటుచేయాలని సూచించింది. విహెచ్‌పి బజరంగ్‌దళ్ విభాగాలు ఢిల్లీలోని 30 ప్రాంతాల్లో ర్యాలీలునిర్వహించాయి. హర్యానాలో చోటుచేసుకున్న హింసపై తీవ్ర నిరసనను ప్రకటించాయి. ఈర్యాలీల్లో జాతీయ దర్యాప్తుసంస్థ విచారణచేయాలని నిరసనకారులు డిమాండ్‌చేసారు.



కాగా హర్యానా హింస సంఘటనలన్నీ సుప్రీంకోర్టువద్దకు చేరాయి. పిటిషనర్ల కౌన్సెల్ సియుసింగ్ జస్టిస్ అనిరుద్ధబోస్ బెంచ్‌వద్ద దాఖలుచేసి అత్యవసర విచారణకు కోరారు. అయితే జస్టిస్‌బోస్ పిటిషనర్‌నున చీఫ్‌జస్టిస్‌వద్దకువెళ్లాలని సూచించారు. ఈ సమయంలోనే 370వ అధికరణం రద్దుకు సంబంధించిన పిటిషన్లను ధర్మాసనం విచారణచేస్తోంది. భోజన విరామసమయంలో పిటిషనర్ చీఫ్‌జస్టిస్‌కు విజ్ఞప్తిచేయడంతో కట్టుదిట్టమైన ఆదేశాలు జారీచేసారు. పిటిషన్ల దరఖాస్తులుపరిశీలించిన చీఫ్‌జస్టిస్ విచారణకోసం ప్రత్యేక బెంచ్‌ను ఏర్పాటుచేసారు. జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ ఎస్‌విభట్టిలతో కూడిన బెంచ్ ఈ పిటిషన్‌ను విచారిస్తుందని ప్రకటించారు.

రాజధాని ఢిల్లీకి 80 కిలోమీటర్లదూరంలో ఉన్న నుహ్‌లో విహెచ్‌పి, భజరంగ్‌దళ్ రాలీలపై జరిగిన విధ్వంసంపై ఢిల్లీలో భారీ నిరసనలు వ్యక్తం అయ్యాయి. రాళ్ల రువ్వడంతో సుమారు 2500 మందివరకూ ఒక దేవాలయంలో తలదాచుకున్నారు. ఈసంఘటనలపై ఎన్ఐఎ వంటి సంస్థలు దర్యాప్తుచేసి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని పిటిషనర్‌కోరడంతో ప్రత్యేక బెంచ్ ఏర్పాటుచేసారు.

# భయంతో వణుకుతున్న విపక్షాలు

## గుంట నక్కల మాటలు నమ్మొద్దు: సజ్జల

## నాలుగేళ్ల పాలనలో అన్ని రంగాలలో అభివృద్ధి : సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త:** ఆంధ్రరాష్ట్ర ప్రజలంతా సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అమలుచేస్తున్న పథకాలను హర్షిస్తుంటే ప్రతిపక్షాలకు భయం పట్టుకుందని, ఎన్నికలు సమీపిస్తున్న వేళ గుంట నక్కలు చెప్పే మాటలను నమ్మకూడదని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని



జగ్గయ్యపేట-చిల్లకల్లు ఫోర్‌లైనర్ రోడ్డును ప్రారంభిస్తున్న ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

ఉదయభాను ఆధ్వర్యంలో బుధవారం పలు అభివృద్ధి-సంక్షేమ పథకాల ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది. ముఖ్యఅతిధిగా ప్రభుత్వ సలహాదారు సజ్జల, ఆత్మీయ అతిధిగా నందిగామ ఎంఎల్ఏ డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పాల్గొన్నారు. జగ్గయ్యపేట-చిల్లకల్లు మధ్య దాదాపు 5 కిలోమీటర్ల మేరకు రూ.14 కోట్ల నిధులతో నిర్మించిన ఫోర్‌లైన్ రోడ్డును సజ్జల ప్రారంభించారు. ప్రభుత్వవిప్ ఉదయభాను జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను కార్యకర్తలు నిర్వహించారు. విజయవాడ మణిపాల్ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉక్కు కళావేదికలో ఉచిత మెగా వైద్యశిబిరం, అలాగే పట్టణంలోని నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం వద్ద నిరుపేదల ఆకలితీర్చే నిరంతర రాజన్న ఉచిత భోజన శిబిరాన్ని సజ్జల, డాక్టర్ జగన్మోహనరావు ప్రారంభించారు. తొలుత విప్ ఉదయభాను నివాసం నుండి నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో బైక్, కార్ల ర్యాలీ నిర్వహించారు. బైపాస్ రోడ్డు వద్ద డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు అలంకరించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చిల్లకల్లు-జగ్గయ్యపేట ఫోర్‌లైనర్ రహదారిని ప్రారంభించారు. పట్టణంలోని ఉక్కు కళావేదికలో మణిపాల్ ఆసుపత్రి సిబ్బంది సహకారంతో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. తదనంతరం నియోజకవర్గ పార్టీ కార్యాలయం వద్ద రాజన్న ఉచిత భోజన శిబిరాన్ని ప్రారంభించారు. ఎన్టిఆర్ విగ్రహ కూడలిలో వాహనంపై ఏర్పాటుచేసిన వేదికకు విప్ ఉదయభాను అధ్యక్షత వహించారు. సభలో గండ్రాయి గ్రామ అభిమానులు ఏర్పాటుచేసిన 100 కిలోల భారీ కేక్‌కు కట్‌చేసి పంచిపెట్టారు. మోరె వినోద్, శేషం ప్రసాదు భారీ గజమాలతో ఉదయభానును సత్కరించారు. సభలో ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మరో తొమ్మిది నెలల్లో ఎన్నికలు వస్తున్నాయని, ప్రజల వద్దకు కొందరు గుంటనక్కలుగా వస్తారని, వారి మాటలు విని మోసపోకూడదని అన్నారు. గతంలో చంద్రబాబునాయుడు ఎన్నికల కమిషన్‌ను అడ్డుపెట్టుకొని కుయుక్తులు పన్నారన్నారు. ఐదేండ్లు పరిపాలించిన చంద్రబాబు ప్రజలకు చెప్పుకోతగిన ఒక్క పథకం కూడా లేదన్నారు. అన్నక్యాంటీన్లలో అంతా దోపిడి జరుగుతుందని ఆరోపించారు. కరోనా సమయంలో కూడా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకున్న సిఎం జగన్మోహనరెడ్డి సంక్షేమ పథకాలు అందించారని గుర్తుచేశారు. 2029 ఎన్నికల్లో కూడా విజయం సాధించేనాటికి దేశంలో ఆ ంధ్రప్రదేశ్ అన్నిరంగాల్లో మొదటి స్థానంలో ఉంటుందన్నారు. వైఎస్ఆర్‌కు, జగన్మోహనరెడ్డికి అత్యంత ఆత్మీయుడైన ఉదయభానుకు తగిన ప్రాధాన్యత తప్పకుండా ఉంటుందని ఆయన అన్నారు. సభలో ప్రభుత్వవిప్ ఉదయభాను మాట్లాడుతూ నియోజకవర్గంలో కోట్లాది రూపాయల నిధులతో అసంఖ్యాక అభివృద్ధి పనులు చేశామన్నారు. పారిశ్రామికరంగంతోపాటు జాతీయ రహదారి కలిగివున్న జగ్గయ్యపేట ప్రాంతంలో ప్రమాదాల నివారణకు ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు, చెరువు అభివృద్ధికి, యర్రకాల్వ ప్రక్షాళనకు తదితర మౌళిక వసతుల కల్పనకు రూ.15 కోట్లు సమకూర్చాలని సజ్జల సహకారాన్ని కోరారు. పాసింజర్ రైలు ఏర్పాటు గురించి కూడా సిఎం దృష్టికి తీసుకువెళ్ళాలన్నారు. కాగా లేబర్ కార్యాలయంలో భవన నిర్మాణ రంగ కార్మికులకు సంబంధించి పెండింగ్‌లోవున్న డెత్, డెలివరీ, పెళ్ళి కానుకలు మొత్తం 250 ఫైళ్ళ సమస్యలను సిఎం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరింపజేయాలని యూనియన్ అధ్యక్షులు నీలకంఠ శివ ప్రసాద్, సభ్యులు వి శ్రీను, చిట్యాల మల్లయ్య, మళ్ళ రామారావు, వి యాదగిరి, వి శ్రీను విప్ ఉదయభాను ద్వారా వినతిపత్రాన్ని సజ్జలకు సమర్పించారు. రాష్ట్ర వికలాంగుల సంక్షేమశాఖ ద్వారా నియోజకవర్గంలోని 11 మంది దివ్యాంగులకు మంజూరుచేసిన స్కూటీలను సజ్జల చేతుల మీదుగా పంపిణీచేశారు. కార్యక్రమాల్లో మాజీ కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌చైర్మన్స్ తుమ్మల ప్రభాకర్, హఫీజున్నీసా ఫిరోజ్‌ఖాన్, యార్డు చైర్మన్ ముత్తినేని విజయశేఖర్, వైస్‌చైర్మన్ మానేపల్లి నాగబ్రహ్మం, కనకదుర్గమ్మ దేవస్థాన ధర్మకర్త నంబూరి రవి, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విప్ ఉదయభాను నివాసంలో జరిగిన పుట్టిన రోజు వేడుకకు పార్టీ నాయకులు, శ్రేణులు, పలు శాఖల అధికారులు, సిబ్బంది తరలిరాగా నివాసం కిక్కిరిసిపోయింది. సర్కిల్ పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భారీ బందోబస్తు నిర్వహించారు.

# వైఎస్సార్సీకి ప్రజలపై శ్రద్ధ లేదు

## వరద ప్రాంత బాధితులను పట్టించుకున్న దాఖలాల్లేవు :

## పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ గౌతం

**అమలాపురం,ఆగష్టు 2, (ప్రభాతవార్త):** వైసిపి పాలకులకు ప్రజలపై ఏమాత్రం శ్రద్ధ లేదని దోచుకోవడం, దాచుకోవడానికే వారి వారి అధికారాన్ని ఉపయోగించు కుంటున్నారని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ పేర్కొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ కోఆర్డినేటషన్ కమిటీ సమావేశం అమలాపురంలో జరిగింది. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒంటెద్దు బాబి స్వగృహం వద్ద జరిగిని విలేకర్ల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన గౌతమ్ మాట్లాడారు. జిల్లాలో ఇద్దరు మంత్రులు, ఇద్దరు ఎంపిలు, ఆరుగురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఉండి కూడా ఈ జిల్లాకు ఏం సాధించారని ప్రశ్నించారు. ఇటీవల సంభవించిన ఏ ముంపు ప్రాంతాన్ని సందర్శించ లేదని వరద ప్రాంత బాధితులను పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శించారు. మంచినీళ్లు తప్ప నా అన్న వాళ్లు ఎవరు అధికార పార్టీ నుంచి పట్టించుకున్న వాళ్లు లేరని బాధితులను వారి మానానికి వారిని వదిలేశారన్నారు. కనీసం సీఎం కూడా ఒక చోట కూడా వరద ప్రాంతాల్లో సందర్శించ లేదని అన్నారు. ఓట్లేసి ఓట్లు వేయించుకుని గెలిచిన ప్రజలతో ఇక పని ఏం ఉందిలే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పుడు ప్రవేశపెడుతున్న పథకాలతో పాటు మరో పథకం కూడా వైసిపి పాలకుల వద్ద ఉందని ఆ పథకం ఎన్నికల్లో ఓట్లును కొనుగోలు చేసే పథకమని అదే వారి ధైర్యంగా భావిస్తున్నారని గౌతమ్ ఆరోపించారు.



ప్రజలు ఆలోచించమని కాంగ్రెస్ పార్టీ గా కోరుతోందని ప్రజలు సమిష్టిగా ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. కోనసీమ రైల్వేకి కనీసం 25శాతం గ్రాంట్ కూడా తీసుకురాలేని ఈ ప్రజా ప్రతినిధులకు ప్రజలు అధికారం మీకు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. జిల్లాకు చెందిన ఈ ప్రజా ప్రతినిధులు అంతా కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్‌కు రాష్ట్రం వాటా 25శాతం గ్రాండ్ని సిఎంను అడగలేరా అని ప్రశ్నించారు. దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కొడుకుగా జగన్‌కు ఎమోషనల్‌గా అవకాశం ఇచ్చారని అయితే దివంగత రాజశేఖర్‌రెడ్డి ఏ రోజు మతతత్వాన్ని బలపరచడానికి స్వచ్ఛందంగా మద్దతు ఇచ్చే దౌర్భాగ్య పార్టీ దేశంలో ఒక వైసిపి మాత్రమేనని పేర్కొన్నారు. రాష్ట్రంలో పాలకులకు వ్యక్తిగత ప్రయోజనాలు తప్ప రాష్ట్ర ప్రజల బాగు అవసరం లేదని ధ్వజమెత్తారు. ఎన్నికల్లో వైసిపికి జగన్ తల్లి విజయమ్మ క్రైస్తవ సోదరుడిగా జగన్ ఓట్లు దండుకున్నారని కనీసం మానవతా వాదిగా కూడా మణిపూర్ సంఘటనను ఖండించ లేని దౌర్భాగ్య స్థితి ఉందని విమర్శించారు. మోడీకి బిజెపికి వంత పాడటమే వైసిపి ప్రభుత్వం పనిగా పెట్టుకుందని అన్నారు. కాంగ్రెస్ పడిలేసిన కెరటం అని రానున్న 2024లో కేంద్రంలో అధికారంలోకి వచ్చే పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని , దేశ సమైక్యత కావాలంటే కాంగ్రెస్ రావాలని గౌతమ్ పిలుపు నిచ్చారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డిసిసి అధ్యక్షుడు కామన ప్రభాకర్ మాట్లాడుతూ చమురు సంస్థల నుంచి వచ్చే సిఎస్ఆర్ గ్రాంట్‌నుస్థానిక సమస్యల పరిష్కారానికి వినియోగించడం లేదని ఆ రాయల్టీని దోచుకుంటున్నారని పాలకులపై విమర్శించారు. కనీసం ప్రతిపక్షాలు కూడా నోరు మెదపడం లేదని ఇందుకు వారంతా అవగాహనతో వాటాలు పంచుకుంటున్నారన్నారు. మట్టి, ఇసుక, గ్రావెల్ అయిన కాడికి దోచుకుంటున్నారని, అధికారులు కూడా వైసిపి కార్యకర్తలుగా తయారయ్యారని విమర్శించారు. సమస్యలపై జిల్లా కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని, గ్రామ గ్రామాన కాంగ్రెస్ ప్రజలు పక్షాన పోరాటం చేస్తు ఒదని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీకి ఇంచార్జులు వ్యవస్థ రద్దయ్యిందని నియోజకవర్గాల వారీగా సమన్వయ కమిటీలను నియమించామన్నారు. నియోజకవర్గ సమన్వయ కమిటీ కన్వీనర్లు మండపేట గెద్దం సురేష్‌బాబు, అమలాపురం మహ్మద్ ఇస్మాయిల్ అరిఫ్, రాజోలు ముషిని రామకృష్ణారావు, పి.గన్నవరంకు సంబంధించి సంగీత సత్యనారాయణ, రామచంద్రపురంకు సంబంధించి మచవరపు శివనారాయణ ఇందులో పాల్గొన్నారు.

# జనగామ సీటుపై బిఆర్ఎస్‌లో ఆడియో లీక్ కలకలం!

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జనగామ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌లో ఆడియో లీక్ బుధవారం కలకలం సృష్టించింది. జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి, నర్మెట జడ్పీటీసీ శ్రీనివాస్ మధ్య జరిగిన ఫోన్‌కాల్ సంభాషణ లీక్ కావడంతో జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. జనగామ జిల్లాకు చెందిన బీఆర్ఎస్ టికెట్‌ను ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి కాకుండా పల్లారాజేశ్వర్‌రెడ్డి లోకల్ వ్యక్తి కాబట్టి అతనికి సపోర్ట్ చేద్దామని జడ్పీచైర్మన్ వ్యాఖ్యానించడం, పల్లాకు టికెట్ ఇవ్వాలని సీఎం కేసీఆర్‌కు వినతిపత్రం ఇద్దామని, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి నాన్‌లోకల్ వ్యక్తి కాబట్టి పల్లాకు మద్దతు ఇద్దామని ఫోన్‌కాల్‌లో సంభాషించారు. జనగామ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి వ్యతిరేకంగా టికెట్ ఇవ్వవద్దని అంటుండగా, మరోవైపు ముత్తిరెడ్డి కుమార్తె బహిరంగంగా తనతండ్రిపై కేసులు పెట్టి భూవివాదం జరుగుతుండగా ప్రస్తుతం జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి, జడ్పీటీసీ శ్రీనివాస్ మధ్య జరిగిన ఫోన్‌కాల్ సంభాషణ జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

# రైల్వే అభివృద్ధిలో సిబ్బంది సేవలు శ్లాఘనీయం

## ఉద్యోగ విరమణ గావించిన వారికి బకాయిలను పంపిణీ చేస్తున్న డిఆర్ఎం మనీష్ అగర్వాల్

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 2 ప్రభాతవార్త:** భారతీయ రైల్వే అభివృద్ధిలో సిబ్బంది సేవలు శ్లాఘనీయమని డిఆర్ఎం మనీష్ అగర్వాల్ పేర్కొన్నారు. రాయలసీమ జిల్లాల పరిధిలోని, దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో జులై మాసంలో సాధారణ/అసాధరణ పద్దతులు ద్వారా ఉద్యోగ విరమణ గావించిన వారికి బకాయిలను పంపిణీ చేసే కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక డిఆర్ఎం కార్యాలయంలోని నూతన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సాధారణ పద్దతిలో ఉద్యోగ విరమణ గావించి 20 మంది సిబ్బందికి రూ.7 కోట్ల, 21 లక్షల, 56వేల, 485 రూపాయలను, అలాగే సాధారణ, స్వచ్ఛంద పదవీ విరమణ గావించిన ముగ్గురితోపాటు, 2018లో సాధారణ



పద్దతిలో ఉద్యోగ విరమణ గావించిన ఒకరికి, సర్వీసులో మృతి చెందిన ఐదుగురికి కలిపి మొత్తం 09 మందికి కలిపి రూ.01 కోటి, 91 లక్షల 86 వేల, 530లు వెరసి మొత్తం 29 మంది రైల్వే సిబ్బందికి 9 కోట్ల, 13 లక్షల, 43 వేల, 015ల బకాయిలను, రైల్వే అభివృద్ధికి తమ విశిష్ట సేవలు అందించినందులకు గాను జ్ఞాపకంగా మెమెంటో జ్ఞాపికలను డిఆర్ఎం మనీష్ అగర్వాల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ డిఎఫ్ఎం కుందా ప్రదీప్‌బాబు, సీనియర్ డిపిఓ జయశంకర్ చౌహాన్‌లు మాట్లాడుతూ.. గత దశాబ్దం క్రితం వరకు రైల్వేలో ఉద్యోగ విరమణ గావించిన వారికి డిఆర్ఎంలు బకాయిలను పంపిణీ చేసే వారిని, క్రమేణా ఆ విధానాన్ని స్వస్తి పలకడంతో అనేక మంది అసంతృప్తి వ్యక్తం చేసేవారన్నారు. రైల్వే వ్యవస్థలో డిఆర్ఎం డివిజన్‌కు తండ్రి లాంటి వారిని, ప్రతి కార్మికుడికి డిఆర్ఎం చేతుల మీదుగా వారి బకాయిలను స్వీకరించాలనే అభిలాష ఉంటుందని, మీరే పంపిణీ చేయడం సముచితంగా ఉంటుందని డిఆర్ఎం మనీష్ అగర్వాల్‌కు వివరించగానే, అందుకు ఆయన సానుకూలంగా స్పందించడం, ఆనందంగా అంగీకరించడం విశేషమన్నారు. దశాబ్ద కాలం అనంతరం జులై మాసంలో ఉద్యోగ విరమణ గావించిన వారికి డిఆర్ఎం మనీష్ అగర్వాల్ తన స్వహస్థాలతో సిబ్బందిని బకాయిలను పంపిణీ చేయడం ఆనందదాయకం అన్నారు. ఉద్యోగ విరమణ పత్రాల్లో అక్షర దోషాలు ఉంటే తగిన ఆధారాలతో తమ తమ కార్యాలయంలో సంప్రదించి సరిచేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిపిఓ సెల్వకుమార్, ఏడిఎఫ్ఎం రవికుమార్, పర్సనల్, అకౌంట్స్ విభాగాలకు చెందిన మాబూ, రాజేశ్వరిబాయ్, చంద్రశేఖర్, మీనాకుమారి, చెంచురెడ్డి, ఖాదర్‌వలీ, రాజశేఖర్, వినయ్‌కుమార్, సెంథిల్‌కుమార్, ఆదం, తదితరులు పాల్గొన్నారు.

# నిన్నటి గుడుంబా అడ్డాలే నేటి గంజాయి డెన్‌లు!

## రెచ్చిపోతున్న గంజాయి మాఫియా - విద్యార్థులను స్మగ్లర్లుగా మారుస్తున్న వైనం

**హైదరాబాద్ ఆగస్టు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గంజాయి మాఫియా మరోసారి రెచ్చిపోసాగింది. నిన్నటివరకు గుడుండా అడ్డాలుగా వున్న ప్రాంతాలు నేడు గంజాయి డెన్‌లుగా మారిపోయాయి. విద్యార్థులు, వ్యసనపరులే లక్ష్యంగా సాగుతున్న గంజాయి మాఫియా కార్యకలాపాలను నివారించడంలో పోలీసు, అబ్కారీ శాఖ సమిష్టిగా పోరు సాగించక పోవడంతో యువత మత్తులో జోగుతూ తమ జీవితాలను చేతులారా పాడుచేసుకుంటోంది. విద్యార్థులను, యువతను ఒక పథకం ప్రకారం మొదట వ్యసనపరులుగా మారుస్తూ ఆనక వారిని స్మగ్లర్లుగా తయారు చేస్తున నేరగాళ్ల హల్‌చల్ ఇటీవల కాలంలో మరింత పెరిగింది. ఎపి, ఒడిషా, ఛత్తీస్‌గడ్ రాష్ట్రాల నుంచి కొందరు విద్యార్థులు గంజాయిని హైదరాబాద్‌కు స్మగ్లింగ్ చేస్తూ పట్టుబడిన ఉదంతాలు మాఫియా డాన్‌ల బరితెగింపుకు అద్దం పడుతోంది.

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో పాటు మరికొన్ని పట్టణాలు గంజాయి మాఫియా డాన్‌లకు సురక్షిత స్థావరాలుగా మారుతున్నాయి. ఇటీవల కాలంలో హైదరాబా ద్‌తో పాటు వరంగల్ సహా మరికొన్ని ప్రాంతాలలోని గంజాయి స్మగ్లర్లు వరుసగా పట్టుబడుతుండడం, ఇందులో అత్యధికులు ఇంటర్, డిగ్రీ విద్యార్థులే వుండడం కల కలం రేపుతోంది. గతంతో పోలిస్తే ప్రస్తుతం గంజాయి విక్రయాలు భారీగా పెరిగినట్లు పోలీసు గణాంకాలు చెబుతునా న్నయి. ఇదివరకు గుడుంబా మహమ్మారి యువ తతో పాటు మధ్య తరగతి ప్రజలను పాడు చేయగా ఇప్పుడు ఆ స్థానాన్ని గంజాయి ఆక్రమించిందని చెప్పాలి. గతంలో గుడుంబా అడ్డాలుగా వున్న ప్రాంతాలుగా పే పొందిన ధూల్‌పేట్, శివార్లలోని నానక్‌రాంగూడ సహా ఇంకొన్ని బస్తీలు నేడు గంజాయి స్మగ్లర్ల కార్యకలాపాలకు కేరాఫ్‌గా మారడం చెప్పుకోదగ్గ అంశం. దశాబ్దాల పాటు కొనసాగిన గుడుంబా వేలాది మందిని బలికొనగా దీనిని నివారించడంలో దాదాపు విజయం సాధించిన అబ్కారీ, పోలీసు విభాగాలు ఇప్పుడు ఇదే గంజాయి విషయం లో ఉక్కుపాదం మోపలేక పోవడం సర్కారుకు చెడ్డపేరు తెచ్చిపెడుతోంది. రాష్ట్రంలో గంజాయి ఎపి, ఒడిషాల నుంచి రోడ్డు, రైలు మార్గాలలో రవాణా అవుతోంది.

ఎపి నుంచి కిలో వెయ్యి రూపాయల నుంచి 1500 రూపాయలకు గంజాయి కొంటున్న ఇక్కడి స్మగ్లర్లు దీనిని కిలో నాలుగు వేల రూపాయల నుంచి ఐదు వేల రూపాయల వరకు అమ్ముతున్న స్మగ్లర్లు దండిగా సంపాదిస్తున్నారు. అల్లం, వెల్లులితో పాటు బెల్లం, ఉల్లిపాయలు ఇతర వస్తువుల మధ్య గంజాయిని చక్కగా ప్యాకింగ్ చేసి ఇక్కడకు తరలిస్తున్నారు. దీనిని విద్యార్థులు, గంజాయి వ్యసనసరుల కోసం పది గ్రాముల ప్యాకెట్‌లను తయారు చేస్తున్న స్మగ్లర్లు వీటిని 80 రూపాయల నుంచి వంద రూపాయల వరకు అమ్ముతున్నారు. ఈ గంజాయి ప్యాకెట్లు ఎక్కువగా విద్యార్థులు, వ్యసనపరులు కొంటున్నారు. ఇదే సమయంలో ఈ గంజాయి ప్యాకెటు మురికి వా డల్లో కూడా బాగానే అమ్ముతుండడం గమనార్హం. ఇక గంజాయి రవాణ మొదట హైదరాబాద్‌కు ఆ తరువాత రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాలకు రవాణా అవుతోంది. గ ంజాయి డెన్‌లకు బాస్‌లుగా వున్న వారు గతంలో గుడుంబా వ్యాపారం చేసిన వారే కావడం గమనార్హం. ఇదే సమయంలో కొత్తవారు కూడా ఇందులో పాలు పంచు కుంటున్నారు. నగరంలోని ధూల్‌పేట్, నానక్‌రాంగూడ, విద్యానగర్, కాటేదాన్, హైటెక్ సిటీతో పాటు అన్ని పారిశ్రామిక వాడలు, భవిష్యత్ ఐటి నగరంగా పేరొందిన వరంగల్, ఇతర నగరాలలో కాలేజీల ప్రాంగణాలలో గంజాయి విక్రయాలు ఇటీవల కాలంలో చాలా వరకు పెరిగినట్లు పోలీసు, అబ్కారీ శాఖ అధికారులు అంగీకరి స్తున్నారు. వరంగల్‌లోని నిట్ సహా రాష్ట్రంలోని పేరుగాంచిన కాలేజీలు, గురు కుల కాలేజీలలో ఇటీవల గంజాయి సేవిస్తూ పట్టుబడుతున్న విద్యార్థుల సంఖ్య పెరిగిపోతుండడం గమనార్హం. రాష్ట్రంలో మాదకద్రవ్యాలపై పోరుకు సర్కారు టి.నాబ్ పేరిట కొత్త విభాగం ఏర్పాటు చేసిన తరువాత కొన్ని రకాల డ్రగ్స్ విషయంలో మం చి ఫలితాలు వున్నా గంజాయి విషయంలో ఆశించిన మేరకు ప్రయోజనాలు వుండడం లేదనే అభిప్రాయాలు వున్నాయి.

**గంజాయి మాఫియాను నివారించకుంటే యువత ప్రమాదంలో పడే అవకాశం**

ఇదిలావుండగా గంజాయి స్మగ్లర్లపై కఠినంగా వ్యవహరించడంలో సర్కారీ విభాగాలు విఫలమవుతున్నట్లు విమర్శలు వున్నాయి. వాస్తవం చెప్పాలంటే పోలీసులు, అబ్కారీ అధికారులకు నెలలో కనీసం పది కేసులైనా గంజాయి స్మగ్లింగ్‌కు సంబంధించి వుంటాయంటే సందేహం లేదు. గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న వారిపై వీటిని అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం వల్లే ఈ తరహా ఘటనలు తరచూ వెలుగు చూస్తున్నట్లు చెప్పాలి. నార్కోటిక్ బ్యూరో నిబంధనల ప్రకారం పట్టుబడిన వారికి బెయిలు రాకుండా చేసి, ఆరు నెలలలోపు విచారణ పూర్తి చేసి ఐదు నుంచి పదేళ్ల వరకు జైలు శిక్షలు పడేలా చేయగలిగితే ఈ వ్యాపారంలో వున్న వారికి భయం వుంటుందని న్యాయ నిపుణులు అంటున్నారు. కానీ వాస్తవ పరిస్థితులు దీనికి భిన్నంగా వున్నాయి. గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న వారు పోలీసులు లేదా అబ్కారీ అధికారులకు పట్టుబడిన సమయంలో నెల రెండు నెలల వ్యవధిలోనే బెయిలు పొందుతూ తప్పించుకుంటున్నారు. ఇలా పారిపోతున్న వారు మళ్లీ కనిపించక పో వడం లేదా ఇతర ప్రాంతాలలో నేరాలకు పాల్పడడం జరుగుతోంది. యువతను ముఖ్యంగా విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్న గంజాయి మాఫియాపై సర్కారు వెంటనే ఉక్కుపాదం మోపాలని నిపుణులు కోరుతున్నారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో మెజారిటీ యువత పంజాబ్‌లో వున్నట్లుగా గంజాయికి బానిసలుగా మారే ప్రమాదం వుంది.





# బిజెపికిలోకి జయసుధ


## పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన తరుణ్‌ఛుగ్

**హైదరాబాద్, ఆగస్టు 2 ప్రభాతవార్త** ప్రముఖ నటి, మాజీ ఎమ్మెల్యే జయసుధ బిజెపిలో చేరారు. బుధవారం ఢిల్లీలో బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ తరుణ్‌చుగ్ జయసుధకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి, రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ ఉన్నారు. ఈ సందర్భంగా జయసుధ మాట్లాడుతూ గత యేడదిగా బిజెపి నేతలతో సంప్రదింపులు జరుపుతున్నానని అన్నారు. క్రైస్తవుల ప్రతినిధిగా తన స్వరం వినిపించనున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందిందన్నారు. మతం, కులం పరంగా కాకుండా ప్రజలకు సేవ చేయాలని బిజెపిలో చేరానని జయసుధ తెలిపారు. అంతకుముందు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సమావేశం అయ్యారు. పార్టీలో చేరే అంశంతో పాటు పలు కీలక అంశాలపై చర్చించారు. అన్ని వర్గాలకు బిజెపి అండగా ఉంటుందని జయసుధకు అమిత్ షా చెప్పినట్లు తెలుస్తుంది. జయసుధకు మనస్ఫూర్తిగా ఆహ్వానం పలుకున్నామని, జయసుధ చేరికతో పార్టీ మరింత ఉత్సాహం పెరుగుతుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో కుటుంబ అవినీతి, నియంతృత్వ పాలన పోవాలని, ప్రజస్వామ్య పాలన రావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరాలంటే బిఆర్ఎస్ ఓడిపోవాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. బస్తీలలో అభివృద్ధిపై జయసుధకు చిత్తశుద్ధి ఉందన్నారు.



# 18,19తేదీల్లో కరెన్సీ కట్ నోట్స్ ఇ- వేలం

**తిరుమల,ఆగస్టు 2 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవారి ఆలయంతోబాటు టిటిడికి అనుబంధ ఆలయాల్లో భక్తులు కానుకలుగా సమర్పించిన 31 దేశాలకు చెందిన 24,853 చిరిగిన కరెన్సీ నోట్లను ఈనెల 18,19తేదీల్లో టిటిడి ఈ వేలం వేయనున్నారు. ఇతర వివరాలకు తిరుపతిలోని టిటిడి మార్కెటింగ్ కార్యాలయాన్ని 0877-2264429 నంబర్‌లోగానీ, ఎడబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. తిరుమల.ఓఆర్జి సంప్రదించాలి.



# శ్రీవారి సేవలో క్రికెటర్లు

**తిరుమల,ఆగస్టు 2 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరుని బుధ వారం ఉదయం క్రికెటర్లు విజయశంకర్, శ్రీశాంత్ కుటుంబంతో కలసి దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్న వీరికి టిటిడి అధికారులు దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# అనంతలో టిడిపి అసెంబ్లీ టికెట్టు దక్కేదెవరికో!

## ఆశల పల్లకిలో నేతలు - నేడు చంద్రబాబు జిల్లా పర్యటన



**అనంతపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త బ్యూరో** ఎన్నికల దగ్గర పడుతున్నాయి. రాజకీయ పార్టీల్లో వేడి ప్రారంభమైంది. నేతల బుర్రలు వేడెక్కుతున్నాయి. టికెట్ అభ్యర్థులు తెగ టెన్షన్ పడుతున్నారు. అందులో భాగంగా ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీలో అసెంబ్లీ స్థానాల కోసం అభ్యర్థులు మధ్య తెగ పోటీ ఉంది. టికెట్ దక్కించుకునేందుకు నువ్వా నేనా అన్న రీతిలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో వివిధ అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులు వేల రూపాయిల్లో ప్రయత్నిస్తున్నారు. సాగునీటి ప్రాజెక్టులు పరిశీలన, పరిశీలించేందుకు టిడిపి అధినేత చంద్రబాబునాయుడు గురువారం ఉమ్మడి అనంతపురం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో వివిధ అసెంబ్లీ స్థానాలకు టికెట్ ఆశిస్తున్న అభ్యర్థులు పరిశీలిద్దాం. ఉమ్మడి అనంతపురం జిల్లాలో కొన్ని స్తానాలు మినహా మెజార్టీ స్థానాలకు టికెట్లు ఎవరికి దొరుకుతాయో అన్నది సస్పెన్షన్ కొనసాగుతోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో తాడిపత్రి శాసన సభ స్థానం నుంచి జెసి సోదరులకు టికెట్ దాదాపు ఖరారు అయినట్లే. ఈ స్థానం టికెట్‌ని జెసి అస్మిత్‌రెడ్డికి దాదాపు టికెట్ కాయం అయినట్లే. అయితే వచ్చే ఎన్నికలు టిడిపి, వైసీపీ మధ్య ప్రతిష్టాత్మకంగా ఉండడంతో కొడుకులు బదులు మీరే బరిలో ఉండాలని మాజీ ఎమ్మెల్యే జేసి ప్రభాకర్‌రెడ్డితో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అన్నట్లు టిడిపి వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ పరిస్థితుల్లో తాడిపత్రి టికెట్టు తండ్రికా కొడుకుకా అన్నది స్పష్టంగా చెప్పలేని పరిస్థితి. రాప్తాడు శాసనసభ్యుల స్థానం టిడిపి టికెట్టు పరిటాల కుటుంబానికి దాదాపు ఖరారు. వచ్చే ఎన్నికల్లో రాప్తాడు స్థానం నుంచి మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం స్థానం నుంచి పరిటాల శ్రీరామ్ పోటీ చేయాలని ఆ మేరకు పార్టీ అధినేత నుంచి గ్రీన్ సిగ్నల్ పొందాలని పరిటాల కుటుంబం ఉంది. అయితే పరిటాల కుటుంబానికి కూడా ఒక అసెంబ్లీ స్థానం టికెట్ ఇస్తారని అందులో రాప్తాడు నుంచి తల్లి కొడుకులు ఒకరిని బరిలో దింపుతారని టిడిపిలో చర్చ సాగుతోంది. ఈ విషయంలో కూడా పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు అన్నది ఆసక్తికరంగా ఉంది. పుట్టపర్తి శాసనసభ స్థానం నుంచి మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి కుటుంబానికి టికెట్ దాదాపు ఖరారు అయిట్లే. ఈ స్థానం నుంచి ఎన్నికల బరిలో దిగాలని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి సర్వశక్తులు వడ్డుతున్నారు. అయితే ఈ స్థానం టికెట్ విషయంలో మాజీ మ ంత్రి పల్లె రఘునాథరెడ్డి కుమారుడు పల్లె కృష్ణ కిషోర్‌రెడ్డి పేరు కూడా వినిపిస్తోంది. యువతకు అవకాశం ఇవ్వాలనుకున్నప్పుడు పల్లె కృష్ణ కిషోర్ లేదా ఆయన సతీమణి పేరును పరిశీలించే అవకాశం లేకపోలేదు అని టిడిపిలో చర్చ జరుగుతోంది. ఉరవకొండ శాసనసభ స్థానం నుంచి టిడిపి సీనియర్ నాయకుడు సిట్టింగ్ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌కు మళ్లీ టికెట్ దక్కుతుంది. ఆ స్థానంలో మరొకరికి అవకాశ: లేదనే చెప్పాలి. హిందూపురం శాసనసభ స్థానం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే సినీ నటుడు నందమూరి బాలకృష్ణకు టికెట్టు దక్కుతుంది. అక్కడ మరొక అవకాశం లేదని చెప్పాలి. ఇకపోతే అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షులుగా పని చేస్తున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు, శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు బికె.పార్థసారధిలు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని ఉన్నారు. కాలవ శ్రీనివాసులు రాయదుర్గం స్థానం నుంచి, బికె.పార్థసారధి పెనుకొండ నుంచి పోటీ చేయాలని గట్టి పట్టుదలతో ఉన్నారు. అయితే వీరిని టిడిపి అధినేత లోక్‌సభ స్థానాల నుంచి టిడిపి తరుపున బరిలో దింపినా ఆశ్చర్య పడాల్సిందిలేదు.

# 2024లో పేదలకు, దోపిడీదార్లకు మధ్య యుద్ధం యువగళంలో నారా లోకేష్



**వినుకొండ,ఆగస్టు 2,ప్రభాతవార్త:** సైకో జగన్‌కు పేదలంటే కోపం జరగబోయేది పేదలకు, దోపిడి దార్లకు మధ్య యుద్ధం రాబోయే ఎ న్నికల్లో సైకో ముఖ్యమ ంత్రిని తరిమికొట్టాలని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి, యువగళాధిపతి నారా లోకేష్ అన్నారు. బుధవారం వినుకొండ పట్టణంలోని స్థూపం సెంటర్‌లో జరిగిన యువగళం పాదయాత్ర బహిరంగ సభలో ఆయన ప్రస ంగించారు. లోకేష్ మాట్లాడుతూ సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ టిడిపి అయితే, దోపిడికి కేరాఫ్ అడ్రస్ వైసిపి అన్నారు. జగన్ ఇసుకాసురుడుగా మారి ప్రజలు ప్రాణాలు తీస్తున్నాడు. టీడీపీ హయాంలో రూ. 1500 ఉన్న ట్రాక్టర్ ఇసుక జగన్ వచ్చాక రూ. 5000 చేశాడు. ఇసుక దోపిడిలో రోజుకు జగన్ ఆదాయం రూ. 3 కోట్లు, నెలకు రూ. 90 కోట్లు, ఏడాదికి రూ. 1080 కోట్లు, ఐదేళ్ళకు రూ. 5400కోట్లు దోపిడి చేశారు. జగన్ ఇసుక మాఫియా తవ్విన గుంతల్లో పడి వందల మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఇవన్నీ సైకో జగన్ శాండ్ మాఫియా చేసిన హత్యలే. తెదేపా అధికారంలోకి వచ్చాక వీటిపై చర్యలు తీసుకుంటాం. గోదావరి వరదలు వచ్చి పేద ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే జగన్ ప్యాలెస్‌లో పడుకున్నాడు. బాధితుల్ని పరామర్శించి ఆదుకోవడానికి ఆయనకు తీరకలేదు. అదే చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు వరద వస్తే అధికారుల కంటే ముందే అక్కడే ఉండేవారు.

# లోకేష్‌పై ఉప్పొంగిన ప్రజాభిమానం

## వినుకొండలో పసుపు జెండా ఎగరడం ఖాయం

**నూజెండ్ల, ఆగస్టు2, ప్రభాతవార్త:** వినుకొండ నియోజకవర్గంలో జరిగిన యువగళం పాదయాత్రలో జన ప్రభంజనం ఒక కెరటంలా ముందుకు సాగుతుంది. బుధవారం ఉదయం నూజెండ్ల మండలం గురప్పనాయుడు పాలెం క్యాంప్‌సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభమైంది. ఉప్పలపాడులో నూజెండ్ల మండల రైతులు లోకేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కొత్త ఉప్పలపాడు, తలార్లపల్లి, గొల్లపాలెం, త్రిపురాపురం గ్రామాల్లో మౌలిక సదుపాయాల కొరత ఉందని అధికారులు, ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ లోకేష్ దృష్టికి ప్రజలు తెలియజేశారు. ఫ్లోరైడ్ సమస్య అధికంగా ఉండి కీళ్ళ నొప్పులు,



జబ్బుల బారిన పడుతున్నామని పలు గ్రామాల ప్రజలు పేర్కొంటూ వినతులు సమర్పించారు. లోకేష్ మాట్లాడుతూ తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలన్నింటిని పరిష్కరిస్తామన్నారు. వైకాపా పాలనలో అన్ని వర్గాల ప్రజలు బాధించబడుతున్నారని దుష్టపాలనకు ప్రజలు అంతం పలకాలని పిలుపునిచ్చారు. మధ్యాహ్న సమయానికి వినుకొండ పట్టణం ప్రభుత్వ డిగ్రీ కాలేజి వద్దకు పాదయాత్ర చేరుకుంది. అక్కడి స్థానికులు, పలు వృత్తుల వారు, రైతులు లోకేష్‌తో ముఖాముఖి మాట్లాడారు. వినుకొండ పట్టణంలోని పల్నాడు స్థూపం సెంటర్ వద్ద సాయంత్రం భారీ బహిరంగ సభ నిర్వహించారు. వినుకొండలో కనీవినీ ఎరుగని రీతిలో లోకేష్ బహిరంగ సభకు జనం ఉప్పొంగారు. పట్టణంలో ఎటు చూసిన పసుపుమయం, దాదాపు అన్ని రహదారులు పసుపుసైన్యంతో కిక్కిరిసిపోయాయి. పూలమాలలు, గజమాలలు, బాణాసంచా, భారీ కటవుట్‌లు, స్వాగత ద్వారాలుతో వినుకొండ జనసంద్రంగా మారింది. బహిరంగ సభలో లోకేష్ వైకాపా పాలనపై నిప్పులు చెరిగారు. మాజీ ఎమ్మెల్యే జీ.వీ సారధ్యంలో సభకు వినుకొండ నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువతీ, యువకులు, మహిళలు, వృద్ధులు ఇలా చిన్న, పెద్ద తారతమ్యం లేకుండా పెద్ద ఎత్తున తరలివచ్చారు. అంచనాలకు మించి సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారు. ఊపుమీదున్న తెలుగు తమ్ముళ్ళు 2024 వినుకొండలో మళ్ళీ పసుపు జెండా ఎగరడం ఖాయమంటున్నారు.

# వైకాపాలో పలువురు చేరిక....

**బొల్లాపల్లి, ఆగస్టు2, ప్రభాతవార్త:** మండలంలోని కనుమల చెరువు గ్రామం నుంచి 100 కుటుంబాలు తెదేపా నుంచి వైకాపాలో చేరారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి వైకాపా కండువాలు వేసి ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి



జగన్ విధానాలు నచ్చి, వినుకొండలో ఎమ్మెల్యే బొల్లా చేస్తున్న అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు పలువురు తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యార్డుకు 33వేలకు పైగా మిర్చిబస్తాల రాక

**గుంటూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త :** గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 33,985 బస్తాల మిర్చి బుధవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి. వీటిలో 36,473 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి. ఇంకా 9,724 బస్తాల మిర్చి నిల్వఉంది. కామన్ వెరైటీ 334 రకం రూ.10,000నుంచి 24,000వరకు, ఐదవ నంబర్ రకం రూ.10,800నుంచి 21,000 వరకు, 341 నంబర్ రకం రూ.10,000 నుంచి 24,000 వరకు, తేజ రకం రూ.10,000నుంచి రూ.23,800వరకు, బాడిగి రూ.12,000 నుంచి 26,000వరకు, తాలురకం రూ.5,000 నుంచి రూ.14,000 వరకు ధరపలికింది.

# కుల విద్వేషాలు రెచ్చగొడుతూ రాజకీయ లబ్దిపొందుతున్న వైసీపీ

**గుంటూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త :** ప్రజల మధ్య కుల విద్వేషాలు రెచ్చగొడుతూ వైసీపీ నేతలు రాజకీయ లబ్ది పొందుతున్నారని బిఆర్ఎస్ ఆంధ్రప్రదేశ్ డాక్టర్ తోట చంద్రశేఖర్



విమర్శించారు. బుధవారం భారాస నాయకులు ఆలమూరి రఫీ ఆధ్వర్యంలో కడప, బద్వేల్, జమ్మలమడుగు, కమలా పురం, శ్రీకాకుళం ప్రాంతాలకు చెందిన పలు పార్టీల వారు బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర భంగా తోట మాట్లాడుతూ రాష్ట్ర ంలో ఇసుక, మద్యం, మైనింగ్ మాఫియా పెట్రేగిపోతున్నా పట్టించుకున్న నాధుడే లేడని ఆరోపించారు. ప్రభుత్వాని న్ని ప్రశ్నించే వారిపై అధికార పార్టీ నేతలు భౌతిక దాడులుచేయిస్తూ, అక్రమ కేసులతో ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ క్రమంలో ప్రభుత్వంపై తిరుగుబాటు మొదలైందన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీకి బుద్ది చెప్పేందుకు రాష్ట్ర ప్రజలు సిద్దంగా ఉన్నారని స్పష్టంచేశారు. టిడిపి, వైసీపీ పాలనతో విసిగివేసారిన ప్రజానీకం బిఆర్ఎస్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని చెప్పారు. తెలంగాణా మోడల్ అభివృద్ధి ఏపిలో కూడా విస్తరించాలని ప్రజలు ఆకాంక్షగా ఉన్నట్లు స్పష్టంచేశారు. ఎడవల్లి తేజేశ్వర, కిన్నెర మాణిక్యమ్మ, ఎడవల్లి శశికళ, మద్దురి వినయ్, సయ్యద్ ముబారక్ భాషా అట్టివాసు ఇంద్రజ, దర్రె సావిత్రి, వేటపల్లి పార్వతమ్మ, రామకృష్ణ తదితరులు బిఆర్ఎస్‌లో చేరారు.

# నర్సింగ్ హాస్టల్ విద్యార్థినులకు రక్షణ కల్పిస్తాం

## -హాస్టల్లో పొరపాట్లు జరిగితే బాధ్యత ఎవరిది -సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్

**గుంటూరు క్రైమ్, ఆగస్టు 2, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆస్పత్రి నర్సింగ్ హాస్టల్లో విద్యార్థినులకు రక్షణ కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ తెలిపారు. నర్సింగ్ హాస్టల్లో రాత్రి ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు. హాస్టల్లో విద్యార్థిని విద్యార్థులు ఒకేచోట తిరుగుతుండటాన్ని చూసి సిబ్బందిపై ఆయన మండిపడ్డారు. విద్యార్థినులు ఉండే హాస్టల్లో విద్యార్థులు ఉండటాన్ని సంబంధిత సిబ్బందిపై ప్రశ్నల వర్షం కురిపించారు. అక్కడ విశ్రాంత మహిళా ఉద్యోగి పనిచేస్తుండాన్ని ఆయన ప్రశ్నించారు. జీతం ఇవ్వడం లేదు. ఇక్కడ ఎందుకు పనిచేస్తున్నారు. కనీసం రక్షణ కల్పించలేని మీరు



ఇక్కడ పని చేయాల్సిన అవసరం లేదు. ఇక్కడ నుంచి ఖాళీ చేసి వెళ్ళిపోవాలని ఆయన సూచించారు. హాస్టల్‌లోనికి రావాలంటే భయంగా ఉంది. ఈ ప్రాంతంలో ఎవరూ తిరగడం లేదు, అలాంటప్పుడు నర్సింగ్ విద్యార్థినులకు రక్షణ ఉంటుందా అని ఆయన ప్రశ్నించారు. విద్యార్థినులకు రక్షణ కల్పించక పోతే ఎలా అంటూ ఆయన ప్రశ్నించారు. ఈ హాస్టల్లో భోజనం పేరిట విద్యార్థులను లోపలకు రానివ్వద్దు. వారికి వారి హాస్టల్‌కు భోజనం వెళ్ళే విధంగా చర్యలు తీసుకోవాలి. 70ఏళ్ళ వృద్ధురాలిని సంరక్షకురాలిగి పెడితే ఎలా అని ఆయన ప్రశ్నించారు. కళాశాల ప్రిన్సిపల్‌కు ఆయన అక్కడ నుంచే ఫోన్‌చేసి విద్యార్థినులకు పూర్తి రక్షణ చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. రక్షణ ఇవ్వలేము అంటే చెప్పండి డిఎంఈ కు లేఖ రాస్తానని ఆయన చెప్పారు. 130మంది ఉండే ఈ హాస్టల్లో ఒకరికి మాత్రమే రక్షణ కల్పించడం భావ్యం కాదని ఆయన స్పష్టంచేశారు. విద్యార్థుల హాస్టల్ లో మంచినీటి సమస్యను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. సూపరింటెండెంట్ వెంట నర్సింగ్ సూపరింటెండెంట్ జి.రమాదేవి ఉన్నారు.

# త్రీఫేస్ విద్యుత్ తో పారిశ్రామిక అభివృద్ధి

## - లో ఓల్టేజి సమస్యలకు పరిష్కారం- రూ.1.5 కోట్లతో కొమెరపూడిలో త్రీఫేస్ విద్యుత్ సరఫరాకు ఏర్పాట్లు

**సత్తెనపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఐదు వేల జనాభా దాటిన పంచాయితీలకు త్రీఫేస్ విద్యుత్‌ను నాణ్యవంతంగా సరఫరా చేస్తుందని, తద్వారా పల్లెల పారిశ్రామిక అభివృద్ధిలో ఓల్టేజి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. బుధవారం మండలంలోని కొమెరపూడి గ్రామంలో త్రీఫేస్ విద్యుత్ సరఫరా ఏర్పాటు భూమిపూజా కార్యక్రమంలో ఆయన



ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. త్రీఫేస్ ద్వారా నిరంతరం గ్రామంలో విద్యుత్ సరఫరా ఉంటుందన్నారు. విద్యుత్‌శాఖ నుంచి రూ.1.5 కోట్ల ఖర్చుతో ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీని ద్వారా విద్యుత్‌శాఖకు ఆదాయం మెరుగుపడి, వినియోగదారులకు మేలు జరుగుతుందని ఆయన వివరించారు. ముందుగా శిలాఫలకాన్ని ఆవిష్కరించి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి, పల్నాడు జిల్లా వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ గజ్జల నాగభూషణ్‌రెడ్డి, పక్కాల సూరిబాబు, రాయపాటి పురుషోత్తమరావు, కళ్లం విజయభాస్కరరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు సంకటి నాగేశ్వరమ్మ, విద్యుత్ డిఈలు శ్రీనివాసరావు, నిర్మాణ డిఈ శ్రీనివాసరావు, ఎంపిటీసి సంకటి మహేంద్ర, ఉప సర్పంచ్ చల్లా శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యువగళం పాదయాత్ర వైకాపాకి అంతిమయాత్రే

**గుంటూరు క్రైమ్, ఆగస్టు 2, ప్రభాతవార్త :** టిడిపి యువనేత నారా లోకేష్ ఉమ్మడి గుంటూరు జిల్లాలో చేపట్టిన పాదయాత్ర వైసీపీకి అంతిమయాత్రేనని గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ అన్నారు. ఉమ్మడి పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గంలో కొనసాగుతున్న యువగళం పాదయాత్రలో బుధవారం ఆయన లోకేష్‌తో అడుగులు వేశారు. ముందుగా లోకేష్ క్యాంపులో మర్యాదపూర్వకంగా కలసి మద్దతు




తెలిపిన అనంతరం పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ప్రభాకర్ మాట్లాడుతూ 173రోజులుగా యువగళం పాదయాత్ర దిగ్విజయంగా కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న జగన్‌రెడ్డి అరాచక పాలనను ఇంటికి పంపడానికి లోకేష్ చేపట్టిన ఈ యువగళం పాదయాత్ర ప్రజా దండయాత్రగా మారిందన్నారు. జగన్‌రెడ్డి అండ్ కో ను త్వరలోనే బంగాళాఖాతంలో కలిపేయడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో యువగళాన్ని జన సునామీతో దిగ్విజయంగా పూర్తిచేస్తామన్నారు. జగన్ రెడ్డి పాలనలో విసుగు చెందిన మార్పు కోరుకుంటున్నారని చెప్పడానికి లోకేష్ వెంట నడిచే జన ప్రవాహమే ఉదాహరణ అని పేర్కొన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగిన తెలుగుదేశం పార్టీ గెలుపుని ఎవరూ ఆపలేరన్నారు. రాష్ట్రంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులు సంక్షేమం కొనసాగాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి రావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతం కావాలి

**గుంటూరు నగరపాలక సంస్థ, ఆగస్టు 2, ప్రభాతవార్త :** గడప గడపకు మన ప్రభుత్వం (జిజిఎంపి) పనులను వేగంగా చేపట్టాలని నగర కమీషనర్ కీర్తి చేకూరి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కమీషనర్ మాట్లాడుతూ నగరంలో జిజిఎంపి పనులను నిర్ధేశిత గడువు మేరకు పూర్తి చేయాలని, రోజువారి పనులు పురోగతిపై నివేదిక ఇవ్వాలన్నారు. నగరంలోని పార్కుల్లో పెండింగ్ పనులు పూర్తిచేయాలని, ఏఈల వారీగా పార్కుల్లో ఓపెన్



జిమ్, పిల్లల ప్లే ఎక్విప్‌మెంట్ మరమ్మత్తులు చేయాలని, అలాగే పార్కుల్లో ఉన్న ఖాళీ స్థలాల్లో ప్లే కోర్టుల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని ఏఈలను ఆదేశించారు. ఏడిహెచ్‌తో ఇంజనీరింగ్ అధికారులు సమన్వయం చేసుకుంటూ పార్కుల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలన్నారు. ఈ.ఆటోలకు జిపిఎస్ ఏర్పాటుచేసి ప్రతిరోజు ట్రిప్స్, లోడింగ్ లిస్టు ఇవ్వాలని, ఎక్కడైనా చార్జింగ్ పాయింట్స్ సమస్య ఉంటే వెంటనే మరమ్మత్తులు చేయించాలని ఆదేశించారు. పాఠశాలల్లో చేపట్టిన నాడు-నేడు పనుల పురోగతిపై ఈఈల వారీగా వివరాలు అడిగి తెలుసుకొని, ప్రస్తుతం తరగతులు జరుగుతున్నందున విద్యార్థులకు ఇబ్బందుల్లేకుండా ప్రధానోపాధ్యాయులో సమన్వయం చేసుకోవాలన్నారు. 15వ ఫైనాన్స్, ఎన్.క్యాప్ నిధులతో చేపట్టే పనులు నిర్ధేశిత గడువు మేరకు జరగడం లేదని, వాటిని ఆయా ప్రాంత డిఈఈలు ప్రత్యేక శ్రద్ధతో వేగవంతం చేయాలని ఆదేశించారు. ఏఈలు తమ పరిధిలో ఎక్కడా త్రాగునీటి సమస్యలు లేకుండా పర్యవేక్షణ చేయాలని, సచివాలయాల వారీగా ఎమినిటి కార్యదర్శులు పైప్‌లైన్ లీకులు, కలుషిత నీటి సరఫరా పై నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. సమావేశంలో ఈఈలు సుందర్రామిరెడ్డి, కొండారెడ్డి, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, డిఈఈలు, ఏఈలు, టిపిఎస్‌లు పాల్గొన్నారు.

# ఏఎన్‌యు డిగ్రీ 5వ సెమిస్టర్ బి.ఏ, బికాం ఫలితాలు విడుదల

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్టు2, ప్రభాతవార్త:** వర్సిటీలో పరిధిలో జూలైలో నిర్వహించిన డిగ్రీ 5వ సెమిస్టర్ బిఏ, బికాం, బిఏఓఎల్ పరీక్షల ఫలితాలను వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ విడుదల చేశారు. ఈ పరీక్షలకు 11648మంది హాజరుకాగా వారిలో 9686మంది ఉత్తీర్ణత సాధించారు. ఫలితాలను యూనివర్సిటీ వెబ్‌సైట్ www.anu.ac.in నుంచి పొందవచ్చునని పరీక్షల నియంత్రణాధికారి రెడ్డి ప్రకాశరావు తెలిపారు. రీవాల్యూయేషన్‌కు ఈనెల



16లోగా ఒక్కో పేపర్‌కు రూ.1240 చెల్లించి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంలో రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, డిగ్రీ పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య సంధ్యాకోలే, ఓఎస్‌డి ఆచార్య సునీత, సిఇ నరసారెడ్డి, సిటిఏ, ఏసిటిఏ తదితరులు పాల్గొన్నారు.

# ఏఎన్‌యులో ఎన్నికల అక్షరాస్యతా క్లబ్ ప్రారంభం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్టు2, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలకు చాలా ప్రాధాన్యం ఉంటుంది. అటువంటి ప్రాధాన్యతను తెలియచెప్పేలా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎలక్ట్రోరల్ లిటరసీ క్లబ్‌ను ప్రారంభించింది. బుధవారం ఇంజనీరింగ్ కళాశాలలో వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ ఈ క్లబ్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రతీ ఒక్కరికి ఓటుపై అవగాహన ఉండాలని సూచించారు. ముఖ్యంగా 18 సంవత్సరాల వయస్సు వచ్చిన వారు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. భారత ప్రజాస్వామ్యంకు ఎన్నికల వ్యవస్థ ప్రధానమన్నారు. ఎన్నికల నిర్వహణ, ఓటు హక్కు వినియోగంపై ఈ లిటరసీ క్లబ్ ద్వారా అవగాహన ఏర్పడుతుందన్నారు. ఓటు విలువ తెలుసుకోవాలని అందుకు




లిటరసీ క్లబ్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి మాట్లాడుతూ భాషా భేదం, లింగవివక్ష, సామాజిక తారతమ్యం, ప్రాంతీయతత్వం లేనిది ఓటేఅని అన్నారు. అటువంటి ఓటుహక్కును కల్పించిన భారతరాజ్యాంగం గౌరవాన్ని నిలిపేలా ప్రతీ ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. రెక్టార్ ఆచార్య బి.కరుణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.సిద్దయ్య, డీన్ ఆచార్య ఇ.శ్రీనివాసరెడ్డి, సైన్స్, ఫార్మశీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య గంగాధరరావు, ఆచార్య ప్రమీళారాణి, సిడిసి డీన్ ఆచార్య మధుబాబు, పీజీ, యూజీ పరీక్షల కోఆర్డినేటర్‌లు ఆచార్య ఉదయకుమార్, ఆచార్య స ంధ్యాకోల్, డాక్టర్ బ్రహ్మాజీరావు, డాక్టర్ గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గురజాల నియోజకవర్గ ప్రజలకు నారా లోకేష్ క్షమాపణ చెప్పాలి

## ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

**దాచేపల్లి, ఆగష్టు 2, ప్రభాతవార్త:** గురజాల నియోజకవర్గ ప్రజలకు క్షమాపణ చెప్పి నారా లోకేష్ పాదయాత్ర ప్రారంభించాలని గురజాల శాసనసభ్యులు కాసు మహేష్‌రెడ్డి అన్నారు. నారాయణపురంలోని బంగ్లాలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న రెండు మూడు రోజులలో గురజాల నియోజకవర్గంలో నారా లోకేష్ పాదయాత్ర వుందని పత్రికలలో చదివానని, దేశంలోనే పాదయత్రకు పేటెంట్ వైయస్ రాజశేఖర్‌రెడ్డిని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు రాజకీయాలు తప్పని వైయస్ రాజశేఖర్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన రాజకీయాలే కరెక్టని



ఈరోజు నారా లోకేష్ పాదయాత్ర చేస్తున్నారు. చంద్రబాబు నాయుడుకు విజన్‌లేదు విజన్ వల్ల ఓట్లు రావని మనసున్న రాజశేఖర్‌రెడ్డి చేసిన రాజకీయాలే చేస్తేనే కాస్తో కూస్తో కనీసం లోకేష్ పాదయాత్ర చేస్తున్నారని అన్నారు. 14సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు 15సంవత్సరాలు యరపతినేని శాసనసభ్యునిగా వుండి గురజాల నియోజకవర్గంలో అభివృద్ధి ఏం చేసారని ప్రశ్నించారు. బహిరంగంగా చర్చకు సిద్దమన్నారు. ధైర్యముంటే గురజాల నియోజకవర్గంలో బహిరంగ చర్చకు సిద్ధమని నారా లోకేష్‌కు సవాల్ విసిరారు. లెక్కలు తేలుస్తాం ఒక్కడినే వస్తా సమాధానం చెప్పడానికి రెడిగా వున్నానని అన్నారు. కనీసం నారా లోకేష్ అయిన చర్చకు రావాలని పిలుపు నిచ్చారు. గురజాల నియజకవర్గంలో 3500కోట్లతో ఈ నాలుగు సంవత్సరాలలో అభివృది చేశామన్నారు. పిడుగురాళ్ళలోనే బహిరంగచర్చకు సిద్దమని అన్నారు. ఈ కార్యాక్రమంలో దాచేపల్లి నగరపంచాయితీ ఛైర పర్సన్ కొప్పుల సుబ్బమ్మసాంబయ్య, జిల్లా నేతలు, మండల కన్వినర్ కోటా కృష్ణ, పట్టణ కన్వినర్ సుభాని, తదితర వైసిపి నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైస్ ఎంపిపిపై దుర్భాషలాడిన తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్

**దాచేపల్లి, ఆగష్టు 2, ప్రభాతవార్త:** పట్టాదారు పాసుపుస్తకాలకు సంబంధించి అప్ డేట్ చేసే విషయంలో గత రెండు రోజులుగా తిరుగుతున్నాము. బ్యాంకు లో లోను కట్టుకోవాలి ఆపరేటర్‌ను పిలిపించాలని కోరిన వైస్ ఎంపిపి కందుల జాన్‌ను బుధవారం చేయను ఏం పిక్కుంటావో పిక్కో నీకు చేతనైంది చేసుకో ఎమ్మెల్యేకు చెప్పుకుంటావో చెప్పుకో ఇక్కడ మేము గాజులు తొడుక్కోని లేము అంటూ తీవ్రస్థాయిలో తహశీల్దార్ పి.ప్రవీణ్‌కుమార్ దుర్భాషలాడటంతో వైస్ ఎంపిపి కందుల జాన్ మాటలు జాగ్రత్తగా రానివ్వండి అంటూ జరిగిన ఈ ఘటన ఆనోట ఈనోట వ్యాపించి మండలంలో చర్చనీయాంశంగా మారింది.

# మణిపూర్‌లో మారణకాండను అరికట్టాలని క్రైస్తవుల శాంతియుత ర్యాలీ

**దాచేపల్లి, ఆగష్టు 2, ప్రభాతవార్త:** మండల క్రైస్తవ సోదరులు మణిపూర్‌లో జరిగిన మారణకాండను అరికట్టాలని, క్రైస్తవుల చర్చిలపై దాడులను నివారించాలని బుధవారం బంగ్లా సెంటర్ నుండి పెద్ద ఎత్తున శాంతియుత ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రేస్ కమిటి మైనార్టీ డిపార్ట్మెంట్ కార్యదర్శి కరాలపాటి జానీ, తెలుగుదేశం జిల్లా నాయకులు చిలుముల దుర్గారావు, 14వార్డు కౌన్సిలర్ షేక్ షరీఫ్ పలువురు మాట్లాడుతూ స్త్రీలను వివస్త్రులను చేసి ఊరేగింపు జరిపిన మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాని బర్తరఫ్ చేయాలని మెడి అమిత్ షా




మౌనం వీడి తమ అభిప్రాయాన్ని ప్రకటించాలని పెద్ద ఎత్తున నినాదాలతో బంగ్లా సెంటర్‌నుండి అద్దంకి-నార్కెట్‌పల్లి రహదారి మీదుగా తహశీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని వినతి పత్రాన్ని తహశీల్దార్‌కు అందజేయడం జరిగింది. ఈ కార్యాక్రమంలో మండలంలోని పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# బాలింతకు టేక్ హోమ్ కిట్స్ పంపిణీ

**దాచేపల్లి, ఆగష్టు 2, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సారధ్యంలో ని వైయస్సార్ సంపూర్ణ పోషణ టేక్ హోమ్ రేషన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా దాచేపల్లి నగరపంచాయితీ కార్యాలయంలో బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యాక్రమంలో నగరపంచాయితీ ఛైర్‌పర్సన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య బాలింతకు, గర్బిణులకు ఒక్కొక్కరికి 3కేజీల బియ్యం, 1కేజీ కందిపప్పు, అరకేజీ నూనె, 2కేజీల రాగిపిండి, 1కేజీ అటుకులు, పావుకిలో బెల్లం, పావుకేజీ చిక్కిలు, పావుకేజీ కర్జూరాలు, 25గుడ్లు, 5లీటర్లపాలు



ఇలా 20మంది గర్బిణాలకు, 10మంది బాలింతలకు అందజేయడం జరిగింది. ఈ సంరద్భంగా ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బాలింతకలు, గర్భిణీలను పౌష్టికాహారం అంగన్‌వాడీ సెంటర్లలో కాకుండా ఒక్కడుగు ముందుకేసి వాలంటీర్ల ద్వారా లబ్దిరారుల ఇంటికే అందివ్వాలని మంచి నిర్ణయం తీసుకొన్నారని అన్నారు. ఈ కార్యాక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఎల్.శ్రీలక్ష్మి, నగరంపచయితీ మేనేజర్ వి.యన్.ప్రసాద్, గ్రామ అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఏఎన్‌యం సౌజన్య, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# 3వ రోజు నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

**యడ్లపాడు, అగస్టు 2, ప్రభాతవార్త :** మండల కేంద్రం యడ్లపాడు గ్రామంలోని మసీదు సెంటరు నుండి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మూడవ రోజు రాష్ట్ర వైద్య అరోగ్య శాఖా మాత్యులు విడదల రజని ప్రారంభించారు. బుధవారం గ్రామానికి విచ్చేసిన సందర్భంగా ఎంపీపీ పిడతల ఝాన్సీ సాగర్ మరియు గ్రామ సర్పంచ్ కారుచోల హేమ, స్థానిక నాయకులు మంత్రికి పూలమాలలతో స్వాగతం పలికారు. అనంతరం గడప గడపకు తిరుగుతూ గడచిన నాలుగు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ఇప్పటి వరకు అందిన పథకాలు వాటివల్ల లబ్ది ఏవిధంగా చేకూరిందని మహిళలను



అడిగి వారి నుండి సమాచారాన్ని తెల్సుకున్నారు. తిరుపతమ్మ అనే వృద్దురాలు తనకు కళ్ళు కనిపించటం లేదని, వైద్య చేయించాలని కోరగా వెంటనే అశావర్కర్‌ను పిలిచి పైసా ఖర్చులేకుండా చికిత్స చేయించి తనకు తెలియజేయాలని అదేశించారు. ఈ క్యాక్రమంలో నియోజక వర్గ, మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలు, బాలింతల కోసం టేక్ హోం కిట్స్ పంపిణీ

యడ్లపాడు, అగస్టు 2, ప్రభాతవార్త : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సారధ్యంలో ప్రభుత్వం గర్భిణీలకు, బాలింతల కోసం ఉద్దేశించి కొత్త స్కీమ్‌ను బుధవారం రాష్ట్ర ముఖ్యమం త్రి ప్రవేశపెట్టారని, దీని ద్వారా గర్భిణీలు, బాలింతలకు ప్రభుత్వం అందజేస్తున్న వైఎస్సార్ సంపూర్ణ ఫోషణ-టేక్ హో ం రేషన్ పంపిణీ ప్రారంభించటం జరిగిందని ఎంపీపీ పిడతల ఝాన్సీసాగర్ పేర్కొన్నారు. యడ్లపాడు గ్రామంలోని పోపూరి రామారావు విజ్ఞాన కేంద్రం నందు బుధవారం గర్భవతులు, బాలింతల అవగాహన కార్యక్రమంలో అమె ముఖ్యఅతిధిగా పాల్గొని వారికి ప్రభుత్వం పంపిణీ చేస్తున్న కిట్స్‌ను అందజేసారు. ఈ సందర్భంగా అమె వివరిస్తూ వాలంటీర్ల ద్వారా లబ్దిదారుల ఇంటివద్దే అందజేయటం జరుగుతుందని, ఇప్పటి వరకు అంగన్వాడి కేంద్రాల వద్ద



పౌష్టికాహారాన్ని అందజేసేవారని, నేడు ప్రభుత్వం వారి ఇబ్బందులను గుర్తించి వారి ఇంటి వద్దకే కిట్స్‌ను అందజేయటం జరుగుతుందని కావున ప్రతి బాలింతలు, గర్భవతులు సద్వినియోగ పర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కారుచోల హేమ, ఎపిఎమ్ వెలుగు జీవన్, ఎసిపిడివో నిర్మలారాణి, సూపర్‌వైజర్ జోజమ్మ, వెంకటరమణ, పార్వతి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ వాలంటీర్ల ఎంపికకు నోటిఫికేషన్ విడుదల

**యడ్లపాడు, అగస్టు 2, ప్రభాతవార్త :** గ్రామ వాలంటీర్ల పోస్టు భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయటం జరిగిందని ఎంపిడివో వై హనుమారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ మండల పరిధిలోని జగ్గాపురం, కొండవీడు, సందెపూడి గ్రామాలలో ఖాళీలు ఉన్నాయని, ఇందులో జగ్గాపురంలో ఎస్సీ జనరల్-2, కొండవీడు బిసీ జనరల్-1, సందెపూడి బిసి జనరల్-1 ఉన్నాయని, దరఖాస్తు చేయుటకు చివరి తేది అగస్టు 5వ తేది, పరిశీలన 6,7తేదీలు, సెలక్షన్ కమిటీ ఇంటర్వ్యూలు చేయుట 8వ తేది, ఎంపికైన వాలెంటీర్స్‌కు తెలియపరిచేది 9వ తేది, ఎంపికైన వారికి శిక్షణ 10వ తేది, శిక్షణ పూర్తిఅయిన వారు 11వ తేది విధులలో చేరటం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు అయా గ్రామాలలోని సచివాలయాలలోని నోటీస్ బోర్డులలో నివేదికలు అందుబాటులో ఉన్నాయన్నారు.

# స్టాక్ మార్కెట్లకు ఫిట్చ్ రేటింగ్స్ ఎఫెక్ట్



**ముంబై, ఆగస్టు 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లతో పాటు దేశీయ మార్కెట్ సూచీలు భారీగా పతనమయ్యాయి. అమెరికా సార్వభౌమ రేటింగ్‌ను ఫిట్చ్ రేటింగ్ ఏజెన్సీ తగ్గించడం ఇందుకు కారణం. ఎఎఎగా ఉన్న రేటింగ్‌ను ఎఎప్లస్‌కు తగ్గించడంతో పాటు రానున్న మూడేళ్లలో అగ్రరాజ్య ఆర్థిక వ్యవస్థ మరింత క్షీణిస్తుందని సంకేతాలిచ్చింది. పెరుగుతున్న రుణ భారాన్ని ఇందుకు కారణంగా చూపింది. 2011లోనూ ఇలానే స్టాండర్డ్ అండ్ పూర్ రేటింగ్ ఏజెన్సీ అమెరికా రేటింగ్‌ను తగ్గించింది. అప్పట్లో ప్రపంచ మార్కెట్లు ఇలానే స్పందించాయి. ఇప్పుడూ అదే తరహాలో స్పందించడంతో సూచీలు పతనమయ్యాయి. దీంతో అంతర్జాతీయ మార్కెట్లు సహా దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలూ నష్టాల బాటపట్టాయి. దేశీయ సూచీల నష్టానికి కొన్ని ఇతర కారణాలూ తోడయ్యాయి. మొత్తానికి ఫిట్చ్ ఎఫెక్ట్‌తో సెన్సెక్స్ ఓ దశలో 1000కిపైగా నష్టపోయింది. తర్వాత కోలుకుంది. ఆసియా మార్కెట్లన్నీ నష్టాల్లో ముగియగా, యూరోపియన్ మార్కెట్లు కూడా నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ఉదయం 66,064.41 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైన సెన్సెక్స్ రోజంతా నష్టాల్లోనే కొనసాగించింది. ఓ దశలో వెయ్యికిపైగా పాయింట్లు క్షీణించి 65,431.68 వద్ద కనిష్టానికి చేరింది. చివరికి కాస్త కోలుకుని 676.53పాయింట్లు నష్టపోయి 65,782.78 పాయింట్లవద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 207 పాయింట్లు క్షీణించి 19,526.55 పాయింట్ల వద్ద నిలిచింది. నెస్లే ఇండియా, ఏసియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, టెక్ మహీంద్రా మినహా మిగిలిన అన్ని షేర్లు క్షీణించాయి. దలాల్ స్ట్రీట్‌లో గత కొన్ని రోజులుగా విదేశీ ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగుతున్నారు. మంగళవారం నాటి ట్రేడింగ్ సెషన్‌లో రూ.93 కోట్ల విలువైన షేర్లను విక్రయించినట్లు డేటా చెబుతోంది.

## కింగ్ ఫిషర్‌తోనే మాల్యా పతనం: కిరణ్ మజుందార్

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** ప్రముఖ పారిశ్రామికవేత్త విజయ్ మాల్యా గురించి తెలియని వారు చాలా తక్కువ మందే ఉంటారు. ఎందుకంటే బ్యాంకులకు రూ.9వేల కోట్లకుపైగా రుణాలు ఎగేసి, విదేశాలకు పారిపోయిన వ్యక్తిగా ఆయన ఆరోపణలు ఎదుర్కొన్నారు. ప్రస్తుతం బ్రిటన్‌లో తలదాచుకుంటున్న ఆయన్ను భారత్‌కు తీసుకు వచ్చే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. పరారీలో ఉన్న ఆర్థిక నేరగాడిగా ఆయనపై ముద్ర పడింది. దీనంతటికీ కారణం ఆయన స్థాపించిన కింగ్ ఫిషర్ ఎయిర్‌లైన్స్ అనే చెప్పుకోవాలి. 2008 వరకు విజయ్ మాల్యా దేశంలో లిక్కర్ కింగ్‌గా గొప్ప పేరు ప్రఖ్యాతులు పొందిన వ్యాపారవేత్త. మెక్ డొవెల్, యునైటెడ్ బ్రూవరీస్ సంస్థలకు అధినేతగా ఉన్నారు.



కానీ చివరకు వ్యాపారాలన్నీ అమ్ముకుని, కింగ్ ఫిషర్ ఎయిర్‌లైన్స్ మూసేసుకుని విదేశానికి పారిపోయే పరిస్థితికి దారి తీసిన కారణాన్ని మరో ప్రముఖ వ్యాపారవేత్త బయోకాన్ చైర్ పర్సన్ కిరణ్ మజుందార్ షా వెల్లడించారు. జెరోదా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ నిర్వహించిన పాడ్ కాస్ట్‌లో తన అభిప్రాయాలను ఆమె పంచుకున్నారు. మాల్యా తనకు మంచి స్నేహితుడిగా ఆమె పేర్కొన్నారు. తనను సోదరిగా ఆయన పిలిచే వారని చెప్పారు. యునైటెడ్ బ్రూవరీస్ గ్రూప్ అధినేతగా ఉన్న మాల్యా కొత్త వ్యాపారాల్లో ప్రయత్నాలు చేశారని, ఆ క్రమంలో 2003లో కింగ్ ఫిషర్ ఎయిర్‌లైన్స్ స్థాపించడమే ఆయన చేసిన పెద్ద తప్పు అని కిరణ్ మజుందార్ షా పేర్కొన్నారు. 2008లో ఎయిర్ డెక్కన్‌ను కొనుగోలు చేసిన తర్వాత నుంచి మాల్యా పతనం మొదలైనట్లు చెప్పారు. 'వేగంగా అంతర్జాతీయ సర్వీసుల్లోకి వెళ్లడమే పెద్ద తప్పిదం. ఎయిర్ డెక్కన్‌ను కొనుగోలు చేసిన నాటి నుంచి ఆయన సామ్రాజ్య క్షీణత మొదలైంది. ఎయిర్‌లైన్స్ ఆర్థికంగా లాభసాటి కాలేదు. బీర్ వ్యాపారం వెలిగిపోతోంది. దానికే పరిమితమై ఉంటే అతడు ఇప్పటికీ గొప్ప విజయవంతమైన వ్యాపారవేత్తగా కొనసాగే వారు అని కిరణ్ మజుందార్ షా వివరించారు.

## క్షీణించిన అమెరికా క్రెడిట్ రేటింగ్స్

**వాషింగ్టన్, ఆగస్టు 2:** అమెరికా ఆర్థిక పరిస్థితి ఏ మాత్రం బాగోలేదు. చైనా తర్వాత యుఎస్ పరిస్థితి సన్నగిల్లిందని రేటింగ్ ఏజెన్సీ చర్యలు హెచ్చరిస్తున్నాయి. ఇది నిజంగా అతిపెద్ద ఆర్థిక వ్యవస్థకు షాకింగ్ న్యూసే. ప్రముఖ రేటింగ్ సంస్థ ఫిట్చ్ అమెరికా క్రెడిట్ రేటింగ్ తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఇటీవలి సంవత్సరాల్లో యుఎస్ ఆర్థిక, రుణాల పరిస్థితి మరింత దిగజారిందని ఏజెన్సీ పేర్కొంది. 2011 తర్వాత అమెరికా క్రెడిట్ రేటింగ్ పడిపోవడం ఇదే తొలిసారి. ఈ క్రమంలో ఫిట్చ్ అమెరికా రేటింగ్‌ను ఎఎఎ నుంచి ఎఎప్లస్‌కి తగ్గించింది. పెరుగుతున్న అప్పుల భారం దృష్ట్యా తాజా తగ్గింపు జరిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అమెరికా అప్పులు జిడిపిలో 98శాతంగా ఉన్నాయి. గత 20యేళ్లలో అమెరికాలో పాలనా స్థితి మరింత దిగజారిందని ఫిట్చ్ పేర్కొంది. ఫిట్చ్ అనేది దేశాలు లేదా కంపెనీల క్రెడిట్ యోగ్యతను అంచనా వేసే ప్రపంచం లోని మూడు ప్రధాన స్వతంత్ర ఏజెన్సీల్లో ఒకటి. అయితే యుఎస్ ఆర్థిక మంత్రి జానెట్ యెల్లెన్ దీనిని ఏజెన్సీ తాజా చర్యను ఏకపక్షమైనదిగా పేర్కొన్నారు. 2018-2020 మధ్యకాలానికి సంబంధించిన పాత డేటా ఆధారంగా ఏజెన్సీ ఈ రేటింగ్‌ను ఇచ్చిందని ఆయన అన్నారు. రానున్న కాలంలో రేటింగ్ మరింతగా దిగజారే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పెట్టు బడిదారులు క్రెడిట్ రేటింగ్‌లను ఇన్వెస్ట్‌మెంట్ నిర్ణయాలు తీసుకోవటానికి బెంచ్‌మార్క్‌గా పరిగణిస్తారు. కంపెనీ లేదా ప్రభుత్వ సాధనాల్లో డబ్బు పెట్టుబడి పెట్టడంలో ఎంత రిస్క్ ఉంటుందో ఇది చూపిస్తుంది. యుఎస్ ప్రభుత్వ సాధనాల్లో పెట్టుబడి పెట్టడం సురక్షితమైనదిగా పరిగణించబడుతుంది. ఎందుకంటే దాని ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోని అతిపెద్ద పరిమాణాన్ని కలిగిఉంది. ఇతర దేశాల కంటే స్థిరంగా ఉంది. అయితే ఈ యేడాది ప్రభుత్వం తీసుకున్న రుణంపై భారీ రాజకీయ ప్రతిష్టంభన నెలకొంది. అమెరికా ఆర్థిక వ్యవస్థ దిగజారితే అది పరోక్షంగా ప్రపంచదేశాల ఆర్థికాలను దెబ్బతీస్తుంది.




## ఇండిగో నికరలాభం రూ.3091 కోట్లు

**ముంబై,ఆగస్టు 2:** దేశీయ విమానయాన సంస్థ ఇండిగో అత్యధిక లాభాలను నమోదుచేసింది. మొదటి త్రైమాసికంలో రూ.3091 కోట్ల నికరలాభం ఆర్జించింది. రాబడులు కూడా 30శాతం పెరిగాయి. క్రమానుగతంగా లాభాలు 236శాతం లాభాలు ఆర్జించాయి. అంతకుముందు ఆర్థికసంవత్సరంలో ఇదే కాలంలో చౌకధరల విమానయానసంస్థ 1064.2 కోట్లనష్టం చవిచూసింది. ఏడాది గడిచేసరికి ఒక్కసారిగా లాభాల్లోకి దూసుకువచ్చింది. అదేవిధంగా మార్చి త్రైమాసికంలలో నికరలాభం కూడా 236శాతం పెరిగింది. 919.8 కోట్ల మేర నమోదయి లాభం ఒక్కసారిగా రూ.3091 కోట్లకు చేరింది. టికెట్ల ధరలు పెంచడం, పోటీ నీరసించడంతో ఇండిగో నికరంగా 16,683 కోట్ల అమ్మకాలుచేసింది. గత ఏడాదితోపోలిస్తే 29.7శాతం వృద్ధిని నమోదుచేసింది. 12,855.3కోట్లు గత ఏడాది తొలిత్రైమాసికంలో నమోదుచేసింది. మార్చి త్రైమాసికంతో పోలిస్తే 17.8శాతం పెరిగింది. ఇక రాబడులపరంగాచూస్తే 17160 కోట్లరూపాయలు ఆర్జించింది. నిర్వహణ పనితీరు, సేవల అమలు, మార్కెట్‌సానుకూల పరిస్థితులే రాబడులను పెంచినట్లు సిఇఒ పీటర్ ఎల్బర్స్ వెల్లడించారు. అంతేకాకుండా ఈత్రైమాసికంలోనే కొత్తగా 500విమానాలను ఆర్డర్‌చేసామని సిఇఒ తెలిపారు.

## హార్లే డేవిడ్‌సన్ ధరలు పెంపు!

**ముంబై, ఆగస్టు 2:** హార్లే డేవిడ్‌సన్ ప్రియులకు భారీ షాక్. హీరో మోటోకార్ప్ హార్లే డేవిడ్‌సన్ బైక్స్ లేటెస్ట్ బైక్ ధరలను భారీగా పెంచేసింది. ఏకంగా రూ.,10,500మేర ధరలను పెంచింది. ఈ పెరుగుదల అన్ని వేరియంట్లకు వర్తిస్తుందని హీరోమోటోకార్ప్ ధృవీకరించింది. ధర పెంపు తర్వాత, హార్లే డేవిడ్‌సన్ ఎక్స్ 440 బైక్ ధర రూ.2,39,500 నుంచి ప్రారంభమవుతుంది. ప్రస్తుత ప్రారంభ ధర ఆగస్టు 3 వరకు అందుబాటులో ఉంటుంది. ఆసక్తి గల కొనుగోలుదారులు రూ.5వేల టోకెన్ మొత్తాన్ని చెల్లించి బైక్‌ను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చు. హీరో మోటోకార్ప్ గత నెలలో విడుదల చేసిన హార్లే డేవిడ్‌సన్ ఎక్స్ 440 కొత్త ధరను ప్రకటించింది. హీరో మోటోకార్ప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నిరంజన్ గుప్తా మాట్లాడుతూ, హార్లీ డేవిడ్‌సన్ ఎక్స్ 440 ప్రారంభించినప్పటి నుంచి మంచి ఆదరణ లభించిందనీ, ఆన్‌లైన్ బుకింగ్‌ల తదుపరి విండోకు వర్తించే కొత్త ధరను ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు. హీరో మోటో భాగస్వామ్యంతో, అమెరికా ప్రీమియం ఆటోమొబైల్ హార్లే డేవిడ్‌సన్ భారత మార్కెట్‌లో తన పోర్ట్‌ఫోలియోను అందుబాటులోకి తెస్తోంది. డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతున్నట్లు హీరో మోటోకార్ప్ ధృవీకరించింది.




## బిఎఫ్ఎస్ఐ రంగాల్లో లాభాల వృద్ధి

### మోతీలాల్ ఓస్వాల్ అంచనా

**ముంబై, ఆగస్టు 2:** దేశంలోని బ్యాంకింగ్, ఫైనాన్స్, సర్వీసెస్ రంగాల పనితీరు అంచనాలకు అనుగుణంగానే ఉందని ప్రముఖ ఆర్థికసేవల సంస్థ మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ ప్రకటించింది. దేశీయ బ్రోకరేజి సంస్థ ఈ త్రైమాసికంలో ఈ రంగాల సేవలు 120 విభిన్న కంపెనీల సేవలను పరిగణనలోనికి తీసుకుని అంచనా వేసింది. వీటి అంచనాలు ఏటికేడాది చొప్పున చూస్తే 47శాతం పెరిగినట్లు వివరించింది. నిఫ్టీ 12 నెలల గరిష్టంగాను, ఐదు శాతం డిస్కౌంట్‌లో సుదీర్ఘ కాలంపు సగటులో నడిచినట్లు మోతీలాల్ ఓస్వాల్ వివరించింది. ప్రత్యేకించి బిఎఫ్ఎస్ఐ, ఆటో రంగాలు 42 శాతం వార్షిక వృద్ధితో ఉన్నాయి. ఆటోమొబైల్ రంగం 10,200 కోట్లు లాభాలు ఆర్జించింది. అదే గత ఏడాది తొలి త్రైమాసికంలో 2900 కోట్లు నష్టం చవిచూసింది. నిఫ్టీ 50సూచీలో ఉన్న 43 కంపెనీలు 43శాతం లాభాల్లో వృద్ధిని నమోదు చేసాయి. టాటామోటార్స్ బిపిసిఎల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకులున్నాయి. బ్యాంకుల రాబడుల వృద్ధి కూడా స్థిరంగా ఉంది. యూనియన్ బ్యాంకు 15 బేసిస్ పాయింట్లు పెరిగినట్లు మోతీలాల్ ప్రకటించింది. ఇక ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలపరంగా చూస్తే గత ఏడాది నుంచి చూస్తే మొదటి త్రైమాసికంలో రూ.24,300 కోట్లు లాభదాయకతను నమోదు చేసాయి. అంతకుముందు ఏడాది ఇదేకాలంలో రూ.8300 కోట్లు నష్టం చవిచూసిన కంపెనీలు ఈ సారి లాభాలు పెంచుకోగలిగాయి. ఇక ఐటి సేవలరంగపరంగా కంపెనీల పనితీరు నీరసించింది.




## ఆటో సేల్స్ రివర్స్‌గేర్!

**ముంబై, ఆగస్టు 2:** దేశీయంగా ఆటో అమ్మకాలు జులైలో నెమ్మదించాయి. మారుతి సుజుకీ, హ్యుందాయ్ మోటార్స్ కంపెనీల విక్రయాలు ఒక అంకె వృద్ధికి పరిమితమయ్యాయి. మారుతి సుజుకీ గత ఆర్థిక సంవత్సరం జులైలో మొత్తం 1,75,916 వాహనాలను విక్రయించగా, జులైలో ఈ సంఖ్య స్వల్పంగా 3శాతం పెరిగి 1,81,630 యూనిట్లకు చేరింది. 'ఈ జులైలో మా ఎస్‌యువి అమ్మకాలు 42,620 యూనిట్లు. కేరళ ఓనమ్ పండుగతో ప్రారంభం కానున్న పండుగ సీజన్ నుంచి ఆటో పరిశ్రమ అమ్మకాల్లో వృద్ధి ఆశించవచ్చు' అని కంపెనీ మార్కెటింగ్ సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శశాంక్ శ్రీవాస్తవ తెలిపారు. హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ఈ జులైలో 66,701 యూనిట్లను విక్రయించింది. గతేడాది ఇదే ఏప్రిల్‌లో అమ్మిన 63,851 వాహనాలతో పోలిస్తే నాలుగు శాతం అధికం. 'స్పోర్ట్ యుటిలిటీ వెహికల్ వాహనాలకు డిమాండ్ లభించడంతో జులైలో దేశీయంగా 60వేలకుపైగా అమ్మకాలను సాధించగలిగాము' అని కంపెనీ సిఒఒ తరుణ్ గార్గ్ తెలిపారు. టాటా మోటార్స్ స్వల్పంగా అమ్మకాలు తగ్గాయి. గతేడాది జులైలో 81,790 వాహనాలను విక్రయించగా, ఈ జులైలో నాలుగుశాతం తగ్గుదలతో 80,633 యూనిట్లకు పరిమితమయ్యాయి. మహీంద్రా అండ్ మహీంద్రా అమ్మకాల్లో 18శాతం వృద్ధి సాధించింది. గతేడాది జులైలో మొత్తం 56,148 యూనిట్లకు విక్రయించగా, ఈ జులైలో 66,124 వాహనాలను అమ్మింది. ముఖ్యంగా ప్యాసింజర్ విభాగంలో 29శాతం వృద్ధిని నమోదు చేసింది. ద్విచక్ర వాహన విక్రయాలకు డిమాండ్ కొనసాగడంతో చెప్పుకోదగిన స్థాయిలో విక్రయాలు జరిగాయి. బజాజ్ ఆటో 10శాతం తగ్గుదలను నమోదు చేసింది. రాయల్ ఎన్‌ఫీల్డ్ 12శాతం, హీరోమోటోకార్ప్ 32శాతం, టివిఎస్ మోటార్స్ 4శాతం అమ్మకాలు చొప్పున పెరిగాయి. మొత్తంగా వార్షిక ప్రాతిపదికన ప్యాసింజర్ వాహనాల విక్రయాలు 3శాతం స్వల్ప పెరుగుదల నమోదు చేశాయి. ఈ జులైలో వీటి విక్రయాలు 3,52,492 యూనిట్లకు చేరాయి.






## వన్డే విక్టరీ జోష్‌తో మరో టి20 సిరీస్!

### నేటి నుంచి భారత్ విండీస్ మధ్య ఐదు టి20 సిరీస్

**ట్రినిడాడ్,ఆగస్టు 2:** ప్రయోగాలుచేసి మరీ విండీస్‌పై వన్డేసిరీస్ సొంతంచేసుకున్న టీమిండియా రెండురోజుల వ్యవధిలోనే మరో సిరీస్‌కు సిద్ధం అయింది. ఈసారి వెస్టిండీస్‌తో టి20 సిరీస్‌లో తలపడుతోంది. హార్దిక్ పాండ్య నాయకత్వంలోని భారత్ బరిలోని దిగుతుండగా కీలక ఆటగాళ్లను ఎంపికచేసుకుని మరీ విండీస్ సిద్ధం అయింది. కుర్రాళ్లకు సదవకాశం వచ్చిన ఈసిరీస్‌ను వినియోగించుకుంటే వచ్చే ఏడాది జరిగే పొట్టికప్ సంగ్రామంలో ఆడే అవకాశం వచ్చింది. ఇకకొత్తసిరీస్‌లో ఐదు టి20ల సిరీస్ వచ్చింది. యువ బౌలర్లు అర్షదీప్‌సింగ్; ఉమ్రాన్ మాలిక్, ఆవేశ్‌ఖాన్,ముకేశ్‌కుమార్, చాహల్, రవిబిష్ణోయ్, అక్షర్‌పటేల్‌తోకూడిన భారతబౌలింగ్‌దళం బరిలోకి వస్తున్నది. రోవ్‌మన్‌పావెల్, కేల్ మేయర్స్, రోస్టన్‌ఛేజ్, హెట్‌మేయిర్, పూరన్, హోల్డర్ వంటి హేమాహేమీలైన టి20 బ్యాటర్లను తట్టుకుని పరుగులు కట్టడిచేయాలి. భారత్ వెస్టిండీస్‌లమధ్య టి20 సిరీస్ మ్యాచ్‌లు తొలిటి20 గురువారం జరుగుతుంది. రెండో టి20 ఆరోతేదీ, మూడు ఎనిమిది, నాలుగో టి20 12వ తేదీ ఐదో టి20 మ్యాచ్ ఆగస్టు 13 జరుగుతుంది.రాత్రి ఎనిమిది గంటలకు ఈమ్యాచ్‌లన్నీ ప్రారంభం అవుతాయి. ఇక భారత్ జట్టులో హార్దిక్ పాండ్య, సూర్యకుమార్‌యాదవ్, ఇషాన్‌కిషన్, శుభ్‌మన్‌గిల్, యశస్విజైస్వాల్, తిలక్‌వర్మ,సంజుశాంసన్, అక్షర్‌పటేల్, చాహల్, అర్షదీప్‌సింగ్,ముకేష్‌కుమార్‌లుంటారని అంచనా. విండీస్‌నుంచి రోవ్‌మన్‌పావెల్, కేల్‌మేయర్స్, జాన్సన్ ఛార్లెస్, రోస్టన్ ఛేజ్,షిమ్రోఎన్ హెట్‌మెయర్, నికోలస్‌పూరన్; రొమారియో షెపర్డ్, ఒషానె థామస్, జాసన్ హోల్డర్, అకీల్ హుసేన్, అల్జారీజోసఫ్‌లను బోర్డునిర్ణయించింది.

## వన్డే ర్యాంకింగ్స్‌లో ఇషాన్, కుల్దీప్‌లు టాప్!

**ట్రినిడాడ్:** వెస్టిండీస్‌తో జరిగిన వన్డేసిరీస్‌ను 2:1తో టీమిండియా సాధించిన సంగతి తెలిసిందే. తాజాగా ఐసిసి బుధవారం ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో ఇషాన్‌కిషన్, కుల్దీప్ యాదవ్‌లు తన స్థానాలను మెరుగుపరుచుకున్నారు. బ్యాటింగ్ విభాగంలో ఇషాన్‌కిషన్ 43వ ర్యాంక్, బౌలర్లలో కుల్దీప్ 14వ ర్యాంకును సొంతంచేసుకున్నారు. విధ్వంసక ఓపెనర్ ఇషాన్ రెండో టెస్టు,మూడు వన్డేల్లో వరుసగా నాలుగు అర్ధసెంచరీలు కొట్టాడు. దాంతోఈ లెఫ్ట్ హ్యాండర్ 14 స్థానాలు ఎగబాకి 45వ ర్యాంకు సొంతంచేసుకున్నాడు. కుల్దీప్‌కూడా ఏకంగా 8స్థానాలు మెరుగుపడి 14వ ర్యాం కులో నిలిచాడు. ఈ సిరీస్‌లో కుల్దీప్‌మూడు వన్డేల్లోను ఏడు వికెట్లు తీసాడు.వన్డేసిరీస్‌లో రెండు, మూడు వన్డేలకు దూరంగా ఉన్న కోహ్లీ, రోహిత్‌లు ఒక్కో స్థానం కోల్పోయారు. అంతకుముందు టాప్10లో హిట్‌మ్యాన్ ఉంటే 11వస్థానం, 8వ స్థానంలో ఉన్న కోహ్లీ 9వ ర్యాంకుకు పడిపోయారు. ఇక బౌలింగ్ రాంకింగ్స్‌లో గాయంతో వన్డే సిరీస్‌కు దూరంఅయిన మహ్మద్‌సిరాజ్ ఒకస్థానం దిగజారి 677 పాయింట్లతోనాలుగో స్థానంలోనిలిచాడు. పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ అజం టాప్‌రాంక్ కాపాడుకున్నాడు. 886 పాయింట్లతో బాబర్ ఆజమ్ తొలిస్థానంలో ఉండగావండర్‌డుసెన్777 పాయింట్లతో రెండు,755 పాయింట్లతో ఫకర్‌జమాన్ మూడోస్థానంలో ఉన్నాడు. టీమిండియానుంచి శుభ్‌మన్‌గిల్ 724 పాయింట్లతో ఏడోస్థానంలో ఉన్నాడు. ఇకబౌలర్ల విభాగంలో జోష్ హేజిల్‌వుడ్ 705 పాయింట్లతో టాప్‌లో ఉంటే 686 పాయింట్లతో మిచెల్‌స్టార్క్, 682 పాయింట్లతో రషీద్‌ఖాన్‌లు రెండుమూడుస్థానాల్లో నిలిచారు.


AN OCEAN OF OPPORTUNITIES
AWAITS THE AMBITIOUS
JOIN INDIAN NAVY
Indian Navy invites online applications from unmarried male & female candidates, to join as Short Service Commission Officers.
Branch/Cadre
Educational Qualification
Vacancies
Born Between (Both Date Inclusive)
SSC Executive (Information Technology)
Minimum 60% marks in English in class X or XII and one of the undermentioned educational qualification with minimum 60% overall qualifying marks, in either or a combination of following:
(a) MSc/ BE/ B Tech/ M Tech (Computer Science / Computer Science & Engineering/ Computer Engineering/ Information Technology/ Software Systems/ Cyber Security/ System Administration & Networking/ Computer System & Networking/ Data Analytics/ Artificial Intelligence)
OR
(b) MCA with BCA/ BSc (Computer Science/ Information Technology)
35
02 Jan 1999 & 01 Jul 2004
CBC 10701/13/0012/2324
Entry is open from 04 Aug 23
The last date for submission of online application is 20 Aug 23
For eligibility criteria and details, visit www.joinindiannavy.gov.in and Employment News dated 05 Aug 23.
Scan this QR Code to apply online

## వర్సిటీ గేమ్స్‌లో అథ్లెట్ పరుగు వీడియో వైరల్!




**బీజింగ్:** చైనాలో జరుగుతున్న వేసవి వరల్డ్ యూనివర్సిటీగేమ్స్‌లో మహిళల 100 మీటర్ల రేసు వీడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. కొత్త రికార్డులేమీ కాదు కానీ ఈ టోర్నీలో ఒక అథ్లెట్‌ప్రదర్శన విస్తుపోయేలాచేసింది. అంతర్జాతీయ టోర్నీలో పాల్గొన్న ఈ అథ్లెట్ కనీస పోటీ కూడా ఇవ్వలేదు. నిబంధనల ప్రకారం ఆటకు ముందు వార్మప్ మూవ్‌మెంట్స్‌కూడా చేయలేకపోయింది. ఆమెప్రవర్తన అక్కడున్నవారిని ఆశ్చర్యపోయేలాచేసింది. చెంగ్డూవేదికగా జరుగుతున్న 31వ సమ్మర్ వరల్డ్‌వర్సిటీగేమ్స్ జరుగుతున్నాయి.మహిళల 100 మీటర్ల రేస్ నిర్వహించగా సోమాలియా తరపున నస్రా అబుకర్ ఆలీ అనే అథ్లెట్‌పాల్గొంది. రేసుప్రారంభానికి ముందు ఆటగాళ్లంతా పోటీకి సిద్ధం అవుతూ వార్మప్‌మూవ్‌మెంట్స్ చేస్తుంటే నస్రా వాటిని చేయలేకపోయింది. ఈ పోటీకి ఆమె ఏమాత్రం ఫిట్‌గా లేదు. ప్రారంభం కాగానే అథ్లెట్లు చిరుతల్లా దూసుకుపోతుంటే నస్రా మాత్రం చాలా నిదానంగా పరిగెత్తుతూ కనిపించింది. మిగిలినవారంతా 12 సెకన్లలోపే రేసును పూర్తిచేస్తే నస్రామాత్రం పార్కులో పరుగెడుతున్నట్లు బాధ్యతా రాహిత్యంగా ఉంది. ఈరేస్ వీడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అయింది. కాగా ఈ అథ్లెట్ నస్రా సోమాలియా అథ్లెటిక్ ఫెడరేషన్ అధ్యక్షుడు మేనకోడలు కావడం ఈ వివాదానికి మరింత ఆజ్యంపోసింది. బంధుప్రీతి కారణంగానే కనీస అర్హతకూడా లేని ఈమెను పోటీలకు ఎంపికచేసారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14